ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 15.06.2024 | సంపుటి : 10 సంచిక : 336 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370





Simultaneously Published from Hyderabad & Karimnagar
ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## కేటీఆర్‌కు హైకోర్టు నోటీసులు

**ఎన్నికల అఫిడవిట్లలో తప్పుడు సమాచారం**

**కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**

**హైదరాబాద్(జనంసాక్షి):** భారాస ఎమ్మెల్యే కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నామినేషన్ సందర్భంగా కేటీఆర్ సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లలో తప్పుడు

మిగతా 2లో..



## రుణమాఫీ అందరికి వర్తింప చేయాలి

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన ప్రాతిపదికగా ప్రభుత్వం రుణమాఫీ అమలు నిర్ణయంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై

మిగతా 2లో..

# గ్రావిటీతో నీళ్లొస్తుండగా ఎత్తిపోతలకెందుకెళ్లారు?





## కాళేశ్వరం డిజైన్ ఎవరిదీ?

- గోదావరిలో నీరుండగా ప్రాణహిత కోసం ప్రాజెక్ట్ ఎందుకు కట్టారు ?
- ప్రాణహిత-చేవెళ్లను ఎందుకు పక్కన పెట్టారు?
- ఆ ప్రాజెక్టుపై కమిటీ నివేదికను ఇవ్వండి
- 3 నెలల ఎత్తిపోతలకు వేలకోట్ల ఖర్చెందుకు ?
- కాళేశ్వరంపై జస్టిస్ పిసి ఘోష్ ప్రశ్నల వర్షం

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రాణహిత – చేవెళ్ల సుజల స్రవంతి ఎత్తిపోతల పథకాన్ని కాదని, కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును ఎందుకు చేపట్టారన్న విషయమై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఆరా తీస్తోంది. గ్రావిటీ ద్వారా నీరు వచ్చే అవకాశం ఉండగా, భారీ వ్యయంతో ఎత్తిపోతలు చేపట్టాల్సిన అవసరం, అందుకు గల కారణాలను అన్వేషించే పనిలో పడింది. ప్రాణహిత – చేవెళ్ల ఎత్తిపోతలతో పాటు మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోసే విషయమై ఐదుగురు సభ్యులతో కూడిన విశ్రాంత ఇంజినీర్ల కమిటీ ఇచ్చిన నివేదిక, దానిపై అప్పటి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ఆరా తీస్తోంది. మూడు నెలల వరద నీరు ఎత్తిపోయడానికి ఇంత ఖర్చు అవసరమా..? అని కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రాణహిత – చేవెళ్లను కాదని కాళేశ్వరం చేపట్టడానికి గల కారణాలు, ఎవరు నిర్ణయం తీసుకున్నారు? ఎందువల్ల ఆ నిర్ణయం తీసుకున్నారన్న విషయాలను నివేదించాలని నీటి పారుదల శాఖను కమిషన్ ఆదేశించింది. గోదావరిలో నీరు ఉండగా, ప్రాణహిత జలాలను ఎత్తి పోయాల్సిన అవసరం ఏమిటన్న విషయమై కూడా కమిషన్ ఆరా తీస్తోంది. ఇప్పటికే మధ్యంతర నివేదిక ఇచ్చిన జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల కమిటీని తుది నివేదిక ఇవ్వాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. కాళేశ్వరం ప్లానింగ్‌కు సంబంధించి పూణేలోని సీడబ్ల్యూపీఆర్ఎస్ నుంచి కూడా నివేదిక కోరారు. జూలై మొదటి వారంలో నివేదికలు వచ్చే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది. విజిలెన్స్ విభాగం నుంచి కూడా తుది నివేదిక కోరారు. మేడిగడ్డ సహా అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారణ కొనసాగిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు ఇవాళ ఈఎన్సీ జనరల్ కార్యాలయం, ఓ అండ్ ఎం విభాగాల ఇంజినీర్లు హాజరయ్యారు. మూడు ఆనకట్టలకు సంబంధించి వారిని విచారణ చేశారు. ఆ వ్యవహారాలకు సంబంధించి వారు నిర్వర్తించిన పాత్ర, సంబంధిత అంశాల గురించి

మిగతా 2లో..

# ధరణిపై ఒకే చట్టం తీసుకొస్తాం

**ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టాం**

**పోర్టల్ వల్ల లక్షలాది కుటుంబాలను పీడిస్తున్న భూసమస్యలు • అందుకోసమే సంస్కరణ చర్యలు**

**గత ప్రభుత్వ తీరుతో ఎందరికో నష్టం • బాధితులందరికీ న్యాయం చేస్తాం: మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్(జనంసాక్షి):** గత భారాస ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు భూసమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడానికే ధరణి పోర్టల్‌ను పునర్వ్యవస్థీకరించి, భూ వ్యవహారాలకు సంబంధించిన చట్టాల్లో మార్పులు తేవాల్సిన అవసరమేర్పడిందన్నారు. ఆ దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టామని తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో ధరణి కమిటీ సభ్యులతో మంత్రి పొంగులేటి సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం హడావుడిగా ఎలాంటి అధ్యయనం చేయకుండా ఈ పోర్టల్‌ను తీసుకొచ్చింది. దీంతో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు. వాటిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ధరణిని ప్రక్షాళన చేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నాం. ఈ పోర్టల్ అమలు కారణంగా వచ్చిన సమస్యలను అధ్యయనం చేసేందుకు ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాం. ఈ కమిటీ ఇచ్చిన సిఫారసులపై సమావేశంలో చర్చించాం. కమిటీ తుది నివేదిక ప్రభుత్వానికి ఇచ్చే ముందే అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహిస్తాం"అని తెలిపారు. ఈ కమిటీ రాష్ట్రంలో భూసంబంధిత

మిగతా 2లో..

## కమిషన్ ముందుకు కేసీఆర్

**విద్యుత్ కొనుగోళ్లపై నేడు వివరణ ఇవ్వనున్న మాజీ సీఎం**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో విద్యుత్ కొనుగోలు, కొత్త ప్రాజెక్టుల నిర్మాణ టెండర్లపై ఎల్ నరసింహారెడ్డి కమిషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ సీఎం కేసీఆర్‌ను వివరణ కోరింది. దీంతో ఆయన నిర్ణయంపై ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందే కేసీఆర్‌కు కమిషన్ నోటీస్ జారీ చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున జులై 30వ తేదీ వరకు వివరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే కమిషన్

మిగతా 2లో..

**ఎకరం భూమి కోసం**

## పచ్చటిపొలంలో నెత్తురు పారింది

**దయాదుల చేతిలో వ్యక్తి దారుణ హత్య**



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనంసాక్షి):** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం చిన్న పొర్ల గ్రామంలో దారుణం జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం దాయాదుల చేతిలో సంజీవ్

మిగతా 2లో..

**ఆరేళ్ల బాలికపై**

## అత్యాచారం.. హత్య

**పెద్దపల్లి(జనంసాక్షి):** ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన ఘటన పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. బాలికపై ఓ రైస్‌మిల్లు డ్రైవర్ బలరామ్ గురువారం రాత్రి అత్యాచారం చేసి హత్య చేశాడు. మిల్లులో తల్లితో పాటు నిద్రిస్తున్న బాలికను ఎత్తుకెళ్లి ఘాతుకానికి పాల్పడ్డాడు. సమీప పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి చంపేశాడు. అర్ధరాత్రి బాలిక లేదని గుర్తించిన తల్లి, తోటి కార్మికులు పరిసరాల్లో వెతికారు. అనంతరం నిందితుడిని గుర్తించి పోలీసులకు అప్పగించారు. బాలిక మృత దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**పెద్దపల్లి, నారాయణపేట జిల్లాల్లో చోటుచేసుకున్న ఘటనలపై**

## సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్

- లా అండ్ ఆర్డర్ పట్ల కఠినంగా వ్యవహరించాలి
- డీజీపీకి సీఎం ఆదేశాలు
- ఉట్కూర్ ఎస్సై సస్పెండ్..
- నలుగురు నిందితుల అరెస్ట్

**హైదరాబాద్ (జనంసాక్షి)** తెలంగాణలో లా అండ్ ఆర్డర్ పట్ల కఠినంగా వ్యవహరించాలని డీజీపీ రవి గుప్తాకి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు చేశారు. పెద్దపల్లి జిల్లాలో జరిగిన మైనర్ రేప్

మిగతా 2లో..

# నీట్ అక్రమాలపై మోడీ మౌనమేలా!

- అవకతవకలు జరిగితే విచారణ జరపరా !
- స్కాంపై మరోసారి విరుచుకుపడ్డ కాంగ్రెస్
- కుంభకోణానికి ముగింపు పలకాలి: ఎంకే స్టాలిన్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్- యూజీ 2024 'పై పెద్దఎత్తున వివాదం చెలరేగుతున్న వేళ. .కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా దీనిపై కాంగ్రెస్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచు కుపడింది. ఈ వ్యవహారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించింది. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఫోరెన్సిక్ విచారణెళి.. లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడుతుందని ఉద్ఘాటించింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీల ద్వారా మోదీ ప్రభుత్వం నీట్ కుంభకోణాన్ని కప్పిపుచ్చడం ప్రారంభించిందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ కానప్పుడు.. బిహార్‌లో పేపర్ లీక్ పేరిట 13 మందిని ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. గుజరాత్‌లోని గోధ్రాలో చీటింగ్ రాకెట్ గుట్టురట్టు కాలేదా? మోదీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తోందా? దాదాపు 24 లక్షల మంది

మిగతా 2లో..



## సీబీఐ విచారణ జరిపించండి

**నీట్ అవకతవకలపై సుప్రీంలో మరో పిటిషన్ దాఖలు**

**జూలై8న అన్నీ కలిపి విచారిస్తామన్న ధర్మాసనం**



## 24 లక్షల పాఠ్యపుస్తకాలు వెనక్కి

**బాధ్యులపై చర్యలు**

**ఇద్దరు అధికారులపై వేటు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలుగు పాఠ్యపుస్తకం ముందు మాటలో తప్పులపై ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠ్యపుస్తకాల విభాగం డైరెక్టర్ శ్రీనివాసచారి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డిపై చర్యలకు ఆదేశించింది. పాఠ్యపుస్తకాల బాధ్యతల నుంచి శ్రీనివాసచారి, రాధారెడ్డిని తొలగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌గా పాఠశాల విద్య అదనపు డైరెక్టర్ రమేశ్‌కు

మిగతా 7లో..





## ఐ సెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ఐసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ వాకాటి కరుణ ఇద్దరూ కలిసి శుక్రవారం నాడు ఫలితాలను విడుదల చేశారు. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్, బర్త్ డేట్ ఆధారంగా అధికారిక వెబ్ సైట్ లో ఫలితాలను తెలుసుకోవచ్చు. కాగా, ఈ ఫలితాల్లో 91.92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 5, 6 తేదీల్లో

మిగతా 2లో..

# ఇతర దేశాల అధినేతలతో మోడీ వరుస భేటీలు

**జీ7 సదస్సు వేళ ద్వైపాక్షిక అంశాలపై చర్చలు**



**రోమ్, జూన్ 14 (జనంసాక్షి):** ఇటలీలో జరుగుతున్న జీ7 దేశాల సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన ప్రధాని మోడీ ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రపంచ దేశాధినేతలతో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. సదస్సుతో సంబంధం లేకుండా వీరిలో విడిగా భేటీ అవుతూ ద్వైపాక్షిక అంశాలపై చర్చలు జరుపుతున్నారు. భారత్ తో ఆయా దేశాల సంబంధాలను మెరుగుపర్చు కోవడంతో పాటు భవిష్యత్ అవసరాలపై చర్చిస్తున్నారు. ప్రధాని మోడీతో భేటీ అయిన వారిలో బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఉన్నారు. ముందుగా ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తో భేటీ

మిగతా 2లో..

## ఫోన్ ట్యాపింగ్‌లో మరోమలుపు

**బీఆర్ఎస్ అభ్యర్థులకు నగదు తరలింపు వెనుక ఐపీఎస్ అధికారి**

**హైదరాబాద్(జనంసాక్షి):** ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కీలక మలుపులు తిరుగుతోంది. తొలుత స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ)లో ఆధారాల ధ్వంసం ఘటనపై నమోదైన కేసును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారిస్తున్న క్రమంలో ఫోన్ ట్యాపింగ్ అంశం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. మునుగోడు ఉప ఎన్నిక నియమావళి అమల్లో ఉన్న సమయంలోనే నిబంధనలకు

మిగతా 2లో..

## కవితను కలిసేందుకు

**తీహార్ జైలుకు కేటీఆర్**

**న్యూఢిల్లీ (జనంసాక్షి):** తీహార్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవితతో ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ములాఖత్ అయ్యారు. కవిత యోగ క్షేమాలను ఆయన అడిగి తెలుసు కున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన కవిత ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకు రావడం కోసం ఆమె కుటుంబం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉంది కానీ ఆ ప్రయత్నాలన్నింటికీ దర్యాప్తు సంస్థలు బ్రేకులు వేస్తూనే ఉన్నాయి. ఎప్పుడు బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు న్యాయ స్థానాన్ని ఆశ్రయించినా కూడా దర్యాప్తు సంస్థలు కొత్త విషయాలను వెలుగులోకి తీసుకు వస్తున్నారు. దీంతో బెయిల్ వాయిదా పడుతూనే ఉంది.

# భాజపా ధోరణిపై ఆర్ఎస్ఎస్ గుస్సా

**నేడు యోగితో మోహన్ భగవత్ భేటి**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. నిజమైన సేవకుడు అహంకారంతో ఉండడు. ఎవరికీ ఎటువంటి హాని తలపెట్టడంటూ ఆయన పేర్కొన్నారు. దీంతో మోహన్ భగవత్ వ్యాఖ్యలు తీవ్ర సంచలనం సృష్టించాయి. అయితే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌తో ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ శనివారం భేటీ కానున్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం వీరిద్దరు భేటీ కావడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకోనుంది. వీరిద్దరి మధ్య లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు యూపీలో ఆర్ఎస్ఎస్ విస్తరణ తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశముందని తెలుస్తుంది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 స్థానాలనే గెలుచుకొంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు టీడీపీ, జేడీ(యూ) తదితర పార్టీల మద్దతు

మిగతా 2లో..

## వయనాడ్ బరిలో ప్రియాంక!

- కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ నేతలు
- ఎంపీ స్థానాన్ని వదులుకోనున్న రాహుల్ గాంధీ?



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** మొన్నటి సార్వత్రిక ఎన్నికల ఫలితాల తరవాత కాంగ్రెస్‌లో మరోమారు ఆశలు చిగురిస్తున్నాయి. కొంచెం కష్టపడితే మోడీని గద్దె దించవచ్చన్న ధీమాలో ఉన్నారు. ఇప్పుడున్న ఎన్‌డిఎ పక్షాలను లాగితే ప్రభుత్వం తమే అన్న ఆలోచనలో కాంగ్రెస్ అగ్రనేతలు ఉన్నారు. మరో వైపు ప్రియాంకను ప్రత్యక్ష రాజకీయాల్లోకి

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
15.06.2024

# ధరణిపై ఒకే చట్టం తీసుకొస్తాం

నిపుణులు, అధికారులతో చర్చించడంతోపాటు 18 రాష్ట్రాల్లోని ఆర్‌వోఆర్ యాక్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించిందని మంత్రి తెలిపారు. భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేయాలని, భూమికి సంబంధించిన ముఖ్యమైన చట్టాలను కలిపి ఒకే చట్టంగా రూపొందించాలని కమిటీ సూచించినట్లు చెప్పారు. ధరణి పోర్టల్‌ను బలోపేతం చేయడంతోపాటు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా, అందరికీ సులువుగా అర్థమయ్యే విధంగా మార్పులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం పార్ట్‌-బిలో ఉంచిన భూ సమస్యలను పరిష్కరించానికి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# ఎకరం భూమి కోసం పచ్చటిపొలంలో నెత్తురు పారింది

అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యారు. 2 ఎకరాల భూమి తగాదాతో దాయాదులు మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి.అయితే చిన్న సవరప్ప,పెద్ద సవరప్ప సంజీవ్ ట్రాక్టర్ తో పొలం దున్ని వస్తుండగా వారిదాయాదులు 7 మంది కర్రలు రాళ్లతో దాడికి దిగారు చిన్న సవరప్ప,పెద్ద సవరప్ప లకు రక్తం గాయాలు కాగా సంజీవ్ తీవ్ర గాయాలతో కుప్పకూలారు.చనిపోయాడని భ్రమించి వెళ్ళిపోయారు. ఈ సంఘటనపై పోలీసులు కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దపల్లి, నారాయణపేట ఘటనలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్

ఘటనపై పూర్తి స్థాయి ఇన్వెస్టిగేషన్ చేయాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేశారు. ఫోక్స్ చట్టంతో పాటు కేసు విచారణ త్వరగా చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని చెప్పారు. నిందితునికి కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. నారాయణపేట ఉట్కూర్‌లో జరిగిన హత్యపైనా సీఎం రేవంత్ ఆరా తీశారు. పోలీసుల నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు. ఉట్కూరులో వ్యవహారంపై దర్యాప్తు చేసి నిందితులకు శిక్షపడేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

**ఉట్కూర్ ఎస్సై సస్పెండ్**

నారాయణపేట జిల్లా, ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్‌-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బిజ్జ శ్రీనివాసులును సస్పెండ్ చేస్తూ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మల్టీ జోన్‌-2, హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఊట్కూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా తక్షణమే స్పందించకుండా బాధ్యతాయుతమైన స్టేషన్ హౌస్ అధికారి హోదాలో ఉన్న బిజ్జ శ్రీనివాసులు తీవ్ర నిర్లక్ష్యం, దురుసుగా ప్రవర్తించినట్లు ఐజీపీ దృష్టికి వచ్చింది. బిజ్జ శ్రీనివాసులుపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ప్రక్రియలో ఉన్నారు. లభ్యమైన మెటీరియల్, కేసు పరిస్థితులను జాగ్రత్తగా పరిశీలించిన తరువాత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బిజ్జ శ్రీనివాసులును సస్పెన్షన్‌లో ఉంచడం అవసరమని ఐజిపి నిర్ణయించారు. ఘటనలో మరో నలుగురు నిందితులను కూడా అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో మరోమలుపు

విరుద్ధంగా నగదు తరలింపులో పోలీసు అధికారుల పాత్రపై దర్యాప్తు బృందానికి తాజాగా ఆధారాలు లభ్యమయ్యాయి. ఈ వ్యవహారంలో ఓ ఐపీఎస్‌తోపాటు డీఎస్పీ పాత్రపై దర్యాప్తు బృందానికి ఆధారాలు లభ్యమైనా.. తెరవెనుక మాత్రం మరికొందరు అత్యున్నతస్థాయి పోలీసు అధికారులున్నట్లు తెలుస్తోంది. వారి మౌఖిక ఆదేశాలకు తలొగ్గిన క్రమంలోనే ఆ ఐపీఎస్ నేతృత్వంలోని బృందం నగదు సరఫరాను పర్యవేక్షించినట్లు సమాచారం. అయితే ఇంతవరకు సిట్ దర్యాప్తు మాత్రం ఐపీఎస్ అధికారి ప్రమేయంపై ఆధారాల సేకరణ వరకే పరిమితమైనట్లు తెలుస్తోంది. దర్యాప్తులో మరింత ముందుకెళ్తే అత్యున్నతస్థాయి అధికారుల పాత్ర నిగ్గు తేలే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇంతవరకు సిట్‌కు లభ్యమైన ఆధారాల మేరకు.. 2022 నవంబరు 3న జరిగిన ఉప ఎన్నికలో భారాస (అప్పటి తెరాస) అభ్యర్థి కోసం నిబంధనలకు విరుద్ధంగా డబ్బు సరఫరా చేసేందుకు ఫార్చునర్ వాహనం వినియోగించారు. వాహనానికి ఎస్కార్ట్‌గా వ్యవహరించిన కానిస్టేబుల్ వాంగ్మూలం ఆధారంగా ఈ విషయాన్ని గుర్తించారు. ఆ ఐపీఎస్ అధికారితోపాటు స్పెషల్ బ్రాంచ్ వ్యవహారాలను పర్యవేక్షించిన డీఎస్పీ ఆదేశాలతోనే తాను ఆ వాహనానికి ఎస్కార్ట్‌గా వ్యవహరించినట్లు కానిస్టేబుల్ సిట్ ఎదుట వాంగ్మూలమిచ్చారు. నల్గొండ టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన కానిస్టేబుల్ అప్పటి తతంగాన్ని సిట్‌కు పూసగుచ్చినట్లు వివరించారు. మరో ఇద్దరు కానిస్టేబుళ్లు సైతం తమ వాంగ్మూలాల్లో ఇదే విషయాన్ని ధ్రువీకరించారు. సిట్ తాజా దర్యాప్తులో తేలిన అంశాల మేరకు.. "మునుగోడు ఉప ఎన్నిక సమయంలో నేను నల్గొండ టాస్క్‌ఫోర్స్‌లో పనిచేశా. ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ నన్ను తన వెంట తీసుకెళ్లారు. 2022 అక్టోబరు 26 నుంచి నవంబరు 2 వరకు (నవంబరు 1న తప్ప) వరుసగా రాత్రి వేళల్లో ఫార్చునర్ వాహనానికి ఎస్కార్ట్‌గా వ్యవహరించా. అదే వాహనంలో తెరాస అభ్యర్థికి సంబంధించిన డబ్బు తరలించారు. అక్టోబరు 31న బహిరంగ సభలో అప్పటి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఆ సభలో మా డీఎస్పీ ఓ పోలీసు అధికారిని నాకు చూపించారు. అతను అదనపు ఎస్పీ అని.. కేసీఆర్‌తో అతనికి సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పారు. అతని ఆదేశాల మేరకు మనం ఈ డబ్బు సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. తర్వాత ఆ పోలీసు అధికారి నాయిని భుజంగరావు (ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు) అని నాకు తెలిసింది" అని కానిస్టేబుల్ వాంగ్మూలంలో పేర్కొన్నారు.

# నీట్ అక్రమాలపై మోడీ మౌనమేళా

యు వత ఆకాంక్షలను తుంగలో తొక్కింది. ఎన్‌టీఏను దుర్వినియోగం చేసింది. మార్కులు, ర్యాంకులను భారీగా రిగ్గింగ్ చేసింది. దీంతో రిజర్వ్‌డ్ సీట్లకు కటాఫ్ కూడా పెరిగింది. మెరిట్ విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో ప్రవేశాలు పొందకుండా చేసేందుకే కేంద్రం ఈ ఆటలాడినట్లు కనిపిస్తోందని ఖర్గే ఆరోపించారు. మోదీ పాలనలో 'నీట్' కూడా చీట్ లా కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. నీట్ వ్యవహారం.. 'వ్యాపమ్ 2.0' అని పార్టీ మీడియా ఇన్‌ఛార్జి పవన్ ఖేడా విమర్శలు చేశారు. ఈ వ్యవహారంలో నిరసనలు, కోర్టు కేసులు, విద్యార్థుల ఆగ్రహాన్ని ప్రేరేపిత చర్యలుగా కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారని ఆరోపిస్తూ.. ఇది 24 లక్షల మంది ఆశావహుల పుండుపై కారం చల్లినట్లే ఉందని, వారి భవిష్యత్తును భాజపా నాశనం చేస్తోందని విమర్శించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో ఉన్నప్పుడు ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఇదిలాఉండగా.. 2013లో మధ్యప్రదేశ్‌ను వ్యాపమ్ కుంభకోణం కుదిపేసింది. ఉద్యోగ నియామకాల్లో బయటపడిన మోసాలు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపాయి.

**నీట్ కుంభకోణానికి ముగింపు పలకాలి: ఎంకే స్టాలిన్**

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) కుంభకోణానికి ముగింపు పలకాలని తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే నేత ఎంకే స్టాలిన్‌శుక్రవారం అన్నారు.చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సీఎం స్టాలిన్ మాట్లాడుతూ "ఎవరూ మన దగ్గర దోచుకోలేని ఏకైక ఆస్తి చదువు.. కానీ అందులోనూ నీట్ లాంటి మోసాలు ఉన్నాయి. అందుకే దీన్ని వ్యతిరేకిస్తున్నాం. నీట్‌లో అక్రమాలు జరుగుతు న్నాయని తమిళనాడు మొదట చెప్పింది.. ఇప్పుడు దేశం మొత్తం దీనిని సమర్థిస్తోంది. ఎటువంటి ఆర్థిక, రాజకీయ పరిస్థితులు విద్యార్థుల చదువుకు అడ్డంకి కాకూడదు" అని అన్నారు.

# గ్రావిటీతో నీళ్లొస్తుండగా ఎత్తిపోతలకెందుకెళ్లారు?

ఆరా తీశారు. దీంతో ఇంజినీర్లకు సంబంధించిన విచారణ దాదాపుగా పూర్తయింది. ఈ నెల 27వ తేదీలోపు అన్ని అఫిడవిట్లు వచ్చాక, 10 రోజుల పాటు పూర్తి స్థాయిలో విశ్లేషించి తదుపరి కార్యాచరణ చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా కాగా కాళేశ్వరంపై జరుగుతున్న న్యాయ విచారణ కమిషన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కమిషన్‌కు ఇద్దరు సీనియర్ ఇంజినీర్లను దూరంగా పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కమిషన్ సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా సమాచారం. విచారణ ప్రారంభించే ముందుగానే కొందరు ఇంజినీర్లు టెలీ కాన్ఫరెన్స్ పెట్టుకుని కూడబలుక్కున్నట్లు వెలుగులోకి రావడంతో జస్టిస్ పీసీ ఘోష్ తీవ్రంగా పరిగణించారు. ఈ నెల ఏడో తేదీన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ఇంజినీర్లను కమిషన్ విచారణకు హాజరవ్వాలని పిలిచింది. దీనికి ముందురోజు ఓ ఇంజినీర్ ఇన్?చీఫ్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, కమిషన్ ముందు అందరూ ఒకే రకంగా చెప్పాలని సూచించినట్లు సమాచారం. అందరం ఒకే మాట చెప్పాలి : ఈ కాన్ఫరెన్స్ 45 నిమిషాల పాటు సాగినట్లుగా, అందులో పలు అంశాలు చర్చించినట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీనిపై సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్? రెడ్డి ఇంజినీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ కమిషన్ కూడా నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులను పిలిచి ఆరా తీయడంతో ఇది సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఇద్దరు సీనియర్ ఇంజినీర్లను కమిషన్ వ్యవహారాలకు దూరంగా ఉంచాలని నీటి పారుదల శాఖ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ కాన్ఫరెన్స్ 45 నిమిషాల పాటు సాగినట్లుగా, అందులో పలు అంశాలు చర్చించినట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీనిపై సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంజినీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ కమిషన్ కూడా నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులను పిలిచి ఆరా తీయడంతో ఇది సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఇద్దరు సీనియర్ ఇంజినీర్లను కమిషన్ వ్యవహారాలకు దూరంగా ఉంచాలని నీటి పారుదల శాఖ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.నీటి పారుదల శాఖ న్యాయ విచారణ కమిషన్‌కు సాయంగా నలుగురు నిపుణులతో కూడిన కమిటీని గత నెల 22న ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఈఎన్సీ కన్వీనర్‌గా ఉండగా, కమిటీ నుంచి ఈఎన్సీని దూరంగా ఉంచాలని నిర్ణయించినట్లు సంబంధిత వర్గాల సమాచారం. గురువారం పీసీ ఘోష్ నిర్వహించిన సమావేశంలో సైతం ఈఎన్సీ హాజరు కాలేదని తెలిసింది. మరోవైపు ఓ అండ్ ఎం ఈఎన్సీని కూడా కమిషన్ కార్యక్రమాల నుంచి దూరంగా ఉంచేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టు ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈఎన్సీ జనరల్ కార్యాలయంలోని ఇంజినీర్లు, ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ విభాగంలోని ఇంజినీర్లు నేడు కమిషన్ ముందు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి వారి పాత్ర, సంబంధిత అంశాలపై కమిషన్ వారిని విచారణ చేస్తోంది. అవసరమైన అంశాలపై సమాచారం, వివరాలు సేకరిస్తోంది. అటు కొంతమంది ఇతర వ్యక్తుల నుంచి కూడా కమిషన్ సమాచారం తీసుకుంటోంది. ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై వారి నుంచి వివరాలు సేకరిస్తోంది.

# కమిషన్ ముందుకు కేసీఆర్

మాత్రం జూన్ 15వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఈ గడువు శనివారంతో ముగియనుండంతో కేసీఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారో అన్న విషయం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగియడంతో ఈ అంశంపై లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు న్యాయ నిపుణులతో కేసీఆర్ సంప్రదింపులు జరుపుతున్నారు. లిఖిత పూర్వక వివరణ పంపించేందుకు కేసీఆర్ తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. గడువులోగా ఆయన నుంచి సమాధానం రాకపోతే కమిషన్ ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న విషయంపై ఆశక్తి రేపుతోంది. గడువును పొడిగిస్తుందా? లేక సమన్లు జారీ చేస్తుందా? అన్నది తెలియాలంటే మరో 24 గంటలు ఆగాల్సిందే. కాగా మూడు అంశాల విచారణ కొనసాగుతోందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ఎ÷-లాంట్లపై విచారణ కొనసాగుతోందని అన్నారు. టెండర్ల పక్రియ లేకుండా ఒప్పందాలు జరిగాయని, 25 మందికి నోటీసులు ఇచ్చామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. కాగా మాజీ సీఎం కేసీఆర్ మాత్రం ఇంకా సమాధానం ఇవ్వలేదని, సమయం కావాలని కోరారని వివరించారు. మాజీ సీఎండీ, ప్రస్తుత సీఎండీలతో సమావేశం అయ్యామని తెలిపారు. సోమవారం మాజీ సీఎండీ ప్రభాకర్ రావు, నాటి ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ చందాతో సమావేశం అయ్యామని నరసింహా రావు వివరించారు. మూడు నిర్ణయాలు అప్పటి ప్రభుత్వం మాత్రమే తీసుకుందని పవర్ కమిషన్ చీఫ్ జస్టిస్ ఎల్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. జెన్‌కోకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఎస్‌కే జోషి, అరవింద్ కుమార్‌లతో మంగళ వారం సమావేశం అయ్యామని చెప్పారు. అరవింద్ కుమార్ అప్పుడే రేగ్యులేటరీ కమిషన్‌కు లేఖ రాశారని, అయితే పట్టించుకోలేదని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగినప్పుడు కేంద్రానికి అధికారం ఇవ్వాలని, అయితే రెండు రాష్ట్రాల ఒప్పందంతో ఛత్తీస్‌ఘడ్‌కు అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. భారీగా నిధులు ఖర్చు చేసి పవర్ కొనుగోలు చేశారని, మొత్తం పక్రియలో ఎంత నష్టం అనేది తేల్చాల్సి ఉందని నరసింహా రెడ్డి పేర్కొన్నారు. ఇక భద్రాద్రిలో సబ్ క్రిటికల్ టెక్నాలజీని పెట్టారని, అంతటా సూపర్ క్రిటికల్ టెక్నాలజీ పెట్టారని నరసింహా రెడ్డి వివరించారు. యాదాద్రిలో నామినేషన్ బేస్‌లో ఇచ్చారని, ఇంకా పూర్తి కాలేదని అన్నారు. ఆగస్టు వరకు ఒక లైన్ అందుబాటులోకి వస్తుందని అంటున్నారు కానీ రైల్వేలైన్ వెయ్య లేదని పేర్కొన్నారు. అధికారుల నుంచే కాకుండా ప్రముఖులు నుంచి కూడా సమాచారం తీసుకుంటున్నా మని అన్నారు.

# భాజపా ధోరణిపై ఆర్‌ఎస్‌ఎస్ గుస్సా

అవసం మైంది. ఇక 2014,2019 ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మార్క్ అంటే.. 272 స్థానాలను మించి బీజేపీ స్వయంగా గెలుచుకుంది. కానీ ఈ ఎన్నికల్లో బీజేపీ.. తన లక్ష్యం 400 స్థానాలను పెట్టుకున్నప్పటికీ ఆ లక్ష్యాన్ని చేరుకోలేకపోయింది. దీకాక ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలుంటే వాటిలో బీజేపీ కేవలం 33 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ, సమాజవాదీ పార్టీలు 42 స్థానాలను గెలుచుకుంది. అదీకాక ఈ ఎన్నికల వేళ బీజేపీ అగ్రనేతలు గర్వంతో ప్రచారం నిర్వహించారని.. అందుకే ఆ పార్టీకి ఎంపీ స్థానాలకు భారీగా కోత పడిందనే అపవాదు పడింది. మరోవైపు గత ఎన్నికల్లో యూపీలో 62 ఎంపీ స్థానాలను బీజేపీ గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారనే ఓ చర్చ సైతం కొనసాగుతుంది.

**కమలం అతివిశ్వాసం వల్లే..**

మహారాష్ట్రలో భాజపా, శివసేనలకు అసెంబ్లీలో బలం ఉన్నా.. ఎన్సీపీని చీల్చి, అజిత్ పవార్ ను చేర్చుకోవడం తప్పిదమేనంటూ ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక 'ఆర్గనైజర్'లో ఓ వ్యాసం ప్రచురితమైన విషయం తెలిసిందే.దీనిపై ఎదురైన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ స్పందిస్తూ.. ఈ వ్యవహారంపై తాను మాట్లాడదల్చుకోలేదని స్పష్టంచేశారు. తన దృష్టి అంతా రాష్ట్రం అభివృద్ధి, రాబోయే అసెంబ్లీ ఎన్నికలపైనే ఉందని తెలిపారు."ఎన్నికల అనంతరం అనేకమంది నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో అది వారి హక్కు. వాటిపై స్పందించాలనుకోవడం లేదు. రాష్ట్ర అభివృద్ధిపైనే దృష్టిపెట్టాను. అదేవిధంగా మహాకూటమిగా సరికొత్త శక్తితో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా ముందుకెళ్లాలనే దానిపైనే ఆలోచన ఉంది" అని పుణెలో విలేకరులతో మాట్లాడుతూ అజిత్ తెలిపారు. అధికార మహాకూటమిలో భాజపా, శివసేన, ఎన్సీపీలు భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. ఈ ఏడాది అక్టోబరులో మహారాష్ట్రలో శాసనసభ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. అనవసర రాజకీయాలూ లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను దెబ్బతీశాయంది

# త్వరలో క్యాబినెట్ ముందుకు 'జమిలి' నివేదిక!

**దిల్లీ(జనంసాక్షి):** 'ఒకే దేశం.. ఒకే ఎన్నికలు' సాధ్యాసాధ్యాలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీ ఇచ్చిన నివేదిక త్వరలోనే కేంద్ర క్యాబినెట్ ముందుకురానుంది.ఇందుకోసం కేంద్ర న్యాయశాఖ సంసిద్ధమవుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 100 రోజుల అజెండాలో భాగంగా దీన్ని సాధ్యమైనంత తొందరగా క్యాబినెట్ ముందు ఉంచనున్నట్లు తెలిపాయి. మూడోసారి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలి వంద రోజుల్లో చేపట్టే కార్యక్రమాల ప్రణాళిక రూపొందించుకోవాలని లోక్‌సభ ఎన్నికలకు ముందే ప్రధాని మోదీ అన్ని శాఖలకు సూచించిన విషయం తెలిసిందే. దీనికి అనుగుణంగానే న్యాయశాఖలోని శాసన విభాగం సిద్ధమవుతోంది. జమిలి ఎన్నికలపై అధ్యయనం చేసిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ.. ఈ ఏడాది మార్చి 15న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు నివేదిక అందించింది. లోక్‌సభతోపాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని అందులో సిఫార్సు చేసింది. వీటితోపాటు మూడు స్థాయిల ఎన్నికలకు ఉమ్మడి ఓటర్ల జాబితా, ఓటరు కార్డులను రూపొందించాల్సిన అవసరం ఉందని సూచించింది.



# రుణమాఫీ అందరికి వర్తింప చేయాలి

కాంగ్రెస్ ప్రభుత్వ ఆంక్షలు గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మూడు విడుతల్లో ఇచ్చేది రూ.6 వేలు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు ఉండగా, కేంద్రం గరిష్టంగా 36.1 లక్షల మంది రైతులకే అమలు చేసిందని వెల్లడించారు.

# ఐసెట్ ఫలితాలు విడుదల

ఐసెట్‌-2024 ఎగ్జామ్ నిర్వహించారు. ఐసెట్ కోసం మొత్తం 86,156 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరిలో 71,647 మంది ఉత్తీర్ణులయ్యారు.

# కేటీఆర్‌కు హైకోర్టు నోటీసులు

సమాచారం ఉందని పేర్కొంటూ కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి, లగిశెట్టి శ్రీనివాసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. నాలుగు వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని కేటీఆర్‌తో పాటు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి, సిరిసిల్ల రిటర్నింగ్ అధికారికి నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

## ముందుమాట పేజీ మాత్రమే మార్పు

**కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వివరణ**

హైదరాబాద్(జనంసాక్షి): పాఠ్యపుస్తకాల వివాదంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వివరణ ఇచ్చారు. కేవలం ముందుమాట పేజీ మార్చి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పుస్తకాలను మళ్లీ ముద్రిస్తున్నామనే ప్రచారంలో నిజం లేదన్నారు. దీనివల్ల ప్రభుత్వంపై ఎలాంటి భారం పడదని స్పష్టం చేశారు. విద్యార్థులకు తప్పుడు సమాచారం వెళ్లకూడదనే ఈ రకమైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులకు అందజేసిన పాఠ్యపుస్తకాల్లో ముద్రితమైన మాజీ సీఎం కేసీఆ ర్, మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, కడియం శ్రీహరి పేర్లను తొలగించాలని తాజాగా సర్కారు నిర్ణయించింది. ఈ పేర్లున్న పేజీపై మరో పే జీని అతికించి ఇవ్వాలని ఆదేశాలిచ్చింది. గమ్ స్టిక్కర్లు ఉన్న పేజీనిఆపేజీపై అతికించనున్నట్టు సమాచారం

# ఇతర దేశాల అధినేతలతో మోడీ వరుస భేటీలు

అయిన ప్రధాని మోడీ.. ఈ భేటీలో ఇరుదేశాల సంబంధాల మెరుగుదల కోసం చర్చలు జరిపినట్లు పేర్కొన్నారు. పలు అంతర్జాతీయ అంశాలపైనా చర్చించినట్లు ట్వీట్ చేశారు. గత ఏడాది కాలంలో ఇది తామిద్దరి మధ్య నాలుగో భేటీ అని మోడీ తెలిపారు. భారత్‌-ఫ్రాన్స్ మధ్య సంబంధాల బలోపేతానికి తాము ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనం అన్నారు. అలాగే మాక్రాన్‌తో భేటీలో రక్షణ, భద్రత, సాంకేతికత, ఏఐ, బ్లూ ఎకానమీ, వంటి అనేక విషయాలను కవర్ చేసినట్లు ప్రధాని తెలిపారు. యువతలో ఆవిష్కరణలు, పరిశోధనలను ఎలా ప్రోత్సహించాలో కూడా చర్చించామన్నారు. వచ్చే నెలలో ప్రారంభం కానున్న పారిస్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇస్తున్న సందర్భంగా మాక్రాన్ కు మోడీ శుభాకాంక్షలు తెలిపారు.బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్‌తో జరిగిన భేటీ వివరాల్ని కూడా మోడీ ఎక్స్‌లో పంచుకున్నారు. ఇందులో ఇటలీలో మూడవసారి ఎన్డీయే ప్రభుత్వ హయాంలో భారత్‌-యుకె సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు నా నిబద్ధతను పునరుద్ఘాటించానన్నారు. సెమీకండక్టర్లు, సాంకేతికత, వాణిజ్యం వంటి రంగాలలో సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి గొప్ప అవకాశం ఉందని, రక్షణ రంగంలో సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడం గురించి కూడా మాట్లాడినట్లు మోడీ తెలిపారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీతో జరిగిన భేటీ వివరాలను కూడా మోడీ వెల్లడించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీతో చాలా మంచి సమావేశం జరిగిందని, ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేసుకునేందుకు భారత్ ఆసక్తిగా ఉందని మోడీ తెలిపారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం గురించి, భారతదేశం మానవ-కేంద్రీకృత విధానాన్ని విశ్వసిస్తుందని చర్చలు, దౌత్యం ద్వారా శాంతికి మార్గమని విశ్వసిస్తుందని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. దక్షిణ ఇటాలియన్ ప్రాంతంలోని అపులియాలో మూడు రోజుల జీ7 సమ్మిట్‌లో రెండోరోజు శుక్రవారం ఇవాళ ఇండో-పసిఫిక్, ఆర్థిక భద్రత తర్వాత వలసల సమస్యలపై ప్రపంచంలోని ఏడు ప్రముఖ పారిశ్రామిక దేశాల బృందం చర్చించింది.

**ఉక్రెయిన్ వివాదంపై శాంతియుత పరిష్కారం కోసం కృషిచేస్తాం**

ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కార మార్గానికి భారత్ తన శక్తి మేరకు అన్ని విధాలా ప్రయత్నిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. శాంతికి 'సంభాషణ , దౌత్యం' మాత్రమే మార్గమని శుక్రవారం ఉక్రేనియన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్ స్కీ కి ప్రధాని నరేంద్ర మోడీ తెలియజేశారు. ఇటలీలోని అపులియా ప్రాంతంలో జి-7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోడీ, జెలెన్స్కీని కలిశారు. భారతదేశం మానవ-కేంద్రీకృత విధానాన్ని విశ్వసిస్తుందని కూడా ప్రధాన మంత్రి జెలెన్స్కీకి చెప్పారు. ఉక్రెయిన్‌లో పరిస్థితి, స్విట్జర్లాండ్‌లో జరగనున్న శాంతి సదస్సుపై ఇరువురు నేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.

# వయనాడ్ బరిలో ప్రియాంక!

తీసుకని వచ్చే ప్రయత్నాలు దాదాపుగా ఖరారు అయ్యాయి. రాహుల గాంధీ వయనాడ్‌కు రాజీనామా చేస్తే అక్కడ ప్రియాంకను నిలబెట్టేందుకు కసరత్తు జరుగుతున్నట్లు సమాచారం. వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ఈ స్థానానికి రాజీనామా చేయనున్నారని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఇదే హాట్ టాపిక్‌గా మారింది. కేరళలోని వయనాడ్ నుంచి ఎంపీగా ఎన్నికైన రాహుల్ గాంధీ.. ఆ స్థానానికి ఇవాళో, రేపో రాజీనామా చేస్తారనే ప్రచారం నడుస్తోంది. దీనిపై రాహుల్ గాంధీ త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి. టీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు చోట్ల నుంచి పోటీ చేశారు. కేరళలోని వయనాడ్, ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీ రెండు లోక్‌సభ నియోజకవర్గాల్లోనూ రాహుల్ ఎంపీగా పోటీ చేశారు. ఈ రెండు చోట్లా రాహుల్ భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే, నిబంధన ప్రకారం.. ఎన్నికల ఫలితాలు విడుదలైన రెండు వారాల్లో ఏదో ఒక స్థానానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. దీంతో రాహుల్ గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానానికి రాజీనామా చేస్తారని తెలుస్తోంది. ఇటీవల వయనాడ్ నియోజకవర్గంలో పర్యటించారు రాహుల్.. వయనాడ్, రాయబరేలీ నియోజకవర్గ ప్రజలకు సంతోషంగా ఉండే నిర్ణయం తీసుకుంటానని ప్రకటించారు. మరి రాహుల్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. రాహుల్ గాంధీ వయనాడ్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేస్తే ఆ చోటు నుంచి ఎవరు పోటీ చేస్తారనే చర్చ కూడా అప్పుడే ప్రారంభమైంది. వయనాడ్ నియోజకవర్గానికి రాహుల్ రిజైన్ చేస్తే.. అక్కడి నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. లేదంటే కేరళకు చెందిన సీనియర్ నేతను అక్కడి నుంచి పోటీకి దించే అవకాశం కూడా ఉందంటున్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడాలంటే యూపీలో కాంగ్రెస్ పుంజుకోవడం అనివార్యం. అందుకే.. రాహుల్ గాంధీ రాయబరేలీ స్థానంలోనే కొనసాగాలని యూపీ కాంగ్రెస్ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో రాహుల్ సైతం రాయబరేలీ వైపే మొగ్గు చూపుతున్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఈ క్రమంలో తాజాగా ప్రియాంకా వయనాడ్ నుంచి బరిలోకి దిగుతారని ప్రచారం జరుగుతున్నది. రాహుల్ తన సోదరి కోసం వయనాడ్ స్థానానికి రాజీనామా చేయనున్నారని, దీంతో అక్కడ జరిగే ఉపఎన్నికలో ప్రియాంక పోటీచేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.2019లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ప్రియాంక.. అప్పుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని మోదీపై పోటీచేస్తారని ప్రచారం జరిగింది. అమెకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో అదంతా ఒట్టి ప్రచారమేనని తేలిపోయింది. తర్వాత 2022లో జరిగిన ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచార బాధ్యతలను తన భుజాలపై వేసుకున్నారు. విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తానే ముఖ్యమంత్రి అభ్యర్థినంటూ పేర్కొన్నారు కూడా. కానీ, తర్వాత ఆ మాటలను వెనక్కి తీసుకున్న ఆమె.. ఎన్నికల్లో పోటీచేయడం లేదని ప్రకటించారు. ఇక తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తన తల్లి సోనియా గాంధీ ఇన్నాళ్లూ ప్రాతినిథ్యం వహించిన రాయ్‌బరేలి నుంచి పోటీచేస్తారని అంతా అనుకున్నారు. కానీ అక్కడ రాహుల్ పోటీచేసి విజయం సాధించారు. అయితే కేరళలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాహుల్.. వయనాడ్‌ను అట్టిపెట్టుకుని రాయ్‌బరేలి స్థానానికి రాజీనామా చేస్తారనే ప్రచారమూ జరిగింది. అయితే ఇప్పుడు వయనాడ్‌పూ ఆయన వదిలిపెడతారని చర్చ జరుగుతున్నది. దీంతో ఇక్కడ ప్రియాంకను నిలబెట్టి దక్షిణాదిలో మరింతగా ప్రచారం చేయాలని చూస్తున్నారు.

# సీబీఐ విచారణ జరిపించండి

న్యూఢిల్లీ(జనంసాక్షి):ఎంబీబీఎస్, బీడీఎస్.. ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్)- యూజీ 2024పై పెద్ద ఎత్తున వివాదం చెలరేగిన క్రమంలో, దీనిపై సుప్రీంకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. నీట్ పరీక్షలో పేపర్ లీక్, ఇతర అక్రమాలపై సీబీఐ దర్యాప్తు చేపట్టాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఈ విచారణ సందర్భంగా కోటా ఆత్మహత్యల ప్రస్తావన తీసుకురాగా.. సర్వోన్నత న్యాయస్థానం సున్నితంగా మందలించింది. నీట్ పరీక్షలో అక్రమాల ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు వెకేషన్ బెంచ్ శుక్రవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన ఓ న్యాయవాది.. రాజస్థాన్‌లోని కోటా నగరంలో విద్యార్థుల వరుస ఆత్మహత్యల అంశాన్ని ప్రస్తావించారు. దీనికి ధర్మాసనం అభ్యంతరం వ్యక్తం చేసింది. కోటాలో ఆత్మహత్యలకు నీట్ యూజీ 2024 ఫలితాలతో సంబంధం లేదు. ఇలాంటి అనవసర, భావోద్వేగ వాదనలు ఇక్కడ చేయొద్దని సూచించింది. అనంతరం ఈ పిటిషన్‌పై రెండు వారాల్లోగా తమ స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి సుప్రీం నోటీసులు జారీ చేసింది. వీటితో పాటు సీబీఐ, బిహార్ ప్రభుత్వానికి కూడా ధర్మాసనం నోటీసులిచ్చింది. దీనిపై తదుపరి విచారణను జులై 8వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షకు సంబంధించి దాఖలైన ఇతర పెండింగ్ పిటిషన్లతో కలిపి దీన్ని విచారిస్తామని స్పష్టం చేసింది. బిహార్‌లో నీట్ ప్రశ్నాపత్రం లీకైనట్లు ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే.ఈ ఏడాది నీట్ ప్రవేశ పరీక్ష మే 5న దేశవ్యాప్తంగా 4,750 కేంద్రాల్లో జరిగింది. దాదాపు 24 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులు సాధించారు. హరియాణాలోని ఒకే పరీక్షా కేంద్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులకు తొలి ర్యాంక్ రావడంతో అనుమానాలు తలెత్తాయి. ఇంత మంది టాప్ ర్యాంకును పంచుకోవడం వెనుక గ్రేస్ మార్కులు కారణమని ఇటీవల విద్యార్థులు ఆందోళన చేపట్టారు.

తెలంగాణ ప్రభుత్వము
పోలీస్ డిపార్టుమెంట్
ఏడీజీపీ, ఓపీఎస్.,గ్రేహౌండ్స్, తెలంగాణ, హైదరాబాద్
ఓపెన్ టెండరు నోటిఫికేషన్
సరఫరా చేయాల్సిన వస్తువుల పేర్లు:సాట్‌ఫోన్ కావాల్సిన సంఖ్య సుమారు 23, బిడ్ తెరచుతేది మరియు సమయం తేది: 18.06.2024 ఉదయం 11 గం॥లకు. చివరి తేది & సమయం తేది: 11.07.2024 సా॥ 17 గం॥లకు. మిగతా వివరాలకు మా వెబ్‌సైట్ https:tgpolice.orgలో చూడగలరు.
సం/- అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్
ఆపరేషన్స్, గ్రేహౌండ్స్, టీజీ, హైదరాబాద్
DIPR No.92-DP/CL/ADVT/1/2024-25

# ఆత్మీయ వేడుకలకు తెలంగాణ గమ్యస్థానం

- థేమ్స్ తరహాలో మూసీ నది ప్రక్షాళన
- వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనం ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు
- దేశ, విదేశాల నుంచి 700 ప్రతినిధులు హాజరు



**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** ఆత్మీయ వేడుకలకు తెలంగాణ గమ్యస్థానమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనాన్ని హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వివిధ బడ్జెట్‌లకు అనుగుణంగా విభిన్న ఎంపికలను అందిస్తుందన్నారు. తెలంగాణ మీ పెళ్లి కలను సాకారం చేసుకోవడానికి కావాల్సినవన్నీ అందిస్తుందని తెలిపారు. సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ మూడో ఎడిషన్‌కు ఆతిథ్యమివ్వడం తెలంగాణకు గర్వకారణమన్నారు. తన ఉత్సుకతతో భారతదేశంలోని ఉత్తమ వివాహ గమ్య స్థానాల కోసం గూగుల్ చేశానన్నారు. ఆ జాబితాలో తెలంగాణ లేదన్నారు. తెలంగాణ కింద పేర్కొన్న గమ్య స్థానాలు కూడా తెలంగాణ చుట్టుపక్కల మాత్రమే ఉన్నాయన్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో హైదరాబాద్ చుట్టుపక్కల అన్ని రిసార్ట్‌లు కిక్కిరిసి ఉంటాయన్నారు. హైదరాబాదులో చాలా పెళ్లిళ్లు జరుగుతున్నా తెలంగాణ బయట మాత్రం పెద్ద పెద్ద పెళ్లిళ్లు జరుగుతున్నాయని తెలిపారు. దీనిని మార్చడానికి కట్టుబడి ఉన్నామన్నారు. భారతదేశంలో వెడ్డింగ్‌పై రూ. 20 లక్షల నుంచి అనేక కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. సముద్ర తీరాల కారణంగా గోవా అగ్రస్థానంలో ఉందన్నారు. తెలంగాణకు సముద్ర తీరం లేనప్పటికీ, అలాంటి సామర్థ్యం ఉందని తెలిపారు. మన దగ్గర అతిపెద్ద నదీ ప్రక్క నీటి వనరులు ఉన్నాయన్నారు. శ్రీశైలం నుంచి సోమశిల, నాగార్జున సాగర్ వరకు.. వృక్షజాలం, జంతుజాలంతో నల్లమల అడవులతో కూడిన కృష్ణా నది 160 కిలోమీటర్ల విస్తీర్ణం ఉందన్నారు. భారతదేశంలో సంవత్సరానికి కోటి వివాహాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణలోని మూసీ నదిని లండన్ థేమ్స్ నది తరహాలో రూ.70 వేల కోట్లతో అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆళ్ల బలరాం బాబు మాట్లాడుతూ మానవజాతిలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా జరిగిన వివాహాలలో లక్షలాది సంవత్సరాల క్రితం జరిగిన శ్రీనివాస కల్యాణమే గొప్ప ఘట్టానికి నిదర్శనమన్నారు. గొప్ప వివాహాలకు సాక్షిగా నిలిచిన భూమి ఇదన్నారు. దేశంలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్‌లో అతిపెద్ద సమావేశ స్థలాలు ఉన్నాయన్నారు. భారతదేశంలో 16 మంది పూల డిజైనర్లు వివాహాల రూపకల్పనలో తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. వివాహ పరిశ్రమ 60 బిలియన్ల పరిశ్రమని, ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఎందుకంటే వాస్తవ అవసరాలకు విరుద్ధంగా మన వద్ద కేవలం 50 శాతం మానవ శక్తి మాత్రమే ఉందన్నారు. యువత ఈ వృత్తిని చేపట్టేలా ప్రోత్సహించేందుకు, తెలంగాణలోని మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే వారికి డెలిగేట్ ఫీజులో 60 శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు. కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు స్కాలర్‌షిప్‌లను కూడా పొడిగిస్తున్నామన్నారు. సోమశిల, నాగార్జున సాగర్, వరంగల్ ఇతర ఆకర్షణీయమైన ప్రదేశాలు, ప్రత్యేక జోన్లలో వివాహ గమ్యస్థానాలను అభివృద్ధి చేయడానికి తెలంగాణ టూరిజం ప్రణాళికలను అమలు చేయడానికి ఈ కార్యక్రమంలో చర్చలు జరిగాయి. ఈ ఈవెంట్‌కు సిడ్నీ నుంచి వెండీ ఈఎల్ ఖౌరీ సహా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నిపుణులు హాజరవుతారన్నారు. టెడ్డీ ఇమ్మాన్యుయేల్ (ఫిలిప్పీన్స్), మైఖేల్ రూయిజ్ (ఫిలిప్పీన్స్), బ్రయాన్ టాచీ – మెన్సన్ (ఘనా), రితురాజ్ ఖన్నా (న్యూఢిల్లీ, జయదీప్ మెహతా (అహ్మదాబాద్), మహావీర్ శర్మ (జైపూర్), గుంజన్ సింఘాల్ (జైపూర్) తదితరులు హాజరయ్యారు. ప్యానెల్ చర్చలు, వర్క్‌షాప్‌లు, ఈవెంట్ సేఫ్టీ, టెక్నాలజీ పాత్ర తదితర కీలక అంశాలపై సమాంతర సెషన్‌లు నిర్వహించారు. బిజినెస్ నెట్‌వర్కింగ్ లాంజ్‌లు కూడా ఉంది. దేశంలోని అగ్రశ్రేణి హాస్పిటాలిటీ క్యాటరింగ్ కంపెనీలచే భోజనాలు అందించారు. వినోద ప్రదర్శనలు అలరించాయి.

వెడ్డింగ్ ప్లానర్‌లు, వెడ్డింగ్ డిజైనర్లు, వెడ్డింగ్ స్టైలిస్ట్‌లు, డెకరేటర్‌లు, ఈవెంట్ మేనేజర్‌లు, ఈవెంట్ ఇండస్ట్రీకి చెందిన ఇతర క్రాఫ్ట్‌లు భారతదేశం, పదికి పైగా ఇతర దేశాల ఆరు వందలకు పైగా ప్రతినిధులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి 80 మందికి పైగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 50 మందికి పైగా ప్రతినిధులు రెండు రోజుల వేడుక కోసం నమోదు చేసుకున్నారు. ప్రశంసలు పొందిన 16 ప్లస్ వెడ్డింగ్ డిజైనర్లు కాన్ఫరెన్స్ హైలైట్ ఈవెంట్‌గా నిలిచే ఇండియన్ ఫ్లోరల్ ఎక్స్‌ట్రావాగాంజాలో ప్రత్యేకమైన టేబుల్‌లను ప్రదర్శించారు. నేషనల్ బాడీ, రీజనల్ బాడీల నుంచి 20కి పైగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌ల నుంచి ప్రతినిధులు ఈ కన్వెన్షన్‌కు హాజరయ్యారు. పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, పాండిచ్చేరి, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, కొల్హాపూర్, ఔరంగాబాద్ నుంచి అసోసియేషన్ల అధ్యక్షులు, కార్యదర్శులు అసోసియేషన్‌లకు ప్రాతినిధ్యం వహించారు.

**టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డులు**

ఈ వేడుకలలో భాగంగా టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డుల ఏడో ఎడిషన్ 15 జూన్ 2024న సాయంత్రం ఐదు గంటల నుంచి నిర్వహించనున్నారు. ప్రధానంగా రెండు కేటగిరీలలో అవార్డులు ఉన్నాయి. 'జాడే ఆఫ్ ఇండియా' ఈవెంట్ ఇండస్ట్రీలో పదిహేను ఏళ్లకు పైగా పనిచేసిన ఇండస్ట్రీ లీడర్‌లకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నారు. 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' ఈవెంట్ ఇండస్ట్రీలో ముప్పై ఏళ్లకు పైగా పనిచేసిన ఇండస్ట్రీ లీడర్‌లు ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నారు.

'కోహ్–ఇ–నూర్ ఆఫ్ ఇండియా' హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు, ప్రశంసలు తెచ్చిన ఈవెంట్‌కు ఈవెంట్ మేనేజర్ లేదా కంపెనీకి అత్యున్నత గౌరవం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ డైరెక్టర్ కే నిఖిల, టీసీఈఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు, జనరల్ సెక్రటరీ రవి బురా, బిజినెస్ హెడ్ హైటెక్స్ టీజీ శ్రీకాంత్ – బిజినెస్ హెడ్ హైటెక్స్, సాయి శ్రవణ్ మాదిరాజు, కన్వీనర్ ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ 2024 రామ్ కే ముప్పన, కన్వీనర్ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 హరీష్ రెడ్డి, కో–కన్వీనర్ కుమార్ రాజా, కో–కన్వీనర్ సౌరబ్ సురేఖ, కో–కన్వీనర్ సుధాకర్ యారబడి, టీసీఈఐ కో కన్వీనర్, ఎక్సలెన్సీ కౌన్సెల్ జనరల్. కింగ్డమ్ ఆఫ్ లెసోతో, ఫౌండర్ ప్రెసిడెంట్ సూరత్ సింగ్ మల్హోత్రా –హిస్, టీసీఈఐ మాజీ అధ్యక్షుడు ప్రతాప్ జడేజా, టీసీఈఐ కోశాధికారి తౌఫిక్ మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బస్ భవన్‌ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌లు



**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ)లో అమలు చేస్తోన్న పలు కార్యక్రమాలను అధ్యయనం చేయడానికి ట్రైనీ ఐఏఎస్ లు బస్ భవన్ ని శుక్రవారం సందర్శించారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యక్రమాలను వారికి వివరించారు. ఆర్టీసీ పనితీరు, ఉద్యోగుల సంక్షేమం, మహాలక్ష్మి పథకం అమలు, ప్రయాణికులకు కల్పిస్తోన్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. తెలంగాణ కేడర్ కి చెందిన 2023 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ లు ప్రస్తుతం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం(ఎంసీఆర్–హెచ్ఆర్డీ)లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షణ తీసుకుంటున్నారు. బస్ భవన్ ను సందర్శించిన వారిలో ట్రైనీ ఐఏఎస్ లు ఉమా హారతి, గరిమా నరులా, మనోజ్, మృణాల్, శంకేత్, అభిజ్ఞాన్, అజయ్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ముని శేఖర్, కృష్ణకాంత్ లతో పాటు ఎంసీఆర్ హెచ్ఆర్డీ సీడీఎస్ సెంటర్ హెడ్ డాక్టర్ కందుకూరి ఉషారాణి, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# కొత్త మంత్రులకు రఘునాథ్ అభినందనలు!



**(జనం సాక్షి / మంచిర్యాల)**

కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్ రెడ్డి ని మరియు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ ని శుక్రవారం ఢిల్లీలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి కలిసి అభినందనలు తెలిపారు.

# పట్టు వదలని విక్రమార్కుడు షబ్బీర్ అలీ



**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** ఎలాగైనా కాళేశ్వరం ప్యాకేజీ 20. 21. 22.(ప్రాణహిత చేవెళ్ల) ప్రాజెక్టు పూర్తి చేసి కామారెడ్డి జిల్లా రైతులకు రెండు లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు అందించే ధ్యేయంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పనులు ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తయితే కాంగ్రెస్ పార్టీకి షబ్బీర్ అలీ కి పేరు వస్తుందని దానిపై కక్ష కట్టి, ఏలాంటి నిధులు విడుదల చేయకుండా తొక్కి పెట్టారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎట్టి పరిస్థితుల్లో తను కలలుగన్న ప్రాజెక్ట్ ప్రాణహిత చేవెళ్ల 20. 21 .22 పూర్తి చేయాలని పట్టుదలతో ప్రతిరోజు అధికారులతో ముఖ్యమంత్రితో మంత్రులతో ప్రాజెక్టు విషయంలో చర్చలు జరుపుతూనే ఉన్నారు. శుక్రవారం హైదరాబాదులోని తన నివాసంలో ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, ఈఈ మల్లేష్ పోచమ్మల,వారి బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అతిత్వరలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో, అధికారులతో రివ్యూ మీటింగ్ ఉందని 400 కోట్ల రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే ప్రాణహిత చేవెళ్ల పనులు ప్రారంభించే అవకాశం ఉందని, ఆ దిశగా నా వంతు ప్రయత్నం చేస్తున్నానని తప్పకుండా నిధులు మంజూరు చేయించి పని పూర్తి చేస్తానన్నారు.

# నీట్ గ్రేస్ మార్కులు రద్దు చేయడం కాదు

- పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలి
- ఎన్‌టిఎను రద్దు చేయాలి
- ప్రస్తుతం ఉన్న వారిని ఎన్‌టిఎ బాధ్యతల నుండి తప్పించాలి
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన




**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** దేశంలో నీట్ పరీక్ష గందరగోళం పై కేంద్రం గ్రేస్ మార్కులును పోందిన వారి మార్కులు మాత్రమే రద్దు చేసి జూన్ 23న రీ –ఎగ్జామ్ నిర్వహించి, జూన్ 30న ఫలితాలు ఇస్తామని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలుపడం కాదని ,అసలు పేపర్ లీకేజీపై విచారణ జరిపించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య పార్కు నుండి భారీ ర్యాలీ అనంతరం నిరసన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్.మూర్తి, టి.నాగరాజులు మాట్లడుతూ నీట్ పరీక్ష లీకేజీపై కేంద్రం స్పందించకుండా,ఎవరైతే గ్రేస్ మార్కులు పోందారో వారి స్కోర్ కార్డులు రద్దు చేసి ,వారికి మళ్ళీ రీ –ఎగ్జామ్ నిర్వహించడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కదారి పట్టించడమే అని వారు అన్నారు. దీని వల్లన నీట్ ర్యాంకులు తారుమారు అయ్యి గందరగోళం ఎర్పడుతుందని తెలిపారు.నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయకుండా ,ఎన్.టి.ఎ ఎకపక్షంగా వ్యవరిస్తుందని అన్నారు. పరీక్ష కంటే ముందు రోజు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో 13మందిని పేపర్ లీకేజీ విషయంలో అరెస్టు చేశారని,హర్యానాలో కూడా ఒకే సీరియల్ నెంబర్ కల్గిన ఎనిమిది మంది విద్యార్థులకు టాప్ ర్యాంకులు వచ్చాయని, రాజస్థాన్,గుజరాత్ రాష్ట్రలలో కూడా ఇలాంటి లీకేజీ అంశాలు ముందుకోచ్చాయని వాటిపై విచారణ జరపకుండా కేవలం గ్రేస్ మార్కులు మాత్రమే రద్దు చేసి రీ ఎగ్జామ్ పెట్టడం అంటే నీట్ అవకతవకలు ప్రక్కన పెట్టి విస్మరించడం అవుతుంది అని తెలిపారు. కేంద్రం, బిజెపి పాలిత రాష్ట్రలలో మాత్రమే నీట్ ర్యాంకులు, పేపర్ లీకేజీ ఆరోపణలు ఉన్నాయని వాటిపై తక్షణమే విచారణ జరిపించాలని సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రీ–ఎగ్జామ్ నిర్వహించి, ఎన్.టి.ఎ.ను రద్దు చేసి. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఎన్.టి.ఎ.చైర్మన్, డైరెక్టర్లను తప్పించాలని వారిపై సిబిఐ విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర సహాయ కార్యదర్శులు దామెర కిరణ్,మమత, వీరభద్రం, కె.అశోక్ రెడ్డి, ఉపాధ్యాక్షులు ప్రశాంత్ ,రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, లెనిన్ గువేరా,మందా శ్రీకాంత్, యార ప్రశాంత్, తారాసింగ్, జె.రమేష్,విఘ్నేష్, వినోద్, ప్రశాంత్, అరవింద్, శ్రీజ, మహేష్,నరహరి, ఎల్.రాజు, టి.రవి, స్టాలిన్, భరత్, సాయికృష్ణ, అభినవ్,సుష్మ, సుమ, నందిని, తదితరులు పాల్గొన్నారు


# గొర్రె పిల్లలను ఎత్తుకున్న మంత్రి కొండా సురేఖ

**వరంగల్ ఈస్ట్ ,జూన్ 14 (జనం సాక్షి) :** వరంగల్ నుండి హైదరాబాద్ వెళుతూ మార్గమధ్యంలో గొర్రె పిల్లలతో వెళుతున్న గొర్రెల కాపరిని చూసి మంత్రి సురేఖ మధ్యలో కాన్వాయ్ ని ఆపారు. గొర్రె పిల్లలను చేతపట్టుకొని తన చిన్ననాటి స్మృతులను తలుచుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల్లో ఏయే పథకాలు గొర్రెల కాపరి కుటుంబానికి వర్తిస్తున్నాయో అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి గొప్ప సంకల్పంతో కృషి చేస్తున్నదని తెలిపారు.



# మేఘాలు కదులుతున్నా రాలని నీటి చుక్కలు


- ముఖం చాటేసిన వర్షాలు నాటిన పత్తి విత్తనాల
- మొలకెత్తక రైతులు ఇబ్బందులు
- మేఘాల దిక్కు చూస్తున్న రైతు
- అధిక ధర చెల్లించి కొనుగోలు చేసిన పత్తి రైతులు



**కాటారం, జూన్ 14 (జనంసాక్షి) :** మండలం అన్ని గ్రామాల రైతన్నలు పత్తి విత్తనాలు నాటి ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు తొలకరి వర్షాలు రెండు రోజులు కురవగానే రైతులు దుక్కులు దున్ని చేను సాగు చేసి పత్తి విత్తనాలు కొనుగోలు చేసి రైతులు. నటినారు వర్షం కురువక భూమి పొడిగానే ఉంది నిండు తడి కాకముందే రైతన్నలు తొందరపడి విత్చినారు రోహిణి కార్తీ వచ్చిన రెండో వారంలోని విత్తనాలు నాటితే పంట బాగా పండుతుందని రైతులు తొలకరి వర్షాలకు మొలక మంచిగా వస్తుందని రైతన్నలు నమ్ముతారు వారం పాటు వర్షం లేకపోతే రైతులకు నష్టమే వేలకు వేలు పెట్టి పత్తి విత్తనాలు కొనుగోలు చేసి వ్యక్తిని తడిపొడి వాతావరణం మొలుక కెత్తక దిగాలు పడుతున్నారు జూన్ నెల మధ్యలకు వచ్చినది కానీ వర్షం ముఖం చాటేసింది రైతులు చెబుతున్నారు వరి విత్తనాలు కొనుగోలు చేసి నారుమడి దుక్కి దున్ని తయారుచేసుకొని ఎదురుచూస్తున్నారు వర్షం లేట్ అయితే పంట లేట్ అవుతుందని పంట సరిగా రాదని ఆవేదన తింటున్నారు అగ్రికల్చర్ అధికారులు ఎంత మొత్తుకున్నా రైతులకు అవగాహన కార్యక్రమం పెట్టి పూర్తిగా భూమి మెత్తబడిన తర్వాతే విత్తనాలు పెట్టాలని టెలికాంక్షల ద్వారా ప్రజలకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు వినిపించారు సొంతగా మండలంలో తిరిగి గ్రామ గ్రామాన మరి చెప్పారు నాణ్యమైన విత్తనాలు భూమిలో ఉన్నవి అవి మొలకెత్తక చీమల మరి తడి పొడి వాతావరణానికి గింజ మొలకెత్తకుండా పాడైపోతుంది రైతు పత్తి విత్తనం మళ్ళీ దొరకడం కష్టమేనని ఆవేదన చెందుతున్నాడు కల్తీ విత్తనాలు పనికిరానివి నాణ్యత లేనివి దొరుకుతే మరొకసారి విత్తినట్లయితే పంట సరిగా రాదని బైబిల్ అవుతున్నాడు దేవుడు దయచేసి కదులుతున్న మేఘాలు వర్షం పడేటట్లు ఉంటే బాగుంటుందని ఆవేదన చెందుతున్నారు.

# మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మహిళ మృతి

- మహానుష్యులకు ఎవరు సహకరించచదు
- జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్



**ములుగు బ్యూరో,జూన్14(జనం సాక్షి):** 13 జూన్ 2024 రోజు మధ్యానం 1–2 గంటల మధ్య సమయంలో నడక బాట వెంబడి శివాలయం దర్శనం వెళ్తుండగా మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి దర్రా సునీత, వయసు 35 సంవత్సరాలు కులం వోడ బలిజ, చొక్కాల గ్రామం,వెంకటాపురం మండలం, ములుగు జిల్లా నివాసి తీవ్ర గాయాలపాలు అయ్యింది.మావోయిస్టులు తమ ఉనికిని చాటుకోవడం కోసం సాధారణ ప్రజలను, యాత్రికులను,భక్తులను సైతం టార్గెట్ చేస్తూ ప్రజలు నిత్యం నడిచే కాలి బాటల వెంబడి మందుపాతరలను అమర్చి వారి ప్రాణాలను బలిగొంటున్నారు.గురువారం మధ్యాహ్నం ఈ ఘటన కర్రేగుట్టలు అటవీ ప్రాంతంలోని బేధం గుట్ట సమీపంలో గల శివాలయానికి వెళ్లే కాలి బాట వెంబడి జరిగింది.ప్రతి సంవత్సరము వెంకటాపురం,వాజేడు మండలాలలోని భక్తులు తమ ముడుపులు చెల్లించుకోవడానికి జూన్ నెలలో దర్శనం నిమిత్తం కర్రేగుట్ట మీదకి వెళ్తుంటారు,ఆ విషయం మావోయిస్టు పార్టీకి కూడా తెలుసు భక్తులను సైతం వదలకుండా టార్గెట్ చేస్తు గుడికి వెళ్లే కాలి దారుల వెంబడి మందుపాతరలు అమర్చి,వాళ్ళు అడవిలోకి రాకుండా వాళ్ల చట్టబద్ధమైన హక్కును కాలరాస్తున్నారు.కొద్ది రోజుల క్రితం కొంగల అటవీ సమీపంలో వంటచెరుకు కోసం అడవిలోకి వెళ్లి మందు పాతర పేలి అమాయక ఇల్లందుల ఏసు మరణించిన దుర్ఘటన మరువక ముందే, మరొక మందుపాతర ప్రిలి దర్రా సునీత అను మహిళ తీవ్ర గాయాల పాలవడం తీవ్ర బాధాకరమైన విషయం. మళ్ళీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పౌర హక్కుల సంఘం నాయకులు ఘటన జరిగిన ప్రదేశాలను బధితుల కుటుంబసభ్యులను సందర్శించి ఇలాంటి వాటిని ఖండించాలి.ఆత్మరక్షణ కోసం మందు పాతరలు అమరుస్తున్నామని చెప్పుకునే ఈ మావోయిస్టు పార్టీ నాయకులు తమ తప్పును కప్పిపుచ్చుకునేలా మందుపాతరలకి బలైన సోయం పెంటయ్య, ఇల్లందుల ఏసుపై పోలీస్ ఇన్ఫార్మర్ ముద్ర వేసారు! మరి ఇప్పుడు దైవదర్శన నిమిత్తం వెళ్తున్న మహిళ మందుపాతర పేలి తీవ్ర గాయాల పాలు అయ్యింది. ఈ మహిళ పై కూడా పోలీస్ ఇన్ఫార్మర్ ముద్ర వేస్తారా?మావోయిస్టుల పై ఏదైనా జరిగినప్పుడు మానవ హక్కుల గురించి స్పందించే పౌరహక్కుల సంఘం సామాన్య ప్రజల విలువైన ప్రాణాలు పోతున్నా ప్రశ్నించకపోవడం భాదాకర విషయం, సామాన్య ప్రజలకు హక్కులు ఉండవా? ఇలాంటి వరుస సంఘటనలు జరుగుతున్న ఎందుకు ఖండించడం లేదు ? ఇల్లందుల ఏసు మరణించిన సంఘటన స్థలాన్ని అతని గ్రామాన్ని సందర్శించి ఎందుకు ఖండించలేదు, పౌరులు అంటే మావోయిస్ట్ లేనా? సాధారణ పౌరులు పోలీస్ ఇన్ఫార్మర్ లా? దైవ దర్శనం కోసం వెళ్లే మహిళలు ఇన్ఫార్మర్ లా? పొట్ట కూటి కోసం అడవులలో పశుపోషణ చేసుకునే వారు పోలీస్ ఇన్ఫార్మర్ లా? కర్రేగుట్టలను గేరిల్లా బేస్ గా మార్చి చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టే లక్ష్యంతోనే సామాన్య ప్రజలను టార్గెట్ చేస్తూ వారిని కూడా అడవిలోకి రాకుండా ఉండాలనే ఏకైక లక్ష్యంతో మందుపాతరలు అమర్చి భయోత్పతాన్ని సృష్టిస్తున్నారు. ప్రజల భద్రతని దృష్టిలో ఉంచుకొని మళ్ళీ ఇటువంటి ఘటనలు జరగకుండా మావోయిస్టులు అడవులలో, కాలి బాటలలో అమర్చినటువంటి అన్ని మందుపాతరలను వెంటనే తొలగించాలి.మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన కర్రే గుట్టల సమీపంలో నివసించే ఆదివాసి ప్రజలు జాగ్రత్త వహించాలి. నడకబాటల వెంబడి నడిచేటప్పుడు జాగ్రత్తగా గమనిస్తూ నడవాలి, ఏదైనా అనుమానం ఉంటే అనుమానిత ప్రదేశానికి దూరంగా ఉండి వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలి.ప్రజల ప్రాణాలు రక్షించడమే ధ్యేయంగా కర్రే గుట్టలలో గల ప్రతి ఆదివాసి గ్రామాలలో బాంబ్ స్క్వాడ్ బృందాలచే ముమ్మర తనిఖీలు జరిపించడం జరుగుతున్నది. మందుపాతరలను నిర్వీర్యం చేస్తున్నాము. ప్రజలు దైర్యంగా ఉండాలి. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే స్థానిక పోలీసులకు తెలియజేయాలి. సాధారణ ప్రజలు నివసించే గ్రామాల వెంబడి మందు పాతరలని అమర్చి నిర్దాక్షిణ్యంగా ప్రజల ప్రాణాలు తీస్తున్న మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దని కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
15 జూన్ 2024

# శ్రీశ్రీ విప్లవ కవితా చక్రవర్తి



మాటల రారాజు, భావాల వీరుడు, కలాల సామ్రాజ్య నిర్మాత, కవితా చక్రవర్తి, అభ్యుదయ సాహిత్య శిఖరం మహాకవి శ్రీశ్రీ. కలం నుండి జాలువారే ప్రతి అక్షరము ఒక అద్భుత గీతం, హృదయాలను తాకిన ప్రతి పదము ఒక అమోఘమైన గేయం, రాసే ప్రతి అక్షరం లోను ఒక విప్లవ స్ఫూర్తి, తెలుగు భాషకు సాహిత్యానికి అద్వితీయమైన సేవ చేసిన మహా పురుషుడు.శ్రీరంగం శ్రీనివాసరావు, శ్రీశ్రీ అని పేరుగా పరిచయం పొందిన, తెలుగు సాహిత్యంలో ఒక విలక్షణ వ్యక్తి. 1910 ఏప్రిల్ 30న జన్మించిన శ్రీశ్రీ, 1925లో ఎస్.ఎస్.ఎల్. ఎల్సి. పూర్తిచేశారు. 1928వ సంవత్సరములో తన 18వ యొక్క ప్రభావ కావ్య సంపుటినే ప్రచురించారు. 1931 లో మద్రాస్ విశ్వవిద్యాలయం నుంచి బిఏ పట్టా పొందారు. ఆ తర్వాత 1935 మిస్సెస్ ఏ.వీ.ఎస్. కాలేజీలో లెక్చరర్ గా చేశారు. 1938లో మద్రాస్ ఆంధ్ర ప్రభసబ్ ఎడిటర్ చేస్తూ మద్రాసులో స్థిరపడ్డరు. 1933 నుంచి 40 వరకు మహాప్రస్థానం కవితలు రాసి 1940లో మహాప్రస్థానాన్ని ప్రచురించారు. ఇలా కవిత్వం, నాటకం, నవల, కథ, విమర్శ వంటి అన్ని రంగాలలోనూ తన ప్రతిభను చాటుకున్నారు. ఒక మహాకవిగా పేరుగాంచినప్పటికీ, శ్రీశ్రీ ఒక విప్లవకారుడు, హేతువాది కూడా. శ్రీశ్రీ రచనలు సాంప్రదాయ ఛందస్సులకు భిన్నంగా, స్వేచ్ఛా ఛందస్సులో రచించబడ్డాయి. 'మహాప్రస్థానం', 'కృష్ణార్జున యుద్ధం', 'ఆత్మహత్య', 'విశ్వశాంతి' వంటి రచనలు ఆయనకు విశేష గుర్తింపు తెచ్చిపెట్టాయి.'మహాప్రస్థానం' మహాకావ్యం తెలుగు సాహిత్యంలోనే ఒక మైలురాయిగా నిలిచింది. శ్రీశ్రీ రచనలలో సామాజిక అసమానతలు, పేదరికం, దోపిడీ వంటి అంశాలపై తీవ్రమైన విమర్శలు ఉన్నాయి.శ్రీశ్రీ ఒక కమ్యూనిస్ట్ అనుయాయి. మా భూమి', 'ఎర్రజెండా' వంటి రచనల ద్వారా విప్లవ భావాలను ప్రచారం చేశారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున చురుగ్గా ప్రచారం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమ సమయంలో వావిలాల గోపాలకృష్ణతో కలిసి ఖమ్మంలో సమైక్యవాదాన్ని వినిపించారు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, 1970లో విప్లవ రచనల సంఘం స్థాపక అధ్యక్షుడిగా పనిచేశారు.శ్రీశ్రీ ఒక నాస్తికుడు, హేతువాది. 'ఆత్మహత్య' నాటకంలో మత విశ్వాసాలను ఖండించారు.'విజ్ఞాన సర్వస్వం' వంటి రచనల ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించారు.

శ్రీశ్రీకి 1967లో పద్మభూషణ్ అవార్డు, 1972లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1983లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ అవార్డులు అందుకున్నారు. తెలుగు కన్నడ తమిళ్ సినిమా రంగంలో అనేక సినిమాలకు పాటలు మాటలను అందించారు. ముఖ్యంగా తెలుగు సూపర్ స్టార్ కృష్ణ నటించిన అల్లూరి సీతారామరాజు చిత్రంలో "తెలుగువీర లేవరా" శ్రీ శ్రీ రాసిన పాఠంలో ఒక ఆణిముత్యం గా చెప్పవచ్చు. మహాప్రస్థానం, మరో ప్రస్థానం, ఖడ్గ సృష్టి, సిప్రాలి, అనంతం నవల ఇలా శ్రీశ్రీ ఎన్నో కవిత కథ నవల రచనలకు ఆద్యం పోశారు. ఒకే రోజు 12 పాటలు రాసి ప్రపంచ చలన చిత్రరంగంలో రికార్డు సృష్టించారు. శ్రీశ్రీ రచించిన కవితా సంపుటి మహాప్రస్థానం తెలుగు సాహితి చరిత్రలో ఒక మైలురాయి. "నేను సైతం ప్రపంచాగ్నికి సమీదనొక్కటి ఆహుతిచ్చా" "వస్తున్నాయి వస్తున్నాయి జగన్నాథ రథచక్రాలు" "కవితా ఓ కవితా"అంటూ కార్మిక కర్షక శ్రామిక వర్గానికి ఒక నూతన ఉత్సాహాన్ని అందించిన మహా ప్రస్థానం కవితలు నేటికీ యువతలో కవిత్వం సాహిత్యం పట్ల ప్రేరణ కల్పిస్తుంది. శ్రీ శ్రీ 1983 జూన్ 15న మరణించారు.శ్రీశ్రీ సాహిత్యం తెలుగు సాహిత్యంలో ఒక నూతన శకానికి నాంది పలికింది. సాంఘిక న్యాయం, సమానత్వం కోసం పోరాడటంతో పాటు, హేతుబద్ధమైన ఆలోచనలను ప్రోత్సహించడంలో ఆయన పాత్ర అమోఘమైనది.శ్రీశ్రీ రచనల ప్రభావం,శ్రీశ్రీ రచనలు తెలుగు సాహిత్యంపైనే కాకుండా, తెలుగు సినిమా, సంగీతంపై కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపాయి.ఆయన రచనలు అనేక భాషల్లోకి అనువదించబడ్డాయి.నేటికీ శ్రీశ్రీ రచనలు తెలుగు పాఠకులకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. 20వ శతాబ్దపు తెలుగు సాహిత్యంలో ఒక విశిష్ట స్థా నాన్ని ఆక్రమించారు శ్రీ శ్రీ.

(జూన్ 15 శ్రీ శ్రీ వర్ధంతి సందర్భంగా)



**పూసపాటి వేదాద్రి**
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

# మోడీ వర్సెస్ ఆర్ఎస్ఎస్

***పీఎం నరేంద్ర మోడీ విధానాల మీద ఆర్ఎస్ఎస్ అసంతృప్తి ఇటీవల నాగపూర్ లో జరిగిన ఒక సమావేశంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ ప్రజా సేవకుడికి అహం మంచిది కాదని, మణిపూర్ ఏడాదికాలంగా రెండు వర్గాల ప్రజల మధ్యన చిచ్చు రేగడానికి కారణం ఎవరు? ఎందుకలా జరుగుతున్నది అని కూడ ఆయన అన్నారు. అధికారం లో ఉన్నవారికి అహంకారం ఉండరాదని, అన్నిరాజకీయ పక్షాను ను, మతాల వారిని గౌరవించాలని మాట్లాడారు. పీఎం మోడీ, హోమ్ మంత్రి అమిత్ షా విధానాలను భాగవత్ ఒకరకంగా నేరుగా వ్యతిరేకించినట్లు మాట్లాడారు.***





**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

ఆర్ఎస్ఎస్ అనేది బీజేపీ మాతృసంస్తే, ఆర్ఎస్ఎస్ చెప్పు చేతల్లో అసలు బీజేపీ గత ఏండ్లుగా లేదు, అనేది జగమెరిగిన విషయం, ఎందుకంటే పీఎం మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విపక్ష పార్టీ నేతల మీద ఐటి, ఈడి, సిబిఐ దాడుల పరంపర, కేసులు, నేతల ను జైల్లో పెట్టడం, మహారాష్ట్ర లో షిండే, ఆ తర్వాత వేల కోట్ల అవినీతి, కుంబకోణాల ఆరోపణలు ఉన్న అజిత్ పవార్ లాంటి వాళ్ళను దగ్గర తీసి పదవులు ఇచ్చిన తీరు, పార్లమెంట్ ఎన్నికల్లో పీఎం మోడీ ముస్లింలకు వ్యతిరేకంగా దారుణంగా మాట్లాడడం, అవమానించడం, ఎన్నికలను, ఎన్నికల్లా కాకుండా మొత్తం తన వ్యక్తిగత ఇమేజ్ కోసం ప్రచారం కొనసాగించి, ప్రతీ విషయానికి, బీజేపీ పార్టీ కాకుండా, మోడీ గ్యారంటీగా చెప్పుకోవడం లాంటివి అన్నీ కూడ ఆర్ఎస్ఎస్ సిద్ధాంత వ్యతిరేక ధోరణిగా కనిపించింది.

### ఆర్ఎస్ఎస్ శత వార్షికోత్సవం!

త్వరలో దేశంలో ఆర్ఎస్ఎస్ శత వార్షికోత్సవాలు జరుపుకోనున్న నేపథ్యంలో పీఎం, అమిత్ షా ల వ్యవహారం పై చాలా సీరియస్ గా చర్చ జరుగుతున్నది. పరమత గౌరవం గురించి మోడీ, షా, లు ఏమాత్రం పట్టి లేని విధంగా, అవమానించే విధంగా మాట్లాడడం పైన ఇప్పటికే దేశంలో లౌకికవాదుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పైన అసలు గౌరవమే లేదు.

### 370 గ్యారంటీ ఏమైంది?

బీజేపీ కి 370 గ్యారంటీ అంటూ పీఎం మోడీ, అమిత్ షా లు ప్రచారం చేసి, కాంగ్రెస్ కూటమిని ఏద్దెవా, చేస్తూ వారికి ఈసారి విపక్ష హోదాకన్నా, రాహుల్ గాంధీ వయసు కన్నా, తక్కువ సీట్లు వస్తాయని చెప్పారు. చివరికి బీజేపీ కి 240 సీట్లు దాటలేదు. మోడీ గ్యారంటీలు పేలలేదు, వాడిపోయాయి, తుస్సుమన్నాయి! దీనికంతా మోడీ, షాల అతి నమ్మకం, వారి సోషల్ మీడియా అతి అనే భావనను ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యక్తం చేశారు. బీజేపీ సోషల్ మీడియా పైన ఆయన ధ్వజం ఎత్తారు. సోషల్ మీడియా వల్లే ఇటీవల పార్లమెంట్ ఎన్నికల వాల్ల బీజేపీ కి మెజారిటీ రాలేదని ఆర్ఎస్ఎస్ నాయకులు అంటున్నారు. బీజేపీ పెట్టిన నిబంధనల ప్రకారం సెప్టెంబర్ 2025 లో పీఎం మోడీ పదవీ విరమణ చేయాలి, మురళీ మనోహర్ జోషి, ఎల్ కే అద్వానీ లాంటి వారిని ఆ పేరుతోనే మూలకు పెట్టారు. వాస్తవానికి ప్రమోద్ మహాజన్ లాంటి వాళ్లు జీవించి ఉంటే అసలు మోడీ పీఎం అయ్యో వారే కాదనే వాదన కూడ ఉన్నది.

### సూచనలు బేఖాతర్!

మోడీ, షా త్రయం ఆర్ఎస్ఎస్ చీఫ్ మాటల ను, సూచనలను పాటించడమే లేదంటారు, కొందరు,పీఎం మోడీ హంగామా, తానా షాహీ రాజకీయాలు ఒకవైపు, మరో వైపు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సింపుల్ సిటీ, అతి సామాన్యుని లా ఆయన జనంలో ఒకడిగా కనిపించడం, బీజేపీ రాజకీయాల కు, తానా షాహీ కి తగ్గకుండా మోడీ వ్యవహారం,ఆయన తానే అంటే తందానా అనే మోడీ అనుచర వర్గం మొత్తం వ్యవస్థను భ్రష్టు పట్టించిందనే అభిప్రాయం ఆర్ఎస్ ఎస్ లో ఉండబట్టే ఇటీవల మోహన్ భగవత్ అలా మాట్లాడారు, అని అంటున్నారు.

### 75 నిండగానే మోడీ అవుట్!

ప్రధాని మోడీ కి 75 ఏండ్ల వయస్సు నిండగానే ఆయనను పదవి నుంచి తప్పించడం ఖాయం అంటున్నారు. ఈ విషయంలో ఆర్ఎస్ఎస్ చాలా సీరియస్ గా ఉన్నట్లు అంటున్నారు. అయితే మోడీ తర్వాత అమిత్ షా నా లేక యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, లేదా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అని కూడ పేర్లు వినిపిస్తున్నాయి!మొత్తానికి పీఎం మోడీ పట్ల బీజేపీ మాతృ సంస్థ అయిన ఆర్ఎస్ ఎస్ త్వరలో తన కామండ్ ద్వారా బీజేపీ లో చేర్పులు, మార్పులు చేసే పరిస్థితి కనిపిస్తున్నది. పీఎం మోడీ, ఆయన అనుచర వర్గం విషయాన్ని, ఎలా తీసుకుంటుందో వేచి చూడాల్సిందే!

# వృద్ధుల రక్షణకు చట్టాలే సాధనం



మానవ సమాజంలో అనుభవం ' జ్ఞానం ' వారసత్వ సంపదను' సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించే సమూహమే వృద్ధులు . మన దేశములో 60 యేళ్ల పైబడిన వారిని వృద్ధులు/ సీనియర్ సిటిజన్స్ అంటారు. మానవ జీవితంలో వృద్ధాప్యం అనివార్యమైన తప్పించుకోలేని దశ .ఈ వాస్తవాన్ని విస్మరించి అనేక కుటుంబాలు సమాజం వృద్ధులను భారంగా భావిస్తూ అనేక రకాలుగా వేధిస్తున్నారు. వృద్ధులపై వేధింపులు ప్రపంచ వ్యాప్త సమస్య .అభివృద్ధి చెందిన 'అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వృద్ధుల అనాదరణ 'వేధింపులు వారిపై జరుగుతున్న పలురకాల హింస జటిల సామాజిక సమస్యగా పరిణమించిందని సామాజిక వేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తన66/127 తీర్మానంద్వారా జూన్15 ను వృద్ధులపై జరిగే వేధింపులు ఖండిస్తూ సభ్య దేశా లప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం సంరక్షణ కొరకు సమగ్రమైన చట్టాల అమలు చేయాలని సూచించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దుర్వినియోగం నిర్లక్ష్యం పై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించింది. వృద్ధుల పై వేధింపులు ప్రతి , సమాజంలో సామాజిక లక్షణ మైంది.దానిని గుర్తించక పోవటం విచారకరం. వృద్ధులు కుటుంబ సభ్యుల పరువు పోతుందనే భావంతో తమపై జరిగిన వేదింపులు బయటకు చెప్పలేక పోతున్నారు.

పెద్దల దుర్వినియోగం వివిధ రూపాల్లో వుంది . వృద్ధులను ప్రస్తుత సమాజం అనుత్పాధక వర్గంగా' ఆర్థిక భారంగా భావిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు.సామాజిక' ఆర్థిక' ఆరోగ్య 'నిర్లక్ష్యం వృద్ధులకు శాపంగా పరిణమించింది.ప్రపంచ వ్యాప్తంగా ఈ మానవ సమాజం పండుటాకులను పలు రకాలుగా వేధిస్తుంది. వృద్ధులకు' ఆహారం 'ఔషధాలు' భద్రత లేక పోవడం ఉమ్మడి కుటుంబాలు విచ్చిన్నం కావడం వల్ల వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. కొండంత భలగం ఉన్న వృద్ధులను ఆదుకొనే వారు కరువైనారు. పౌష్టికాహారం, పరిశుభ్రత, సహాయం సకాలంలో వైద్య ఆరోగ్య చికిత్స లాంటి ప్రాథమిక అవసరాలు వారికి అందుబాటులో లేక పోవడం. వృద్ధులను బెదిరించడం అరవటం, తిట్టడం కొట్టడం మొన్నగు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న ఆర్థిక' ఆరోగ్య సామాజిక 'సాంస్కృతిక సమస్యలను గుర్తించడం వృద్ధుల మీద జరుగుతున్న హింస నివారణ మీద చర్చలు సమావేశాలు నిర్వహించి వృద్ధుల సంక్షేమం పునరావాసం హక్కుల రక్షణకు ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలి.

ప్రభుత్వంవృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి ప్రభుత్వాలు బడ్జెట్ కెటాయింపులో 'సంపద పంపిణీలో వృద్ధుల అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఉచిత వైద్య సేవలు 'రైల్వే' బస్సు' రావాణా సౌకర్యం కల్పించాలి . ఉచితంగా ప్రముఖ దేవాలయాలు పర్యాటక కేంద్రాల సందర్శనకు ఉచిత రవాణా ఉచిత వసతి ప్రభుత్వం కల్పించాలి. ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక పెద్దల దుర్వినియోగాన్ని మానవ హక్కుల సమస్యగా పెర్కోవడం గమనార్హం.

ప్రపంచములో వృద్ధుల సంఖ్య భారత దేశములో13.8 కోట్ల వృద్ధులు వున్నారు.2030 నాటికి ప్రపంచ వృద్ధుల జనాభా 1.4 బిలియన్స్ కు చేరుతుందని అంచనా వేయబడింది . జనాభాలో 4 నుండి 6 శాతం వృద్ధులు ఏదో ఒక రకమైన దుర్వినియోగానికి గురి అవుతున్నారని పలు సామాజిక ఆర్థిక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి జనాభా లెక్కల ప్రకారం భారత దేశంలో వృద్ధుల జనాభా 1951 బి 1991 సం" రాల మధ్య 20 మిలియన్లు ఉండగా 1991- 2001 సం" రాల మధ్య 57 మిలియన్లకు పెరిగింది. 2050 నాటికి వృద్ధుల సంఖ్య దాదాపు 324 మిలియన్ల కు పెరుగుతుందని అంచనా ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో వృద్ధులు వున్న దేశంగా భారత దేశం" వృద్ధాప్య దేశం" అనే గుర్తింపు పొందింది. 2001 గణాంకాల ప్రకారం 75 శాతం మంది వృద్ధులు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు వృద్ధుల్లో 48.2 శాతం మహిళలు వీరిలో55 శాతం మంది వితంతువులు మొత్తం 73 శాతం మంది వృద్ధులు నిరక్షరాస్యులు శారీరక శ్రమపై ఆధారపడిన వారు.రెక్కాడితే డొక్కాడని స్థితిలో జీవితాలను సాగదీస్తున్నారు. మూడింట ఒక వంతు మంది దారిద్ర్య రేఖ కింద జీవిస్తున్నారని నివేదికలో తేలింది. 66 శాతం మంది వృద్ధులు తగిన ఆహారం దుస్తులు నివాసం లేకుండా దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపు తున్నారు. 90 శాతం మంది ప్రైవేట్ అసంఘటిత రంగానికి చెందిన వారు సాధారణ ఆదాయ వనరులు లేవు.కనీస అవసరాలు తీర్చుకోలేని దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపు తున్నారు. వైద్య ఆరోగ్య సౌకర్యాలు పెరిగిన సగటు జీవితాలం భారత దేశములో 60 యెళ్ల వయసుపైబడిన వృద్ధుల సంఖ్య దాదాపు 17 కోట్లు వీరిలో 71 శాతం గ్రామాల్లో 29 శాతం. పట్టణాలలో నగరాలలో నివసిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు మన దేశంలో ప్రజల సగటు జీవిత కాలం 32 సంవత్సరాలు దేశంలో ఆధునిక వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఆదునిక చికిత్స విధానాలు అందుబాటులోకి వచ్చాయి. పౌష్ఠికాహారం ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. జీవన ప్రమాణాలు మెరుగుపడటం వల్ల నేడు ప్రజల సగటు జీవిత కాలం 70 ఏళ్ళకు పెరిగింది.

దేశంలో వృద్ధులు సమస్యలు

వృద్ధులు అనేక ఆరోగ్య 'ఆర్థిక మానసిక 'సామాజిక సమస్యలను ఎదుర్కుంటున్నారు. దేశంలో వృద్ధులు దంద్వ వైద్య సమస్యలతో బాధపడుతున్నారు అనగా సంక్రమించే నాన్ కామ్యునికేబుల్ వ్యాధులతో బాధ పడుతున్నారు . 70 శాతం కంటి చూపు సమస్య16 శాతం వినికిడి సమస్య46 శాతం గుండె జబ్బులు21 శాతం మధుమేహం 12 శాతం నిద్రలేమి ఒత్తిడి మానసిక సమస్యలతో బాధపడుతున్నారు.

రోగ నిరోధక శక్తి క్షీణత వయసు సంభంధిత శారీరక మార్పులు అంటువ్యాధులు క్షయ లాంటి వ్యాధులను వృద్ధులు ఎదుర్కుంటున్నారు . శ్వాస కోశ రుగ్మతల వల్ల 10 శాతం మరణాలకు కారణమవుతున్నాయి.81 శాతం వృద్ధులు ఆధునిక సమాజములో పెరుగుతున్న ఒత్తిడి మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.77 శాతం మంది అత్తగారు కోడళ్ళ మధ్య విబేధాలు ఉన్నట్లు సర్వేల్లో తేలింది.

పారిశ్రామికీకరణ 'పట్టణీకరణ ప్రపంచీకరణ' కార్పొరేటీకరణ సాంకేతిక అభివృధి ఆధునిక చదువులు యువత సంఖ్య అధికంగా ఉండడం. విదేశీ చదువు విదేశీ కొలువు పై మోజు .ఉమ్మడి కుటుంబాలు విచ్చిన్నం కావడం వల్ల దేశ జనాభాలో 12 శాతం ఉన్న వృద్ధుల్లో మహిళలు పురుషులు వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్నారు. వృద్ధులు కుటుంబ సభ్యుల నిరాదరణ కుటుంబ సభ్యుల నిరాదరణ వేదింపులు నిర్లక్ష్యం వృద్ధులకు నిత్యకృత్యం కావటం సామాజిక లక్షణంగా దాపురించింది.

రాజ్యాంగ హక్కులు చట్టాలు అవగాహన వృద్ధుల సంరక్షణ కొరకు చట్టాలు పలు పథకాలు రాజ్యాంగ పరమైన హక్కులు ఉన్నాయి. రాజ్యాంగంలోని 41 ' 46 ప్రకరణలు వృద్ధుల సౌకర్యం గురించి తెలియచేస్తున్నాయి. భారతీయ హిందూ వివాహ చట్టం1956 లోని 20 వ సెక్షన్ వృద్ధుల తల్లి తండ్రుల సంరక్షణ బాధ్యత గురించి చెబుతుంది. సిపిసి లోని 125 వ సెక్షన్ తల్లి తండ్రులు తమ సంతానం నుండి జీవనభృతి కోరవచ్చు. వృద్ధులు తల్లి తండ్రుల నిర్వహణ సంక్షేమ చట్టం2007 ప్రకారం వారసులు తమ సంతానం వృద్ధుల కనీస అవసరాలు తీర్చాలి సంరక్షించాలి.

వేధింపులకు గురైనవృద్ధులు తరచుగా నేరస్థులను రక్షించమని వేడుకుంటారు. క్షమా గుణం వృద్ధుల్లో వుండటం వల్ల వారి పై జరిగే వేదింపులు హింస సమాజానికి తెలియడంలేదు. వృద్ధుల దుర్వినియోగం వృద్ధులపై వేదింపులు జరిగినపుడు పోలీసులకు లేదా స్థానిక దుర్వినియోగ నిరోధక సంస్థకు నివేదించాలి. వృద్ధుల వేదింపులు నివారణకుకావలసిన సమాచారాన్ని అందించే.నేషనల్ సెంటర్ ఆన్ లా అండ్ ఎల్డర్స్ రైట్స్ సవ్వీ సేవింగ్ సీనియర్స్ లాంటి పోర్టర్లు అందుబాటులో ఉన్నాయి. వృద్ధుల వేదింపులకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని మీడియా సోషల్ మీడియా ప్రచారం చెయ్యాలి.

### స్వచ్ఛంద సంస్థలు కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

వివిధ స్వచ్ఛంద' సామాజిక సేవా సంస్థలు' పౌరసమాజం వృద్ధుల వేదింపులను అరికట్టడానికి కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. చట్టాలపై అవగాహన ఉచిత న్యాయ సహాయం(ఫ్రీ లీగల్ ఎయిడ్) ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ న్యాయ శాఖ సంయుక్తంగా కుటుంబ సభ్యులకు వృద్ధుల ఆరోగ్యం సంరక్షణ చట్టాల మీద అవగాహన సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.ప్రభుత్వం వృద్ధులకు న్యాయ పరమైన ఇబ్బందులు పరిష్కరించడానికి లోక అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించాలి. వృద్ధులు తాము సంపాదించిన ఆస్తిలో50 శాతం వారి పేరు మీద రిజిస్టర్ చెయ్యాలి ఆస్తి మీద హక్కులు కల్పించాలి. ఆస్తిని అమ్ముకునే హక్కు అనుభవించే హక్కు కల్పించాలి. ప్రస్తుతం ఉన్న చట్టాలను కఠినంగా అమలు చెయ్యాలి. వృద్ధుల సంక్షేమం కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. తల్లి తండ్రులను పోషించని ప్రభుత్వ ఉద్యోగుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. వృద్ధుల సంపాదన ఆస్తిని వారసత్వంగా పొందే కుటుంబ సభ్యులు వృద్ధుల సంరక్షణ వారి భద్రత బాగోగులు మీద శ్రద్ధ పెట్టాలి. కుటుంబ సభ్యులు వృద్ధుల సంరక్షణ సంక్షేమ చట్టాల మీద అవగాహన పెంచుకోవాలి.

మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి ప్రభుత్వం నూతన విద్యావిధానంలో బాగంగా పాఠశాల' కలాశాల స్థాయిలో "వృద్ధుల సంరక్షణ "మానవీయ విలువలు" సామాజిక విలువలు 'ఆధ్యాత్మికత తత్వ శాస్త్రాన్ని. పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న వృద్ధాప్య పింఛన్లు గుర్తింపు ఎంపికలో జరుగుతున్న లోటు పాట్లు సవరించాలి. సాంఘిక భద్రత 'ఉచిత ఆరోగ్య సౌకర్యాలలో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలను ప్రభుత్వం అరికట్టాలి. వృద్ధులకు సామాజిక భద్రత ఆరోగ్యం పునరావాసం వినోద సౌకర్యాలు కలిపించాలి.గ్రామీణ వయోవృదుల ఆరోగ్య సంరక్షణ గా పిలువ బడే ఐసీఎంఆర్ ప్రాజెక్ట్ ను అందుబాటులో వుంచాలి. సమతుల్య ఆహారం 'శారీరక వ్యాయామం అవగాహన యోగ 'మెడిటేషన్ కార్యక్రమాలలో వృద్ధులు భాగస్వాములు కావాలి. ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాలు ఎన్'ఎస్'ఎస్ ఎన్.సిసి విద్యార్థి సంఘాలు వివిధ కళా రూపాల ద్వారా ప్రచారం చెయ్యాలి. ఎలక్ట్రానిక్ మీడియా ' సినిమా' టి వి పత్రిక ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చెయ్యాలి. వృద్ధుల సంక్షేమం కోసం 2019 లో తల్లి తండ్రుల సంరక్షణ సవరణ చట్టం బిల్లు ప్రభుత్వం తీసుకు వచ్చింది దానిని పార్లమెంట్ ఆమోదించాలి. వృద్ధుల సంక్షేమం ప్రజాప్రతినిధులు ప్రతి అసెంబ్లీ ' ప్రతి పార్లమెంట్ పరిధిలో సీనియర్ సిటిజన్స్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రతి 3 నెలలకు ఒక సారి ప్రభుత్వ సంబంధిత అధికారులతో సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రవేశపెట్టిన చట్టాల అమలు సంరక్షణ 'సంక్షేమ పథకాల అమలును ఆయా నియోజక వర్గం శాసన సభ్యులు పార్లమెంట్ సభ్యులు సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.

వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు సమాజం గౌరవభావంతో ప్రేమానురాగాలు ఆత్మీయతతో మెలిగే వాతావరణం కలిపించాలి. వృద్ధులు వద్దు ఆస్తులు ముద్దు అనే మానసిక వైఖరి మారాలి.

"వృద్ధులు వద్దు ఆస్తులు ముద్దు "అనే సామాజిక మానసిక వైఖరిలో సమగ్రమైన మార్పులు రావాలి. వృద్ధుల సేవలో తరించే నూతన మానవీయ సంస్కృతి మొగ్గ తొడగాలి.ప్రభుత్వ సేవల్లో వృద్ధులకు ప్రాధాన్యత ఇవ్వాలి. బ్యాంకులు పోస్టాఫీసు రైల్వే టికెట్స్ బుకింగ్ లో వృద్ధులకు ప్రాధాన్యత ఇవ్వాలి.ప్రభుత్వ' ప్రైవేట్ రంగం కార్యాలయాలలో వృద్ధులకు సేవలు అందించడంలో ప్రిఫరెన్స్ ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగులుగా పదవీ విరమణ పొందిన వృద్ధుల సేవలు సలహాలు సూచనలు ప్రభుత్వం తీసుకోవాలి. వృద్ధుల సంరక్షణ పట్ల అవగాహన సమాజం సమిష్టి బాధ్యత అని గుర్తించాలి. ప్రతి వ్యక్తి వృద్ధుల సంక్షేమం సామాజిక బాధ్యత గా గుర్తించాలి.కుటుంభం' సమాజం 'పౌర సమాజం 'స్వచ్ఛంధ సంస్థలు సామాజిక సేవా సంస్థలు వృద్ధులకు బాసటగా నిలవాలి.వృద్ధుల జీవన ఎ

వృద్ధులు సంఘటిత శక్తి గా ఎదుగాలి. వృద్ధులు సంఘంగా ఏర్పడి సంఘటిత. శక్తిగా ఎదిగి ఐక్యతతో తమ హక్కుల రక్షణ కొరకు కృషిచేయాలి. ప్రభుత్వం వృద్ధుల కోసం అధునాతన వృధాశ్రమాలను అన్ని సౌకర్యాలతో ఉచితంగా వృద్ధులకు అందుబాటులోకి తేవాలి. కేంద్ర 'రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు వృద్ధుల అనుభవం నైపుణ్యాలను మానవ వనరుల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి వ్యూహాల కార్యాచరణకు పూను కోవాలి .ప్రతి ఒక్కరు మలి సంధ్యలో ఆనందంగా ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉత్సాహంగా జీవనం సాగేందుకు తగిన పరిస్థితుల్ని దేశంలో కల్పించడం సామాజిక అవసరం.

(జూన్ 15 ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ అవగాహనా దినోత్సవం సందర్భంగా



**నేదునూరి కనకయ్య,**
**అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం**

# చిరునవ్వులు చిందించు..!

చిరుదీపం వెలిగించు...!
ఓ మిత్రమా..!
నా ప్రియ నేస్తమా..!
వినుమా..! ఇదిగో
నీ కోసం నా చిరుసందేశం..!
ఓ మిత్రమా..! నేడు
నీవు వెలిగించే...చిరుదీపం...
రేపు నీకు కొండంత వెలుగు
నివ్వకపోవచ్చు కానీ...
నీ చుట్టూ కమ్ముకున్న
చిమ్మ చీకటిని చీల్చగలదు
నీకు దారి చూపగలదు...
నిన్ను గమ్యం చేర్చలేదు...
ఓ మిత్రమా..! నేడు
నీవు నవ్వే...చిన్న చిరునవ్వు...
నీ ముఖంలో వేయి వెన్నెలలను
నింపక పోవచ్చు కానీ...
నీ ముఖానికి గోరంత
కాంతిని...
నీ మనసుకు కొండంత
శాంతిని...
నీవు ఊహించనంత
ప్రశాంతతను..
రేపు నీకు ప్రసాదించగలదు...

ఓ మిత్రమా..! నేడు
నీలో చిగురించిన
"చిరు సాహసంతో "...
నీవు కొండలను
పిండి చేయలేకపోవచ్చు
కానీ...అది నీలోని పిరికితనాన్ని
పాతాళానికి విసిరి వేయవచ్చు
నిన్ను ధైర్యంతో ముందుకు సాగేలా...
విజయ శిఖరాలను చేరుకునేలా...
నీలో నిప్పులు చెరిగే
నీవె నివ్వెర పోయేలా...
అనంత స్ఫూర్తిని...
సూర్యకిరణాలంత శక్తిని...
రేపు నీలో నింపగలదు
ఇది సత్యం ఇది సత్యం ఇది నగ్నసత్యం...
అందుకే ఓ మిత్రమా..!
ఒక చిరుదీపం...
ఒక చిరునవ్వు...
ఒక చిరుసాహసం...ఐతే
నీ సొంతం...
ఇక విజయలక్ష్మి నీ వెంటే
జీవితాంతం...



**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**

# బీఆర్ఎస్ జాడేది?

ఆరు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలో ఏకంగా మూడో స్థానానికి దిగజారిపోయింది.చాలా చోట్ల జాతీయ పార్టీలైన కాంగ్రెస్ బిజెపిలో నువ్వా నేనా అన్నట్లు పోటీ పడితే బీఆర్ఎస్ పార్టీ మాత్రం ఒకటి రెండు చోట్ల తప్ప ఎక్కడా గట్టి పోటీ ఇవ్వలేని దుస్థితికి వచ్చింది.తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన పార్టీగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన బీఆర్ఎస్ పార్టీ తప్పు మీద తప్పు చేసి అతి తక్కువ సమయంలోనే ఈ దారుణస్థితి కొనితెచ్చుకుందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి ముఖ్యంగా ఆరు ప్రధాన కారణాలు టిఆర్ఎస్ పతనానికి దారితీసాయి. కేవలం వెలమ సామజికవర్గం మాత్రమే అండగా ఉన్నప్పటికీ వారికి ఎక్కువ ఓటు శాతం లేదు.ఇప్పటిదాకా టిఆర్ఎస్ పార్టీ స్వింగ్ ఓట్లపై ఆధారపడి మాత్రమే గెలుస్తూ వచ్చింది. అంటే ఉద్యమ ఊపు మీదనే పార్టీని నెట్టుకుంటూ వచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా ఐదు సామాజిక వర్గాలు ఉన్నాయి. బీసీ,ఎస్టి,ఎస్సి మైనారిటీ, అగ్రవర్ణాలు. వీటిలో ఏ ఒక్కటి కూడా గంప గుత్తగా బీఆర్ఎస్ పార్టీ వైపు లేవు.పైగా ఒక్కో సామాజిక వర్గం ఒక్కో కారణంతో బీఆర్ఎస్ పార్టీకి దూరమవుతూ వచ్చింది. తెలంగాణ నుండి తెలుగుదేశం పార్టీ నిష్క్రమించిన తర్వాత బీసీలకు నాయకత్వం వహించే అద్భుత అవకాశం బీఆర్ఎస్ పార్టీ కి వచ్చింది.కానీ తెలంగాణలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను ఓన్ చేసుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ ఏ ప్రయత్నం చేయలేదు. బీసీ నాయకులను సైతం ఏనాడూ అస్సెట్ గా భావించకపోవడం పెద్ద తప్పిదమే. ఈటెల వ్యవహారం ప్రతికూలంగా మారింది. ఇక మైనారిటీల విషయంలో కూడా ఇదే నిర్లక్ష్యం జరిగిందని భావన ఉంది.పార్టీలో మైనార్టీలు నాయకత్వం పెంపొందించకపోవడం...కేవలం ఎంఐఎం నాయకులనే ఎక్కువగా నమ్ముకోవడం... చివరికి వారు కూడా చేయి ఇచ్చి కాంగ్రెస్ పంచన చేరడం బీఆర్ఎస్ కు భారీ నష్టం చేసింది. మిగతా రాజకీయ పార్టీలకు బీఆర్ఎస్ పార్టీకి ఉన్న స్పష్టమైన తేడానే తెలంగాణ స్ఫూర్తి... కానీ బీఆర్ఎస్ పార్టీ క్రమంగా తెలంగాణ సెంటిమెంటును తనంతట తానే వదులుకుంది. తెలంగాణ కోసం ఉద్యమించిన వారిని పక్కన పెట్టి తెలంగాణను వ్యతిరేకించిన వారిని దగ్గరకు తీసుకుంది. సగం కన్నా ఎక్కువ జిల్లాలో ఉద్యమంతో సంబంధం లేని వారే మంత్రులుగా చలామణి అయ్యారు. పార్టీలో ప్రభుత్వంలో కుటుంబ సభ్యులకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించడం పార్టీకి తీవ్ర నష్టం చేసింది.బీఆర్ఎస్ పార్టీకి కుటుంబ పార్టీ అని ముద్ర పడింది. దాన్ని చెరిపేసుకోవడానికి కేసీఆర్ ఎలాంటి ప్రయత్నం చేయకపోగా ఇంకా ఎక్కువ పదవులు కుటుంబ సభ్యులకే కట్టబెట్టారు. అవినీతి ఆరోపణలు కూడా తీవ్ర నష్టం చేశాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని ప్రధాని నుండి ప్రతి ఒక్కరూ ఆరోపించడం, ఎన్నికల ముందు మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం తీవ్ర ప్రభావం చూపించాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కెసిఆర్ కూతురు కవిత ఇరుక్కోవడం కూడా బాగా దెబ్బతీసింది.

**- విజయ్, బయ్యారం**

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి




## కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూన్ 10 (జనం సాక్షి)**

విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని రాజేంద్రనగర్ నియోజక వర్గ కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరంలో విడుదలైన పదవ తరగతి ఉత్తీర్ణతలో పాఠశాలలో విద్యార్థులు కార్పొరేట్ బడులకు దీటుగా రాణిస్తూ..ఫలితాల్లో సత్తా చాటారని దీనికి ముఖ్య కారణం ప్రధాన ఉపాధ్యాయులు మాణిక్యం, రఘుపతిలు గత 6 సంవత్సరాల నుంచి ఈ పాఠశాలకు విశేష కృషితో పాటు విద్యార్థులను సమర్థులుగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజక వర్గ పరిధిలోని 3 మండలాల్లో గణేష్ నగర్ ప్రభుత్వ పాఠశాల 90 శాతం ఉత్తీర్ణత సాధించి అగ్ర స్థానంలో నిలవడం వీరి చలువేనని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఆడికె జనార్ధన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సానెం శ్రీనివాస్ గౌడ్, టి. చిన్న, ఎన్ను కృష్ణ రెడ్డి, పాండు యాదవ్, ఎల్ వి రెడ్డి, మధు, రవి, అమర్, ప్రభుదాస్, రామ రావు, శేఖర్ పాల్గొన్నారు.

# మూతపడిన హుస్సేన్పూర్ పాఠశాల

## పట్టించుకోని ఎంఈఓ

**శంకర్పల్లి జూన్ 14(జనం సాక్షి)**

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన హుస్సేన్ పూర్‌లో గత రెండేళ్లుగా పాఠశాల కొనసాగుతుంది. మాసానిగూడ ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై హుస్సేన్ పూర్‌లో నియమించారు. గత విద్యా సంవత్సరం ఏప్రిల్ వరకు ఇక్కడ పని చేసిన ఉపాధ్యాయుడు ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైన అనంతరం జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలకు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం పని చేసిన ఉపాధ్యాయుడు ఈ విద్యా సంవత్సరం ఎందుకు రావడం లేదో అర్థం కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయుడు రాక పాఠశాల మూతపడటంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కొనసాగు తున్నప్పటికీ హుస్సేన్పూర్ పాఠశాలకు ఉపాధ్యాయుడు రావడంలేదని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. శంకర్పల్లి ఎంఈఓ సయ్యద్ అక్బర్ కు ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని మండల కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్ ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు మూతపడిన పాఠశాలలన్నింటినీ తెరిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆదేశించగా ముఖ్యమంత్రి ఆదేశాలను సైతం శంకర్పల్లి ఎంఈఓ సయ్యద్ అక్బర్ బేకతరు చేస్తూ పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయుని కూడా రాకుండా చేయడంతో పాఠశాల మూత పడిందని దీంతో పాఠశాలకు వెళ్లాల్సిన విద్యార్థులు అయోమయానికి గురైతున్నారని



ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారికి ఫోన్ చేసినా కూడా ఆయన స్పందించడం లేదని మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారి గ్రామీణ ప్రాంతాల ప్రభుత్వ పాఠశాలల గురించి పట్టించుకోకపోవడంతో విద్యార్థుల జీవితాలు నాశనమవుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపించారు.



# అభివృద్ధిలో భాగస్వాములై పనిచేయాలి

## ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**

నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములై పనిచేయాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట రహదారులు భవనాల శాఖ ఈఈగా బదిలీపై వచ్చిన శ్రవణ్ ప్రకాష్ నారాయణపేట ఎమ్మెల్యేను మర్యాదపూర్వకముగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట నియోజకవర్గం లో ఇంకా అభివృద్ధి పనుల గురించి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు.

# వైద్యం..వ్యాపారం..!

- **ఆసుపత్రిలోనే ఐదు నెలల గర్భిణి స్త్రీలకు శ్రీమంతలు**
- **ఇదే ఆసుపత్రిలో వైద్యం వికటించి మృతి చెందిన రోగులు**
- **న్యాయం చేయాలని ఆసుపత్రి ముందు బాధితుల ఆందోళన**

**షాద్ నగర్ జూన్ 14 (జనం సాక్షి)**

సీత సిమాంతం రంగరంగా వైభవములే ప్రేమా ఆనందం నింగి నేలా సంబరమూలే ఇది ఓ సినిమాలో పాట మాత్రమే కానీ ఓ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం మాత్రం వ్యాపారం కోసమా లేక ప్రేమ అభిమానం కోసమా తెలియదు. కాని ఇదే రీతిలో ఏకంగా ఆసుపత్రిలోనే ఐదు నెలల గర్భిణి స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఒక్కో ఆసుపత్రి ఒక్కో రంకంగా వ్యాపార ప్రకటనలు ఇస్తుంటారు కొందరైతే ఏకంగా ఆర్ఎంపిలతో కుమ్మక్కై ఆసుపత్రులకు రోగులను సర్జరీల కోసం పంపిస్తే కమిషన్ ఇస్తుంటారు. కానీ ఈ ఆసుపత్రిలో ఏకంగా ప్రతి నెల 15 వ తేదీన ఐదు నెలలు నిండినా గర్భిణి స్త్రీలకు శ్రీమంతాం కార్యక్రమాలు నిర్వహించడంపై కొందరు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇదే ఆసుపత్రిలో ఇప్పటి వరకు వైద్యం వికటించి ఎంతో మంది మృతి చెందగా తమ కుటుంబాలకు న్యాయం చేయాలని మృతి చెందిన కుటుం సభ్యులు ఏబివి ఆసుపత్రి ముందు ఆందోళన కార్యక్రమాలు సైతం చేశారు. వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకువస్తే పరీక్షల పేరిట వైద్యం పేరిట మందుల పేరిట లక్షల రూపాయలు వసూలు చేశారని గతం నుంచి ఈ ఆసుపత్రిపై బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇక ఇప్పటి వరకు వైద్యం వ్యాపారం కోసం రాష్ట్రంలో కానీ దేశంలో కానీ గర్భిణి స్త్రీలకు శ్రీమంతం చేసినా ఏ ఆసుపత్రి లేదని కొందరు వైద్యులు మాట్లాడుకుంటున్న పరిస్థితి మొదలైంది.




# మూడో రోజు ఫిట్ నెస్ లేని 34 విద్యాసంస్థల బస్సులపై కేసు నమోదు

**రాజేంద్రనగర్, జూన్ 14(జనం సాక్షి)**

విద్యా సంస్థల బస్సులపై మూడవ రోజు ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు.ఫిట్ నెస్ లేని, పన్నులు చెల్లించని 34 బస్సులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ మామిండ్ల ఛంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. శుక్రవారం 4 బృందాలు గా ఏర్పడి రంగారెడ్డి జిల్లా వ్యాప్తం గా రవాణా శాఖ అధికారులు తనిఖీ లు చేపట్టారు. ఈ సందర్భంగా డిటిసి చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ ఫిట్ నెస్ లేని,15 సంవత్సరాలు దాటిన విద్యాసంస్థల బస్సులు ఎట్టి పరిస్థితులలో రోడ్ల పైకి తిప్పరాదని తెలిపారు. అనుభవం గల, 60 సంవత్సరాలు మించని డ్రైవర్లను నియమించుకోవాలని సూచించారు. ఈ తనిఖీ లు కొనసాగుతాయని, ప్రతీ విద్యా సంస్థ బస్సు తప్పనిసరిగా సంబంధిత రవాణా శాఖ కార్యాలయంలో ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందాలని తెలిపారు.ఈ దాడులలో రంగారెడ్డి, మేడ్చల్, ఉప్పల్ రవాణా శాఖ అధికారులు కిరణ్ రెడ్డి, కృష్ణ వేణి, సునీత, నవీన్, ఉపాసిని, ప్రతాప్ రాజా, త్రివేణి, శ్రీనివాస్, అనూష తదితరులు పాల్గొన్నారు.




# మరణించిన పోలీస్ సిబ్బంది పిల్లలకు స్కాలర్షిప్‌లను అందజేసిన ఎడిజిపి

**హైదరాబాద్ జూన్ 14 (జనం సాక్షి)**

మరణించిన పోలీస్ సిబ్బంది పిల్లలకు అడిషనల్ డిజిపి అభిలాష్ బిస్త్ డిజిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శుక్రవారం నాడు స్కాలర్షిప్లను అందజేశారు. హెచ్డిఎఫ్సి బ్యాంకు "పరివర్తన్ "స్కాలర్షిప్ల పేరుతో చనిపోయిన పోలీస్ సిబ్బంది పిల్లలకు స్కాలర్షిప్లను అందజేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా 151 మందికి పరివర్తన్ స్కాలర్షిప్స్ అందజేస్తున్న హెచ్డిఎఫ్సి బ్యాంక్ ఈ విద్యా సంవత్సరంలో 58 మందికి స్కాలర్షిప్లను అందజేసింది. ఈ మేరకు 14.87 లక్షల రూపాయల చెక్కులను తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీ (టిఎస్ పి ఎ) డైరెక్టర్, ఇంచార్జ్ వెల్ఫేర్ అడిషనల్ డిజిపి అభిలాష్ బిస్త్ పంపిణీ చేశారు. చనిపోయిన పోలీస్ సిబ్బంది కుటుంబాలలోని విద్యార్థులు ఎల్కేజీ నుండి పిజి వరకు చదువుతున్నవారికి హెచ్డిఎఫ్సి పరివర్తన స్కాలర్షిప్ అందిస్తుంది. అదేవిధంగా, బ్యాంకులో అకౌంట్ కలిగి ఉన్న హెూంగార్డులు ప్రమాదవశాత్తు ఇప్పటివరకు మరణించిన 11 మందికి 3.75 కోట్ల రూపాయలను, ఎకౌంటు కలిగిన చనిపోయిన 16 మంది పోలీసు సిబ్బందికి 4.44 కోట్ల రూపాయలను గతంలో పంపిణీ చేసినట్లు హెచ్డిఎఫ్సి బ్యాంకు అధికారులు తెలియజేశారు. హెచ్డిఎఫ్సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ విశాల్ భాటియా, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ రావు, వెల్ఫేర్ లైజన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యూసుఫ్ గూడలోని శ్రీ చైతన్య స్కూల్‌ను రద్దు చేయాలి

- **ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలి**
- **ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి డిమాండ్**

హైదరాబాద్ జూన్ 14 (జనం సాక్షి)




జీవో నెం.1ను ఉల్లంగిస్తూ పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్, స్టేషనరీను పాఠశాలలో విక్రయిస్తున్న యూసుఫ్ గూడలోని శ్రీ చైతన్య స్కూల్ సంబంధించిన రెండు బ్రాంచ్లపై చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ నిబంధనలను భేఖాతరు చేస్తున్న సదరు పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐవైఎఫ్)హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య స్కూల్ వద్ద పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ విక్రయాలను, వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ పోరాటంతో శ్రీ చైతన్య స్కూల్ పుస్తకాలు,యూనిఫామ్ లు విక్రయిస్తున్న రెండు బ్రాంచ్ల గదులను హైదరాబాద్ జిల్లా డిప్యూటీ విద్యాశాకాధికారి శామ్యూల్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతా రాథోడ్ సీజ్ చేశారు. ఈ సందర్బంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్ లు సంయుక్తంగా మాట్లాడుతూ జీవో నెం.1లో స్పష్టంగా విద్యాశాఖ అనేక నియమ నిబంధనలను పొందుపరిచిందని, ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ జిల్లా విద్యాశాకాధికారి ప్రొసీడింగ్స్ జారీ చేసిన బాహాటంగా విక్రయాలు చేస్తున్నారు. ప్రధానంగా ఫీజులు, పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టై, బెల్ట్ వంటి అంశాలను నిశితంగా పొందుపరిచారని అన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఆయా పాఠశాలలకు సంబంధించిన పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను, ఇతర వస్తువులను పాఠశాల ఆవరణలో విక్రయాలు చేయరాదని స్పష్టంగా అదేశాలున్నాయన్నారు. కానీ ఆ ఆదేశాలను భేఖాతరు చేస్తూ గౌతమ్ మోడల్ స్కూల్ నిర్లక్ష్యంగా గ్రౌండ్ ఫ్లోర్ తరగతి గదిలో పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నదని ఆరోపించారు. నిబంధనలను ఉల్లంగిస్తున్న విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడు మాజీద్ అలీ ఖాన్, కళ్యాణ్, విజయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్ల ఏర్పాటు


- **పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
- **మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి**

**తాండూరు జూన్ 14(జనం సాక్షి)**



ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం 15వ తేదీ శనివారం నుండి నిర్వహస్తున్నట్లు తెలిపారు. గతంలో దరఖాస్తులు చేసుకోలేని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అదేవిధంగా గతంలో చేసుకున్న దరఖాస్తుల్లో ఎమైనా ఇబ్బందులు ఉన్న వారు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఇందుకోసం కొత్త మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# హరితహారంలో మొక్కలు నాటేందుకు గుంతలు తీయాలి



## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి బ్యూరో జూన్14 (జనం సాక్షి)**

తతెలంగాణకు హరితహారం కార్యక్రమానికి సంబందించి జూన్ నెలాఖరులోగా ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) తీసే పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సీ లోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ హరితహారంలో భాగంగా జూన్ నెలాఖరుకు ప్లాంటేషన్ కోసం పిట్టింగ్ (గుంతలు) పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జులై నెల చివరి నాటికి ప్లాంటేషన్ పూర్తి కావాలని సూచించారు. కేంద్ర గ్రామీనాభివృద్ధి శాఖ నుంచి పరిశీలకులు రానున్న నేపథ్యంలో గుడ్ గవర్నన్స్ పారామీటర్స్ 7 రిజిస్టర్లు, జాబ్ కార్డు అప్డేషన్, వర్క్ సైట్ బోర్డ్స్ అన్ని సిద్ధం చేసి ఉంచుకోవాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఎంపీడీఓలు, ఏపీఓలు భౌతికంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో మండలానికి 150 చొప్పున ఫామ్ పాండ్స్ నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేసి, అనుమతులు తీస్కొని వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. ఇక ఫిష్ పాండ్స్ కు సంబందించి మండలానికి 10 చొప్పున నిర్మించేందుకు అంచనాలు పూర్తి చేసి, అనుమతులు తీస్కొని వెంటనే పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి సగటు వేజ్ రేట్ పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ ఇంటింటి యాప్ సర్వే ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వేగంగా పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగేంద్ర, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, ఎంపీడీఓలు, ఏపీఓ లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చెస్ క్రీడలో జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

చెస్ క్రీడలో జాతీయ స్థాయిలో సత్తా చాటాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం చెగువేరా 96వ జయంతిని పురస్కరించుకొని వి కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ చెస్ టోర్నమెంట్ విజేతలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బహుమతులను, ప్రశంసాపత్రాలను విజేతలకు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వి కేర్ ఫౌండేషన్ నిర్వాహకులు యం.ప్రవీణ్ కుమార్, యం. కిరణ్, గోపాలకృష్ణ, కుమార్, దినేష్, రామకృష్ణ, చెస్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# దర్గా అభివృద్ధికి నిధులివ్వండి

## కాడా అధికారి వెంకట్ రెడ్డికి వినతిపత్రం అందించిన ముస్లిం నాయకులు

**కోడంగల్ జూన్ 14 (జనం సాక్షి):**

కోడంగల్ పట్టణం శివారు లోని షేక్ సాహెబ్ పహడి దర్గా అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోడంగల్ డెవలప్ మెంట్ అథారిటీ అధికారి వెంకట్ రెడ్డికి కోడంగల్ ముస్లిం నాయకులు వినతిపత్రం పత్రం అందజేశారు. ఈసందర్భంగా కోడంగల్ మాజీ ఉపసర్పంచ్ ఎస్ ఎం గౌసన్ మాట్లాడుతూ, కోడంగల్ పట్టణ శివారులో ఉన్న షేక్ సాహెబ్ పహడి దర్గా పురాతన కాలం నుంచి పేరుగాంచినదన్నారు. ఈ దర్గాకు అనేక మంది పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారనీ, కోడంగల్ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్న తెలంగాణ ప్రభుత్వం దర్గా అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకుని నిధులు కేటాయించాలని కోరారు.

# పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

పెండింగ్ ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావుతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన కంటే ముందు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 1.38 లక్షల పెండింగ్ ధరణి దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మరోసారి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, తహసిల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారి, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులు క్షేత్రస్థాయి విచారణ చేపట్టి పరిష్కరించాలన్నారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, అధికంగా పెండింగ్ ఉన్న మండలాలకు అవసరమైన అదనపు సిబ్బందిని కేటాయించాలని ఆయన సూచించారు. ధరణి వెబ్ సైట్ సంబంధించి జిఎల్ ఎం, టిఎం 33 దరఖాస్తులలో డిజిటల్ సంతకాల ప్రక్రియ మార్పులు చేస్తున్నామని, కొన్ని సమస్యలు తహసిల్దార్ స్థాయిలో, మరికొన్ని సమస్యలు రెవెన్యూ డివిజన్ అధికారి, మరికొన్ని సమస్యలు కలెక్టర్ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ మాట్లాడుతూ జిల్లాలో అదనపు కలెక్టర్, ఆర్డిఓ, తహసిల్దార్ల స్థాయిలలో వివిధ దశలలో పెండింగ్‌లో ఉన్న ధరణి



దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి త్వరగా పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తూ మండల స్థాయిలో తహశీల్దార్‌లు పెండింగ్ దరఖాస్తులు పది రోజుల్లో పరిష్కరించేలా రోజు వారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు.

# యూసఫ్ గూడాలో ఆర్టీసీ బస్సు ఢీకొని విద్యార్థిని దుర్మరణం

**హైదరాబాద్ జూన్ 14 (జనం సాక్షి):**

యూసఫ్ గూడా లోని మాస్టర్స్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని యూసఫ్ గూడ చౌరస్తాలని మూల మలుపు వద్ద ప్రమాదవశాత్తు బస్సు చక్రాల కింద పడింది. మృతి చెందిన విద్యార్థిని మెహరీన్‌గా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికారమైన ఆర్టీసీ బస్సును పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణ అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ఊరిస్తున్న నూతన రేషన్ కార్డుల ప్రక్రియ..!

## దరఖాస్తుదారుల్లో చిగురిస్తున్న ఆశలు..?

**వనపర్తి టౌన్, జూన్14, (జనం సాక్షి):**
త్వరలో నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తామని పలువురు మంత్రులు పదే పదే ప్రకటిస్తుండడంతో దరఖాస్తు దారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈ మేరకు రాష్ట్ర కేబినెట్ సమావేశంలో విధి విధానాలు రూపొందించినట్లు' రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తాజాగా వెల్లడించడంతో ఆశావహుల ఎదురుచూపులకు తెరపడనుందని పలువురు భావిస్తున్నారు. అంతేగాక రేషన్‌కార్డు దారులకు త్వరలో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ చేపడుతున్నట్లు ప్రకటించడంతో పాత లబ్ధిదారుల్లోనూ సంతోషం వ్యక్తమవుతోంది. ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారంటీలకు రేషన్ కార్డులనే ప్రామాణికంగా తీసుకోవడంతో క్షేత్రస్థాయిలో నిరుపేదలకీ కార్డు లేని కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయనే వాదన వినిపిస్తుంది. ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందాలంటే ఆహారభద్రత కార్డు తప్పనిసరిగా ఉండాల్సిందే. సుదీర్ఘ కాలంగా నూతన కార్డుల జారీ లేకపోవడంతో ఎందరో అర్హులు పథకాలకు దూరమవుతున్నారు. పథకాలు పొందేందుకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తెల్ల రేషన్‌కార్డు నిబంధన ప్రతిబంధకంగా మారుతుంది. వరుస ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమల్లో ఉన్నందున దరఖాస్తు చేసుకున్న అర్హులకు రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం హెూల్డ్‌లో పెట్టింది. 2014 నుంచి కొత్తవి జారీ లేకపోవడంతో వేలాదిమంది పేదలు ఆశగా ఎదురు



చూస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో కేవలం ఒక్కసారి మాత్రమే కొత్త రేషన్‌కార్డులు జారీ చేశారు. ఆ తర్వాత కరోనా సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్డున్న లబ్ధిదారులకు నిత్యావసర సరకులు అందజేశారు.. దీంతో కార్డు లేని కుటుంబాల్లో అర్హులున్నప్పటికీ లబ్ధి పొందలేకపోయారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన క్రమంలో ఆహారభద్రత కార్డుల ప్రక్రియ చేపడ్తామని ప్రకటించి గత జనవరి మొదటి వారంలో ప్రజా పాలన పేరుతో దరఖాస్తులను స్వీకరించింది. సుమారు రెండు నెలలకు పైగా ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో మరింత జాప్యం జరిగింది.

### కొత్త కార్డులకు సమగ్ర కుటుంబ సర్వే గ్రహణం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 2014లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటింటా సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. అయితే రాష్ట్రంలో ఉన్న కుటుంబాల కంటే రేషన్ కార్డులు అధికంగా ఉన్నాయని ఎస్ కేఎస్ సర్వేలో తేలడంతో కొత్త రేషన్ కార్డుల మంజూరీ ప్రక్రియకుగ్రహణం పట్టింది.అనర్హులు బోగస్ కార్డులను పొందడం వల్లనే ఉన్న కుటుంబాల కంటే అధికంగా ఉండడానికి కారణమని ప్రభుత్వం భావించి కొత్త కార్డుల జారీని నిలుపుదల చేసింది.అయినప్పటికీ 2022 ఆగస్టులో కొందరికి మాత్రమే కార్డులు పంపిణీ చేశారు. ఆ తర్వాత కొత్తవాటి జోలికి వెళ్లలేదు. ప్రస్తుతం చాలా కుటుంబాల్లో అన్నదమ్ములు విడిపోయి వేరే కాపురాలు పెట్టడం, తల్లిదండ్రులతో కాకుండా వేరుగా ఉండటం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. కానీ కొందరు పురుషుల పేర్లు తల్లిదండ్రుల కార్డుల్లోనే ఉండటం.. వారి భార్యాపిల్లల పేర్లు పొందుపరిచే అవకాశం కల్పించలేదు. దీంతో ఆ కుటుంబాలకు పథకాలు అందడం లేదు. దీనికితోడు కార్డుల్లో మార్పులకు వెసులుబాటు కల్పించక పోవడంతో వేలాది మంది పేదలు స్థానికంగా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. తాజాగా మంత్రి ప్రకటనతో సదరు దరఖాస్తులకు మోక్షం కలిగే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. తక్షణమే సంబంధిత దరఖాస్తులపై అధికారుల క్షేత్రస్థాయి విచారణ చేపట్టి అర్హులకు త్వరగా కార్డులను అందించాలని కోరుతున్నారు.



## ధరణి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి బ్యూరో జూన్14 (జనంసాక్షి)**
ధరణి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 4298 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తహశీల్దార్లు తమ లాగిన్‌లో ఉన్న వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్లను ఆదేశించారు. పరిశీలన పూర్తి అయిన వెంటనే ఆన్లైన్‌లో అప్లోడ్ చేసి ఫిజికల్ ఫారంలు ఆర్డీఓకు పంపించాలని సూచించారు. రోజుకు మండలం నుండి కనీసం 10 దరఖాస్తులు పరిష్కారం చేసి ఆర్డీఓ లాగిన్‌కు పంపించాలన్నారు. ముఖ్యమంత్రి గ్రీవెన్స్‌లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఆర్డీవో లాగిన్ నుండి రోజుకు 100 దరఖాస్తులు పరిష్కరించి కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డీవో పద్మావతి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
మహబూబ్ నగర్ రూరల్ తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు లను పరిశీలించి , ధరణి దరఖాస్తుల పెండింగ్ పై సమీక్షించారు. ధరణి దరఖాస్తులు పరిష్కారం పై తహశీల్దార్‌కు కలెక్టర్ పలు సూచనలు చేసి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

## క్రీడాభివృద్ధికి అధిక ప్రాధాన్యం



### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జులై 3 నుండి 6వ తేదీ వరకు జిల్లా ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న “యూనిక్స్ సన్ రైస్ 10 వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాట్మాంటన్ చాంపియన్ షిప్ 2024” కరపత్రాన్ని శుక్రవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాను క్రీడల్లో ఉన్నత స్థానంలో నిలపాలని క్రీడాకారులను కోరారు. క్రీడలకు అన్ని విధాల సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. మన జిల్లాలో జరిగే టోర్నమెంట్‌లో క్రీడాకారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్ శ్యాం సుందర్, రవి కుమార్, ఎల్ రాజశేఖర్, ఎల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కొళాయి సర్వేను పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న మిషన్ భగీరథ మొబైల్ యాప్ సర్వేను శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో మిషన్ భగీరథ కొళాయి కనెక్షన్లపై ఈ నెల 7 నుంచి పంచాయతీ కార్యదర్శులు మొబైల్ యాప్ ద్వారా ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం మండలంలోని సింగారం గ్రామంలో కొనసాగుతున్న కొళాయి కనెక్షన్ల సర్వేను కలెక్టర్ పరిశీలించారు. మొబైల్ యాప్‌లో సర్వే ఎలా చేస్తున్నారు? ఏమేమి వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నారనే విషయాలను పంచాయతీ కార్యదర్శి ఫోన్ ద్వారా కలెక్టర్ పర్యవేక్షించారు. యాప్‌లో ఇంటి యజమానితో పాటు ఇంట్లో ఉండే స్త్రీ పురుషుల వివరాలు, వారి ఆధార్ కార్డుల నెంబర్లను కూడా నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆయన ఆదేశించారు. మొబైల్ యాప్ సర్వేను కుళాయి కనెక్షన్ ఫోటోలు, సమగ్ర వివరాలతో వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జీ డిపిఓ సుధాకర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## డికే అరుణను సన్మానించిన మహిళా మొర్చా నాయకులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
పాలమూరు పార్లమెంట్ మెంబర్ డికే అరుణను శుక్రవారం అలంపూర్ జోగులాంబ అమ్మవారి సన్నిధిలో నారాయణపేట జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యామ్, మాజీ కౌన్సిలర్ సూర్యకళ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపి కి అభినందనలు తెలిపారు.

# హైదారాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేసే కుట్ర

## తెలంగాణపై హక్కులపై విషం నూరిపోయనున్న చంద్రబాబు

- బీఆర్ఎస్‌ను ఎవరూ ఏమీ చేయలేరు
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి టౌన్, జూన్14, (జనం సాక్షి):**
బీజేపీతో కుమ్మక్కైన కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో బలహీనమైన అభ్యర్థులను పోటీలో ఉంచడంతోనే ఆ రెండు పార్టీల నైజం బయటపడిందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. అందులో భాగంగానే హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం నాగవరం సమీపంలోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పార్లమెంటు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల సమీక్షా సమావేశం జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణపై అదృశ్యశక్తులు (చంద్రబాబు)ప్రభావం ఉంటుంది అని అందుకే నీటిపారుదల కార్యదర్శిగా తెలంగాణ వ్యతిరేక శక్తి అదిత్యాదాస్‌ను రేవంత్ రెడ్డి నియమించారని, చంద్రబాబు తెలంగాణ హక్కులపై విషం నూరిపోస్తాడని,తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.60లక్షల సైన్యం ఉన్న బి.ఆర్.ఎస్ పార్టీని ఎవ్వరూ ఏమీ చేయలేరు.60లక్షల సైన్యం ఉన్న బిఆర్ఎస్ పార్టీని ఎవ్వరూ ఏమీ చేయలేరని,తెలంగాణ ఆత్మతో ముడిపడిన సంబంధం తమ పార్టీదని, దానిని ఎవ్వరూ విడదీయలేరని అన్నారు.కార్యకర్తలకు అండగా ఉంటాం అని,కాంగ్రెస్,బి.జే.పి వైఫల్యాలు ఎప్పటికపుడు వెలుగులోకి తెస్తూ ప్రజల మద్దతు కూడగట్టాలని అన్నారు.ఎంపీ ఫలితాలతో నిరాశ చెందకుండా రెట్టించిన ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



### ప్రజలకోసం పోరాటం చేస్తా

#### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ఎన్నికల ఓటమితో నేను నిరాశ చెందలేదని ,కేసీఆర్ ఆశీస్సులు, లక్షలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తల బలంతో ప్రజలకోసం పోరాటం చేస్తానని ఎంపీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ భరోసానిచ్చారు. ఓటమి, గెలుపులతో సంబంధం లేకుండా రాజకీయ పార్టీలు బలపడి ప్రజల మన్ననలు పొంది ఓటింగ్ శాతం పెంచుకోవాలని అన్నారు. ఇంట్లో కూర్చోకుండా విజయం కోసం సుదీర్ఘ ప్రతిపక్ష పాత్ర పోషించాలని, తప్పక విజయం సాధిస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మేఘారెడ్డి బిఆర్ఎస్‌ను దూషించడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజవరప్రసాద్, ఇబ్రహీం, నాగం తిరుపతి రెడ్డి, అభిలాష్ రావు, వాకిటి శ్రీధర్, నాయకులు బి.లక్ష్మయ్య, పి.రమేష్ గౌడ్, ఎంపిపిలు కృష్ణా నాయక్, సేనాపతి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, జెడ్పీటీసీలు రఘుపతి రెడ్డి,భీమన్న, సామ్యా నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మమా రెడ్డి, పార్టీ అధ్యక్షులు వనం రాములు, వేణు, రాళ్ళకృష్ణయ్య, మాణిక్యం, తిరుపతయ్య, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, కంచె.రవి, ఉంగ్లమ్ అలేఖ్య తిరుమల్ల్, తదితరులు పాల్గొన్నారు.



### ఎన్నికలో ఓటమి..పార్టీల మనుగడకు ముందడుగు

**మాజీ ఎంపీ రావుల**
ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రస్తుత ఓటమి..పార్టీల మనుగడకు ముందడుగని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి ఉద్బోధించారు.నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన నిరంజన్ రెడ్డి మరోసారి ఎంఎల్ఎ కావలసిన అవసరం ఉంది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేస్తామని అన్నారు.



## ఎంఈఓను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ధర్నా

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్

**చేర్యాల జూన్ 14 (జనం సాక్షి) :**
విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చేర్యాల మండల విద్యాధికారి ఎంఈఓ ను వెంటనే వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ డిమాండ్ చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్న ఎంఈఓను సస్పెండ్ చేయాలని కోరుతూ శుక్రవారం ఆ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభమైన కనీసం కార్యాలయంలో సిబ్బంది అందుబాటులో లేరని ఫోన్ ద్వారా ఎంఈఓకు మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న తప్పుడు సమధానం చెప్తున్న మండల విద్యాధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. చేర్యాలలో కనీస అనుమతులు లేకుండా కార్పొరేట్ పాఠశాలలు నడుస్తున్నా కనీసం పాఠశాలపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరియైన పద్ధతి కాదన్నారు. కనీసం కార్యాలయంలో సిబ్బంది కూడా అందుబాటులో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ళ నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా నాయకులు చెట్ల సమ్మన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్దుల సుమన్, చేర్యాల మండల నాయకులు యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

## రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
ప్రపంచ రక్త దాత్తల దినోత్సవం (2004) ను పురస్కరించుంని శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో పాత పాలమూరు వార్డ్ నంబర్ 23, కమ్యూనిటీ హాల్‌లో స్వచ్ఛంధంగా ఏర్పాటు చేసన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్వచ్ఛంద రక్తదానం పై అవగాహన కల్పించాలని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన రక్త దాతలను కలెక్టర్ అభినందించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ ఆద్వర్యం లో యువత పెద్ద ఎత్తున రక్త దాన శిబిరంలో పాల్గొని రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జీవన్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భాస్కర్ నాయక్, డిఎల్ఓ డాక్టర్ జరీనా, పాథలాజి డిపార్ట్మెంట్ హెడ్ నావల్ కిషోర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు తుల్జాయ్యకు గౌరవ డాక్టరేట్

**సంగారెడ్డి ప్రతినిధి,జూన్ 14 (జనం సాక్షి)**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని తంగడపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుల్జాయ్యకు గౌరవ డాక్టరేట్ గౌరవం లభించింది. శుక్రవారం హైదరాబాదులోని శారదా సొసైటీలో ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో సామాజిక సేవ రంగంలో గౌరవ డాక్టరేట్ పురస్కారంను ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ సంస్థ అధ్యక్షులు డా. ఆలూరి విల్సన్, సెక్రటరీ డా. ఇందిరా, నటుడు డా.రాంమనిక్ చేతుల మీదుగా డాక్టర్ అఫ్ సోషల్ సర్వీస్ అవార్డు 2024 అందుకున్నారు. తుల్జాయ్య డాక్టరేట్ రావడం పట్ల మండల విద్యాధికారి ఎన్ శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.



జనంసాక్షి
www.janamsakshi.org



# సహజ వనరుల మితవినియోగమే హితం

- సాంప్రదాయ ఇంధన వనరులకు అద్భుత ప్రత్యామ్నాయం పవన శక్తి
- జూన్ 15 పవనశక్తి దినోత్సవం సందర్భంగా..

పంచభూతాలలో గాలి కూడా ఒకటి. ఏ దేశమైనా సత్వరంగా అభివృద్ధి చెందాలంటే సహజ వనరులను ఉపయోగించుకోవాలి. ఈరోజు పవన శక్తి యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా జూన్ 15వ తేదీన పవనశక్తి దినోత్సవం గా జరుపుకుంటున్నాం ఆరోజు పవన శక్తి యొక్క అవకాశాలను కనుగొనే రోజుగా గుర్తించబడింది..గ్లోబల్ విండ్ డేను మొదటిసారిగా 2007లో యూరోపియన్ విండ్ ఎనర్జీ అసోసియేషన్ (ఈడబ్ల్యూఈఏ) జరుపుకుంది. దీని లక్ష్యం పవనశక్తి యొక్క ప్రాముఖ్యత, క్లీన్ ఎనర్జీ భవిష్యత్తుకు మారడంలో మనకు సహాయపడే దాని సామర్థ్యం గురించి అవగాహన పెంచడం. స్వచ్ఛమైన శక్తికి ప్రధాన వనరుగా ఉండే దాని సామర్థ్యాన్ని పెంచడానికి సహాయపడుతుంది. ఇది పవనశక్తి వినియోగాన్ని ప్రోత్సహిస్తుంది. విందు టర్బైండ్ల పెరుగుతున్న సామర్థ్యం పవన శక్తి అభివృద్ధిలో సాధించిన పురోగతిని ప్రదర్శిస్తుంది. ప్రపంచ పవన దినోత్సవం గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడంలో సహాయ పడటానికి ,పవన శక్తి యొక్క సామర్థ్యాన్ని హైలైట్ చేయడం ద్వారా వాతావరణ మార్పులపై చర్యను ప్రోత్సహిస్తుంది. పవనశక్తి యొక్క ప్రాముఖ్యత ఏంటంటే విద్యుత్ ను ఉత్పత్తి చేయడానికి విండ్ టర్బైన్‌లను ఉపయోగించడం. యాంత్రిక శక్తి అందించడానికివిండ్ మిల్ లు ,నీటిని పంప్ చేయడానికి లేదా హరించడానికి గాలు పంపులు లేదా ఓడలను తరలించడానికి తెర చాపలు వంటి పవన శక్తిని ఉపయోగించలగల శక్తి రూపంలోకి మార్చడం. పవన శక్తి శిలాజ ఇంధనలకు ఆచరణీయమైన ప్రత్యామ్నాయం. ఇది సమృద్ధిగా పునరుత్పాదక విస్తృతంగా వ్యాపించి ఉంటుంది.విండ్ టర్బైన్ , సర్వీస్ టెక్నీషియన్స్ యునైటెడ్ స్టేట్స్ లో రెండవ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వృత్తి. చైనా, జర్మనీ, భారత దేశం ,స్పెయిన్,యునైటెడ్ కింగ్డమ్,మరియు,బ్రజిల్ ప్రపంచం లోనిప్రముఖ పవన శక్తి ఉత్పత్తి దారులలో ఉన్నాయి.పవన శక్తి బొగ్గు వంటి శిలాజ ఇంధనలపై ఆధార పదనందున ఇది స్వచ్ఛమైన శక్తి వనరు.ఇది ఎప్పటికీ అయిపోని పునరుత్పాదక శక్తి వనరు. భూమి లోపలి ఇంధనం కంటే మనిషి గాలులు, అలలు,సూర్యుని వేడిమి మరియు మొదలైన వాటిలో ప్రత్యామ్నాయాలను కనుగొంటారు. గాలి అనేది వేడిని సమతుల్యం చేయడానికి దేవుని మార్గం .మనం వేడి గా ఉన్న ప్రాంతాలనుండి చల్లగా ఉన్న ప్రాంతాలకు వేడిని మార్చే మార్గం. గ్లోబల్ విండ్ డే ని విండ్ మరియు గ్లోబల్ ఎనర్జీ కౌన్సిల్ నిర్వహిస్తాయి..



– కె.ఉషారాణి, పీజీటీ తెలుగు

# జనజీవనస్రవంతిలో కలవండి

- వరంగల్ ఇంచార్జ్ , కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి
- వరంగల్ పోలీసుల ముందు మావోయిస్టుల దంపతుల లొంగుబాటు
- ఇద్దరికీ చెరో రూ.4 లక్షల చొప్పున నగదు అందజేత

**కరీంనగర్ బ్యూరో, జూన్ 14 (జనంసాక్షి):** లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు సెంట్రల్ కమిటీ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఇంచార్జి వద్ద సుష్మిత సెంట్రల్ కమిటీ స్టాఫ్ గా, దూల ప్రొటెక్షన్ టీం మెంబర్ గా పనిచేశారని వరంగల్ ఇంచార్జీ, కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి తెలిపారు. హన్మకొండ జిల్లా హసనపర్తి మండలం సుదంపల్లి గ్రామానికి చెందిన తిక్క సుశ్మిత 27 సం.లు తను ఇంటర్మీడియేట్ వరకు చదువుకుందని తన తండ్రి అయినా తిక్క సుధాకర్ మావోయిస్టు సానుభూతిపరుడుగా పనిచేశాడని అతన్ని చూసి ఆకర్షితురాలైన సుష్మిత తన చదువు అనంతరం 2016 వ సంవత్సరంలో ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా కోమటిపల్లి గ్రామ అటవీప్రాంతంలో బడే చొక్కారావు ఏ దామోదర్ సమక్షంలో మావోయిస్టు పార్టీలో చేరిందన్నారు. ఛత్తీస్ గడ్ రాష్ట్రం సుకుమా జిల్లా, పరియా గ్రామానికి చెందిన మడకం దూల ఏ దూల ఐదవ తరగతి వరకు చదువుకున్నాడని తన అన్నయ్య అయినా ఐయేత 2008 సీపీఐ మావోయిస్టు పార్టీలో చేరాడని, అతన్ని చూసి ఆకర్షితుడైన దూల 2015 వ సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్ అయిన జోగి ప్రోత్సాహంతో సిపిఐ మావోయిస్టు పార్టీలో చేరాడన్నారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సమయంలో వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడి 2020 మార్చి నెలలో 30 వ తేదీన వివాహం చేసుకున్నారని తరువాత వివిధ హోదాల్లో పలు చోట్ల పనిచేసాం న్నారు.మావోయిస్టు సిద్ధాంతాలపై నమ్మకం కోల్పోయి, ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం గురించి తెలుసుకుని ఆకర్షితులైన వీరిరువురు శుక్రవారం రోజు వరంగల్ పోలీసుల ఎదుట లొంగిపోయారని తెలిపారు. వీరిరువురికి ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు నగదు రివార్డ్ వున్నదని ఆ మొత్తాన్ని శుక్రవారం రోజు వరంగల్ ఇంచార్జీ, కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా బ్యాంకు డీడీ రూపంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాజిపేట ఏసీపీ పి. తిరుమల్ , హసనపర్తి ఇన్స్పెక్టర్ జె. సురేష్ పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

## నిబంధనలు పాటించకపోతే కఠినచర్యలు : జిల్లా రవాణాశాఖాధికారి వంశీధర్

**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి):** ఫిట్నెస్ లేని స్కూల్, కాలేజి బస్సులు రోడ్డెక్కితే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా రవాణా శాఖాధికారి వంశీధర్ హెచ్చరించారు.ఫిట్నెస్ లేని ప్రయివేట్ స్కూల్, కాలేజి బస్సులను శుక్రవారం అధికారులు తనిఖీ చేశారు.బస్సు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ , ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్లను అధికారులు తనిఖీ చేశారు. ఫిట్నెస్ లేని స్కూల్, కాలేజ్ బస్సులు తనిఖీ చేసి ఫిట్నెస్ లేని మూడు స్కూల్ బస్సులను సీజ్ చేశారు. ఈసందర్భంగా వంశీధర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 470 స్కూల్ , కాలేజ్ బస్సులకు గాను 320 బస్సులు మాత్రమే ఫిట్నెస్ కలిగి ఉన్నాయని మిగతా150 బస్సులు ఫిట్నెస్ చేయించుకోవాలని యజమానులకు సూచించారు. ఇందులో ఏమైనా బస్సులు స్క్రాప్ కు వెళ్లాయాఇంకా ఎన్ని బస్సులు ఉన్నాయో సమాచారం ఇవ్వాలని యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చామని డిటిఓ తెలిపారు.ఫిట్నెస్ లేని స్కూల్, కాలేజ్ బస్ లు నడిపి పిల్లల జీవితాలతో ఆటలాడుకోవద్దని చెబుతూ వెంటనే ఫిట్నెస్ చేయించుకోవాలని జిల్లా రవాణా శాఖాధికారి వంశిధర్ అన్నారు.



# టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ముజీబ్ హుస్సేన్

**కరీంనగర్ బ్యూరో, జూన్ 14 (జనంసాక్షి) :** టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎం. ముజీబ్ హుస్సేన్ ని ఏకగ్రీవంగా టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కరీంనగర్ జిల్లాకు చెందిన గూడ ప్రభాకర్ రెడ్డి ని కార్యదర్శిగా గా ఎన్నుకున్నారు. రాగి శ్రీనివాస్ గతంలో జిల్లా సహాధ్యక్షులుగా చేసిన వారిని కూడా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి ముజీబ్ హుస్సేన్ కి, గూడ ప్రభాకర్ రెడ్డి కి, రాగి శ్రీనివాస్ కి, కరీంనగర్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు దారం శ్రీనివాసరెడ్డి, సంఘం లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలియజేశారు. టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శుల నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలు త్వరత గతిన పరిష్కారం కావాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన వారు మాట్లాడుతూ... మా ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మేమందరం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ లతో కలిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. నాగుల నరసింహస్వామి, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంకూరి శంకర్, సందీప్, సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రవీణ్, సుదర్శన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు శశిధర్, నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.






# కేంద్ర మంత్రిని బండిని కలిసిన బీజేపీ మండల అధ్యక్షుడు

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :**కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పలు బీజేపీ మండలాల అధ్యక్షులు శుక్రవారం ఢిల్లీ లో కలిసారు. కరీంనగర్ కౌన్సిలర్ గా రాజకీయ ప్రస్థానం ప్రారభించి ప్రజల మద్దతుతో కరీంనగర్ ఎంపీ గా గెలిచిన సంజయ్ కు కేంద్ర మంత్రి స్థాయిని కల్పించిన బీజేపీ కి ప్రజలు జేజేలు పలుకుతున్నారని వివిధ మండలాలకు సంబంధించిన బీజేపీ అధ్యక్షులు పేర్కొన్నారు జమ్మికుంట పట్టణ అధ్యక్షులు మల్లేష్, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు రాజు, సైదపూర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు జగదీశ్వర చారి, మనకొండూర్ అధ్యక్షులు ప్రవీణ్, ఇల్లంధకుంట అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, చిగురుమామిడి అధ్యక్షులు శ్రీనివాస్, కమలాపూర్ అశోక్ రెడ్డి, వాసు,హరీష్,శ్రవణ్,మల్లారెడ్డి ఉన్నారు.

# మహాలక్ష్మి అమ్మవారికి బోనాలు

**జగిత్యాల బ్యూరో (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం ఎర్దండి గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారికి గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో లో ప్రజలు డప్పు చప్పుల్లతో, గంగపుత్రుల గొడుగుతో ఊరేగింపుగా వచ్చి బోనాలతో నైవేద్యం సమర్పించారు. గ్రామ అభివృద్ధి కమిటి చైర్మన్ సాన గంగారెడ్డి, గూడూరి గంగాధర్, నిరటి రతన్, దేసెట్టి గంగ రాజన్న , కల్లెడ నారాయణ , వివిధ కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి సరస్వతి

## ఇంటర్ పూర్తితో లాసెట్ రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన దాసరి కల్యాణి

**కరీంనగర్‌బ్యూరో,శంకరపట్నం (జనంసాక్షి):** పేదింట్లో చదువుల తల్లి ఆ ఇంటికి పుత్రిక వచ్చిందని ఆ గ్రామంలో ఆ నోట ఈ నోట చిన్ననాటి నుండి ఆ సరస్వతి పుత్రిక దాసరి కళ్యాణి పేరు మార్మోగుతుంది. అదే ఉత్తేజంతో కేవలం ఇంటర్ చదివి లాసెట్ రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన దాసరి కళ్యాణి గ్రామస్తులతో పాటు పలువురు అభినందిస్తున్నారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం, ఊటూరు గ్రామానికి చెందిన దాసరి కళ్యాణి ఇటీవల నిర్వహించిన లాసెట్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో 1060వ ర్యాంకు సాధించారు.నాన్న దాసరి అంజయ్య జర్నలిస్ట్, అన్నయ్య ప్రశాంత్ తెలంగాణ పోలీస్ కానిస్టేబుల్ ప్రోత్సాహంతో ఎలాంటి కోచింగ్ లేకుండా రాష్ట్రస్థాయిలో ఈ ర్యాంకు సాధించడం నాకు చాలా సంతోషంగా ఉందని, కళ్యాణి తెలపడం జరిగింది. న్యాయ శాస్త్రం పట్ల మక్కువతో చిన్ననాటి నుండే చదువులో శ్రద్ధతో ప్రభుత్వ మోడల్ స్కూల్ లో నేను పదవ



తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు పోచంపల్లిలోని ఆదర్శ పాఠశాల కళాశాల యందు ఎస్ ఎస్ సి ,ఇంటర్ పూర్తి అయిన వెంటనే లాసెట్ రాయడం జరిగింది.ఈ ర్యాంకు సాధించినందుకు గ్రామస్తులు, కళాశాల యాజమాన్యం తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ కళ్యాణి అభినందించారు. కన్న తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్న కళ్యాణిని చూసి ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# యారన్ సబ్సిడీ అందించాలి

## సీఐటీయూ నాయకుడు మూషం రమేష్

**సిరిసిల్ల పట్టణం జూన్ 14 (జనంసాక్షి)** పవర్లూమ్ కార్మికులకు 10% యారన్ సబ్సిడీ తగ్గించకుండా వెంటనే అందించాలని తెలంగాణ పవర్ లూంవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ డిమాండ్ చేశారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ వద్ద కార్మికులకు రావాల్సిన 10% యార్న్ సబ్సిడీ గతంలో మాదిరిగానే అందించి సంక్షోభ నివారణకు చర్యలు తీసుకుని, నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని పవర్ లూంవర్కర్స్ యూనియన్, సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మూషం రమేష్ మాట్లాడారు ఎన్నికలకు ముందే కార్మికులకు సబ్సిడీ అందిస్తామని ప్రకటించి 18 కోట్ల రూపాయల నిధులు కూడా విడుదల చేసింది కానీ, సబ్సిడీ కార్మికులకు అందించడంలో కమిషనర్ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందన్నారు. కమిషనర్ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిందన్నారు. ఇప్పటికైనా వస్త్ర పరిశ్రమ కనుమరుగు కాకుండా ఉండేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. ధర్నా కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు నక్క దేవదాస్ గుండు రమేష్ సిరిమల్ల సత్యం, అన్నల్దాస్ గణేష్, సబ్బని చంద్రకాంత్, తదితరులు ఉన్నారు

# రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి

## కేడిసిసి బ్యాంక్ మేనేజర్‌కు వినతి

**శంకరపట్నం(జనంసాక్షి):**కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి రైతులకు అండగా ఉండాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ సిపిఎం మండల కార్యదర్శి వెల్మ రెడ్డి రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సిపిఎం అనుబంధ సంస్థ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేడిసిసి బ్యాంక్ మేనేజర్ కు రైతులకు రుణమాఫీ చేయుటకు శాఖ పరంగా తగిన న్యాయం చేయాలని ఓ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలుపుకోవాలని అందులో భాగంగా రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటను తక్షణమే అమలు చేసి రైతులకు అండగా నిలవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులను బ్యాంకు అధికారులు రుణాలు చెల్లించాలని ఇబ్బందులు పెడుతున్నారని, వెంటనే రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ పథకాన్ని అమలు చేసి బ్యాంకులకు తగిన ఉత్తర్వులు జారీ చేసి, బ్యాంకర్ల నుండి రైతులకు వేధింపులు లేకుండా చూడాలని కోరారు. అందులో భాగంగా శంకరపట్నం మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకు మేనేజర్ కు తెలంగాణ సిపిఎం అనుబంధ సంస్థ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు తగిన న్యాయం చేయాలని ఓ వినతి పత్రాన్ని అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పిట్టల తిరుపతి, కాసు శివయ్య, రాములు, సమ్మయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.



# 24 లక్షల పాఠ్యపుస్తకాలు వెనక్కి

బాధ్యతలు అప్పగించారు. టీఆర్ఈఐఎస్ కార్యదర్శి రమణ కుమార్‌కి ముద్రణ సేవల విభాగం డైరెక్టర్‌గా బాధ్యతలు కేటాయించారు. తెలంగాణలో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసిన తెలుగు వాచకం పాఠ్య పుస్తకాలను వెనక్కి తీసుకోనున్నారు. పంపిణీ చేయని వాటిని పిల్లలకు ఇవ్వకుండా నిలిపివేశారు. 24 లక్షల పుస్తకాల్లోని ముందుమాటలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు, అధికారుల పేర్లను ముద్రించారు. ఏళ్ల క్రితం నాటి ముందుమాటలో మార్పులు చేయకుండా రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి(ఎస్‌సీఈఆర్‌టీ) అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించారు. బుధవారం పుస్తకాలను విద్యార్థులకు అందజేస్తున్న సమయంలో ముందుమాటలోని తప్పులను చాలాచోట్ల ఉపాధ్యాయులు గుర్తించి విద్యాశాఖ దృష్టికి తీసుకొచ్చారు. తొలుత ఆ పేజీని చించేయాలని ఆదేశించిన అధికారులు తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆ పేజీని తొలిగిస్తే దాని వెనుకున్న వందేమాతరం, జాతీయ గీతం, ప్రతిజ్ఞ లేకుండా పోతాయి. అప్పుడు మరిన్ని విమర్శలు వస్తాయని భావించారు. దాంతో పిల్లలకిచ్చిన, ఇవ్వని పుస్తకాలన్నీ వెనక్కి తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన డీఈఓలను ఆదేశించారు. వాటిని మండల వనరుల కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆ పేజీ మొత్తం కనిపించకుండా స్టిక్కర్ వేసి అందజేయనున్నారు. తెలుగు వర్క్ బుక్స్‌నూ వెనక్కి తీసుకుంటున్నారు.

# శారీరక,మానసిక ధృడత్వానికి వ్యాయామం ఉత్తమం

**గోదావరిఖని(జనంసాక్షి):**స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో రూ.15 లక్షల ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి మాట్లాడుతూ గత ఎన్నికల వేళ స్టేడియంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఇక్కడి వాకర్స్, సీనియర్ సిటిజన్, యువ క్రీడాకారులు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, వారికిచ్చిన హామీ నెరవేర్చానని అన్నారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిమ్‌ను ప్రజలందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. అనంతరం స్టేడియం వాకర్స్ టీం సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం స్టేడియంలోని వాకర్స్,సీనియర్ సిటిజన్,యువక్రీడాకారులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఉడకబెట్టిన గుడ్లు, అరటిపండ్లు పంపిణీ చేశారు.పార్టీ సీనియర్ నాయకులు,నగర మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రముఖ న్యాయవాదులు, కార్పోరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, అధిక సంఖ్యలో వాకర్స్ టీం సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

**• మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నార్కట్ పల్లి జూన్ 14 (జనంసాక్షి):**
సర్కారు బడుల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నార్కట్‌పల్లి మండలం బ్రహ్మణవెల్లంల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ జయశంకర్ బడిబాటను తన స్వంత గ్రామం నుండే ప్రారంభించిన మంత్రికి ధన్యవాదాలని మీ అందరి సహకారంతో మంత్రి ఈ పాఠశాలని జిల్లాలో ఒక ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేస్తారన్నారు.నల్గొండలో ప్రతీక్ పౌండేషన్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నారు.మీ ఆశయలకు అనుగుణంగా నకిరేకల్ నియోజకవర్గంలో నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ని త్వరగా పూర్తి చేసేలా చూడాలని అలాగే ప్రజల అవసరాలకై పురాతన డిపో అయిన నార్కెట్‌పల్లి డిపోను పునః ప్రారంభం చేసి బస్సులను కేటాయించాలని కోరారు.అనంతరం మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ నేను రైతు ఇంట్లో పుట్టిన రైతు బిడ్డని నేను ఈ గ్రామంలో 7వ తరగతి వరకు ఈ పాఠశాలలోనే విద్యను అభ్యసించానని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మూడు సార్లు మన గ్రామానికి రావటం జరిగింది.వచ్చే నాలుగునెలల్లో బ్రహ్మణవెల్లం ల ప్రాజెక్టు ను పూర్తిచేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ప్రారంభిస్తామని తెలిపారు.బ్రహ్మణవెల్లంల లో త్వరలో ఇందిరమ్మ ఇండ్లులను మంజూరు చేస్తాం.ఈ సంవత్సరం నుండి ప్రతి నెల ఒక్కసారి ఈ పాఠశాలకు వస్తానని పాఠశాలకు మరింత అభివృద్ధి చేస్తానని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు.ఎమ్మెల్యే వీరేశం ప్రజల మధ్య అనునిత్యం ఉంటు ఎమ్మెల్యే అయ్యారని ప్రజల అవసరాలకై కొత్తగా 20 బస్సులను నార్కెట్‌పల్లిడిపోకి కెంటాయించాలని కోరారని ఖచ్చితం గా కేటాయిస్తామని అన్నారు. త్వరలో కొత్తగా 13 వేల టీచర్ పోస్ట్ లు భర్తీ చేస్తామని రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఐఏఎస్, జిల్లా ఎస్పీ చందన దీప్తి ఐపీఎస్, జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి, ఎంఈఓ కుకుట్ల నర్సింహా, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏన్కూరు లింక్ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**ఖమ్మంబ్యూరో, జూన్ 14(జనంసాక్షి) :**
సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి ఏన్కూరు లింక్ కెనాల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి లింక్ కెనాల్ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కెనాల్ వెంబడి వెళ్లి, పనుల పురోగతిని చూసి, ఎంత మేర పనులు పూర్తయింది అడిగి తెలుసుకున్నారు. అగ్రిమెంట్ లోగా పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టు స్థిరీకరణ, కొత్త ఆయకట్టు కు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏన్కూరు లింక్ కెనాల్ ను రూ. 77.05 కోట్ల అంచనాలతో చేపట్టామన్నారు. కెనాల్ పొడవు 8.69 కి.మీ. ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి 1.8 కి.మీ., ఖమ్మం జిల్లాకు సంబంధించి 6.89 కి.మీ. మేర ఉన్నట్లు వారు అన్నారు. లింక్ కెనాల్ పనుల పూర్తితో 118933 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ తో పాటు, 7115 ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. లేబర్, మెషీనరీని పెంచి పనుల్లో వేగం పెంచాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో, లింక్ కెనాల్ లో భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఇర్రిగేషన్ సిఇ లు విద్యాసాగర్, ఏ. శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి రాజేశ్వరి, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎస్. శ్రీనివాస రెడ్డి, ఇఇ అర్జున్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులను మూడు రోజుల్లో పరిష్కరిస్తాం కలెక్టర్ హరి చందన




**నల్లగొండ బ్యూరో, జూన్ 14,(జనంసాక్షి) :**
ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నిటిని రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని ,డేటా కరెక్షన్ కు సంబంధించిన దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దాసరి చందన రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కు తెలిపారు.శుక్రవారం ధరణి, రాష్ట్ర ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ పై రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అన్ని జిల్లాల కలెక్టర్లు,రెవెన్యూ అధికారులతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించి ధరణి పెండింగ్ దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ వివరణ ఇస్తూ కోర్ట్ కేసులకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని, డేటా సవరణకు సంబంధించినవి15 రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.కొన్ని దరఖాస్తుల పై క్షేత్రస్థాయిలో ఇదివరకే తనిఖీ చేయడం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరిస్తామని ,స్కానింగ్ సమస్యల వల్ల కొన్ని ఆలస్యం అవుతున్నట్లు ఆమె తెలిపారు. ధరణి దరఖాస్తుల పరిష్కారమై ప్రతిరోజు తహసిల్దారులు ఆర్డీవోలతో సమీక్షిస్తున్నానని, వెంటనే అన్ని దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ధరణిలో ఉన్న దరఖాస్తులన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని,పోర్టల్ లో ఉన్న దరఖాస్థులన్ని ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని,ఆర్ డి ఓ లు తహసిల్దార్లతో ప్రతి రోజు సమీక్షించాలని,పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాలపై ఎక్కువ దృష్టి సారించాలని తెలిపారు.రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సైతం త్వరితగతిన పరిష్కరించాలని,వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

# ప్రభుత్వం రైతులకు చేయూత నందిస్తుంది

**రైతులు వాతావరణ పరిస్థితుల మేరకు సాగు చేయాలి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం బ్యూరో, జూన్14 (జనంసాక్షి):**
ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి చేయూత నందిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సాదారణ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్నారు. వ్యవసాయం, విద్య శాఖకు చెందిన అంశాల ఎజెండాగా ఈ సమావేశం జరిగింది. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల పంట నష్టం అందించేందుకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. రైతులు ప్రకృతి కనుగుణంగా, వాతావరణ పరిస్థితుల మేరకు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. విత్తన కంపెనీలను ప్రతి నెల సమావేశ పరిచి తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అవసరమైన విత్తనాలను అందించే విధంగా సమాయత్తం చేయడం జరిగిందన్నారు. రైతులు ఆథరైజ్డ్ డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. దళారులను ఆశ్రయించి నకిలీ విత్తనాలను కొనుగోలు చేయరాదన్నారు. విత్తనాల విషయంలో రాజిపడి మోసపోవద్దన్నారు. రైతు భరోసా కార్యక్రమానికి సంబంధించి రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులతో చర్చించి విధి విధానాలు రూపొందించడం జరుగుతుందన్నారు. రైతులకు 7 వేల 5 వందల కోట్లు రైతుబంధు క్రింద అందించడం జరిగిందన్నారు. ఇతర దేశాల వ్యవసాయ శాస్త్రవేత్తలతో సమావేశమై ఎక్కువ దిగుబడి అందించే విత్తనాలను అందించే విధంగా కోరడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం నుండే గోదావరి జలాలను పారించేందుకు నిర్దిష్టమైన సమయంలో జూలూరుపాడు, పాలేరు, యాతాలకుంట వద్ద టన్నెల్స్ పూర్తి చేసి సత్తుపల్లి ప్రాంతానికి, అశ్వరావుపేట, దమ్మపేట మండలాలకు, టన్నెల్స్ అవసరం లేని ప్రాంతాల్కెన వైరా, లంకాసాగర్ లకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు శక్తివంచన లేకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించామన్నారు. ప్రయివేటు కార్పోరేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులను నియమించేందుకు డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ, రైతుల డిమాండ్ మేర విత్తనాలు అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సీ.ఈ.ఓ. ఎస్. వినోద్, జడ్పీటిసిలు, ఎం.పి.పి.లు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ల



## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలి

**నల్లగొండ బ్యూరో, జూన్ 14,(జనంసాక్షి) :**
ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలను పంపిణీ చేశారు. చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అందువల్ల తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలందరినీ బడికి పంపించాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడం ద్వారా నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 600 కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, అందులో భాగంగా నల్గొండ జిల్లాకు 50 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏదీ లేదని, విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదవాలని అన్నారు. పాఠశాలల్లో పనులతో పాటు, విద్యార్థులకు యూనిఫార్మ్ ను మహిళా సంఘాల ద్వారా కుట్టించే ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే 13000 కొత్త టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లెముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులతో పాటు, డైనింగ్ హాల్, టాయిలెట్లను 15 రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.బ్రాహ్మణ వెల్లేములకు త్వరలోనే ఒక్కోటి ఐదు లక్షల రూపాయలతో ఇండ్లు కట్టిస్తామని, 70 కోట్ల రూపాయ లతో రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులో మూడు నెలల్లో నీళ్లు నిప్పి డిసెంబర్ లోపు పూర్తి చేసి సాగునీటి అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థుల చేత సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ, బ్రాహ్మణ వెల్లేముల పాఠశాలను జిల్లాలో రోల్ మోడల్ గా తీర్చిదిదు తామని, చదువుకుంటేనే కుటుంబాలు బాగుపడతాయని, మంత్రి కోమటిరెడ్డి ఆశయాల కనుగుణంగా తీర్చిదిద్దుతామని, నియోజకవర్గం లోని 50 పాఠశాలలను పట్టిష్టపరిచేందుకు, అలాగే విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ పాఠశాలలను మహర్దశకు తీసుకువచ్చే అవకాశం వచ్చిందని, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పనులు చేపట్టడం జరిగిందని, రెండు మూడు రోజుల్లో జిల్లాలో అన్ని పనులను పూర్తి చేస్తామని, అమ్మ ఆదర్శ కమిటీల లో ఉన్న మహిళా సంఘాల ద్వారా విద్యార్థుల తులను పుట్టించడం జరిగిందని , అలాగే పాఠశాల పనులలో అందర్నీ భాగస్వామ్యం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గతానికి భిన్నంగా పాఠశాలలు పున ప్రారంభం కాగానే యూనిఫామ్స్ తో పాటు, పుస్తకాలు ఇస్తున్నామని, రెండవ జత యూనిఫామ్ 10 రోజుల్లో ఇస్తామని తెలిపారు.జిల్లా ఎస్పీ చందనా దీప్తి ,డీఈవో బిక్షపతి తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, బ్రాహ్మణ వెల్లంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతి నిధులు, ఉపాధ్యాయులు, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి టాయిలెట్స్ ను తనిఖీ చేశారు.



## మర్రిగూడ ఫ్లైఓవర్ పనులను తనిఖీ చేసిన మంత్రి



**నల్లగొండ బ్యూరో, జూన్ 14,(జనంసాక్షి) :** నల్గొండ జిల్లా కేంద్రంలో మర్రిగూడ ఫ్లైఓవర్ పనులను ఆకస్మికంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్గరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూతక్షణమే కుడి వైపు 3 లైన్ల పనులను పూర్తి చేసి నెలలోపు ట్రాఫిక్ ని సైతం అనుమతించాలి అధికారులను ఆదేశించారు. సిక్స్ లైన్ ఫ్లైఓవర్ పనులకు సంబంధించి మిషన్ భగీరథ వాటర్ పైపులైను తక్షణమే , మార్చాలని కోరారు. అలాగే టెంపరరీ స్లాబ్స్ పూర్తి చేసి మిగిలిన ల్యాండ్ అక్విజేషన్ పను లను తక్షణమే పూర్తి చేసి చెల్లింపులు చేయాల కోరారు. త్వరితగతిన పనులు పూర్తి చేసే విషయమై జిల్లా కలెక్టర్, రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఆదేశాలిచ్చారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన రోడ్లు భవనాల శాఖ మధుసూదన్ రెడ్డి ,ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలి
- 30 రోజుల్లో డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా సూర్యాపేట
- విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి
- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు





**సూర్యాపేట ప్రతినిధి( జనంసాక్షి):**
జిల్లాలో మదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో మాదకద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టవలసిన చర్యలపై ఎస్పీ రాహుల్ హెగ్డేతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం కల్పించి, సూర్యాపేట జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చాటానికి సంబంధిత అధికారులు అందరూ కృషి చేయాలన్నారు.జిల్లాలో ఉన్న విద్యాసంస్థల్లో విద్యార్థుల అలవాట్లను, నడవడికను పరిశీలించాలని, మాదకద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని అన్నారు.తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తన అలవాట్లను గమనిస్తూ ఉండాలని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలను తెలంగాణ సాంస్కృతిక సారధులు 12 మండలాలలో, పోలీస్ కళాబృందాలు 11 మండలాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. దీనిలో మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం జూవైనల్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని సూచించారు. తల్లిదండ్రులకు ఆశా, అంగన్వాడీలు, ఏఎన్ఎం లు బృందాలుగా ఏర్పడి మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను ముందుగా తల్లిదండ్రులకు తెలపాలన్నారు. మొదటి 15 రోజులు మండల కేంద్రాలలో తరువాత మున్సిపాలిటీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ జిల్లాలోని చెక్ పోస్ట్ ల వద్ద వాహనాలను చెక్ చేయాలని, డ్రగ్స్ గంజాయి వంటి పదార్థాల రవాణాను అరికట్టాలని ఆర్టిఐ అధికారులు,ఎక్సైజ్, పోలీస్ అధికారులు అన్ని చెక్ పోస్ట్ ల వద్ద పటిష్టంగా చెక్ చేయాలన్నారు. పశువుల రవాణా నియంత్రించేందుకు చెక్ పోస్ట్ ల వద్ద పశు సంవర్ధక శాఖ అధికారులను నియమించాలని అన్నారు.డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా దగ్గు మందులు,మత్తు నిచ్చే మందులను ఇవ్వకూడదని తెలిపారు. అన్ని పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు డ్రగ్స్, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు .ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, జడ్పి సీఈఓ వివి అప్పారావు, డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, ఆర్డీవోలు వేణుమాధవ్, సూర్యనారాయణ, సి సెక్షన్ పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, డిపిఓ సురేష్ కుమార్, డీడబ్ల్యూఓ వెంకటరమణ, డిఈఓ అశోక్, డిఐఈఓ కృష్ణయ్య, ఆర్టీవో, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విపణి



## నష్టాల నుంచి తేరుకుని.. కొత్త రికార్డుల్లో మార్కెట్ సూచీలు

ముంబయి: స్టాక్ మార్కెట్ సూచీలు ఈ వారాన్ని లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలతో ఈ ఉదయం సూచీలు నష్టాలతో ప్రారంభమైనప్పటికీ..
దేశీయంగా కొనుగోళ్ల మద్దతు లభించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఫలితంగా సూచీలు జీవనకాల తాజా గరిష్ఠాలకు చేరాయి. సెన్సెక్స్ 77వేల మార్క్‌కు కొద్ది దూరంలో నిలవగా.. నిఫ్టీ 23,400 పైన స్థిరపడింది.ఈ ఉదయం 76,912 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ (%ూవఅంవఞ%) కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒక దశలో 76,549.05 పాయింట్ల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. అయితే, మధ్యాహ్నం తర్వాత కొనుగోళ్లు ఊపందుకోవడంతో సూచీలు తేరుకున్నాయి. నష్టాల నుంచి బయటపడి లాభాల బాట పట్టాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 77,081 మార్క్‌ను తాకింది. చివరకు 181.87 పాయింట్లు లాభపడి 76,992.77 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠ స్థాయిలో ముగిసింది.అటు నిఫ్టీ కూడా 23,334-23,490 పాయింట్ల మధ్య కదలాడింది. మార్కెట్ ముగిసే సమయానికి 66.70 పాయింట్ల లాభంతో 23,465.60 వద్ద కొత్త రికార్డును తాకి స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 3 పైసలు క్షీణించి 88.57గా ముగిసింది. ఐటీ మినహా దాదాపు అన్నిరంగాల షేర్లు రాణించాయి. ఆటో, టెలికాం, రియల్టీ, లోహ, హెల్త్‌కేర్ సూచీలు 0.5-1 శాతం మేర పెరిగాయి. నిఫ్టీలో ఐషర్ మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, టైటాన్ కంపెనీ షేర్లు లాభపడగా.. టీసీఎస్ టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, నెస్లే షేర్లు నష్టపోయాయి.



# స్థిర వడ్డీ రేటుతో ప్రయోజనమేనా?



ఇల్లు కొనడం అనేది చాలా మంది జీవితంలో కీలకమైంది. ఇల్లు కొనుగోలు చేయాలని నిర్ణయించిన తర్వాత బ్యాంకుల వద్ద రుణం తీసుకోవడానికే చాలా మంది మొగ్గు చూపుతారు.
రుణం తీసుకునే సమయంలో బ్యాంకులు రెండు రకాల రేటు ఆప్షన్స్ అందిస్తాయి - స్థిర, ఫ్లోటింగ్. ఈ కథనంలో స్థిర వడ్డీ రేటు గురించి తెలుసుకుందాం.

**స్థిర రేటు రుణం**

ఫిక్స్‌డ్ రేట్ ఇంటి రుణం పేరులో సూచించినట్లుగా రుణ కాలవ్యవధిలో స్థిర వడ్డీ రేటును కలిగి ఉంటుంది. ద్రవ్యోల్బణం ఫలితంగా, ఆర్‌బీఐ గతేడాది రెపోరేటును 6.25% నుంచి 6.50%కు పెంచింది. రెపోరేటును బేస్ చేసుకునే బ్యాంకులు వడ్డీ రేట్లను విధిస్తాయి. రెపోరేటును పెంచడం నియంత్రణకు కొలమానం. ద్రవ్యోల్బణం మరింత పెరిగితే రాబోయే నెలల్లో వడ్డీ రేట్లు మరింత పెరుగుతాయని కొందరు ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. స్థిర రేటు రుణంలో రుణ ఈఎంఐ ఒకే విధంగా ఉంటుంది. అయితే, ఫిక్స్‌డ్ రుణాల వడ్డీ రేట్లు కొంచెం ఎక్కువగా ఉంటాయి.

**స్థిర వడ్డీ రేటు లాభాలు**

స్థిర వడ్డీ రుణంలో వడ్డీ రేటు స్థిరంగా ఉండడం వల్ల, రుణ కాలవ్యవధిలో ఈఎంఐ మారకుండా ఒకే విధంగా ఉంటుంది. మీ ఇంటి రుణంపై స్థిరమైన వడ్డీ రేటు మీకు తెలిసినప్పుడు, భవిష్యత్ ఈఎంఐలను సులభంగా ప్లాన్ చేసుకోవచ్చు. విలువ స్థిరంగా ఉన్నందున, నెలవారీ బడ్జెట్‌ను నిర్వహించడం సులభం. ద్రవ్యోల్బణం వంటి మారుతున్న మార్కెట్ శక్తులతో సంబంధం లేకుండా మీ ఇంటి రుణ వడ్డీ అలాగే ఉంటుంది కాబట్టి, రేటును తరచూ పర్యవేక్షించకుండానే చెల్లింపులను ఆటోమేట్ చేయొచ్చు.

**తక్కువ వడ్డీకి రుణం**

రుణ దరఖాస్తుదారుడు అధిక క్రెడిట్ స్కోరును, స్థిరమైన ఆదాయాన్ని కలిగి ఉండి, గతంలో చెల్లింపులు సక్రమంగా చేసినప్పుడు.. బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుకు రుణాన్ని అందించే అవకాశం ఉంటుంది. ఇలాంటి అనుకూలమైన పరిస్థితులను బ్యాంకు వద్ద మెరుగ్గా చూపించ ^గలిగితే తక్కువ (స్థిర) వడ్డీ రేటుతోనే రుణ ఒప్పందాన్ని పూర్తి చేసుకోవచ్చు. వడ్డీ రేటు మొత్తం కాలానికి తక్కువగా ఉంటుంది కాబట్టి, దీర్ఘకాలంలో ఆర్థికంగా ప్రయోజనం పొందొచ్చు.

**నష్టాలు**

కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం వడ్డీ రేట్లు తగ్గిస్తూ ఉంటుంది. స్థిర వడ్డీ రేటు ఎంచుకున్న వారు ఇలాంటి సందర్భంలో మార్కెట్ కంటే అధిక వడ్డీ చెల్లిస్తూ ఉంటారు. ఇది కొంత వరకు ప్రతికూల విషయమే. స్థిర రేటుకు సంబంధించిన మరొక ప్రతికూలత ఏంటంటే ఒక పరిమితి మేరకు మాత్రమే స్థిరంగా ఉంటుంది. కాబట్టి, రుణం తీసుకునేటప్పుడే నియమ నిబంధనలను జాగ్రత్తగా చదివి అర్థం చేసుకోవాలి. మీరు ఇంటి రుణం కోసం స్థిర వడ్డీ రేటును ఎంచుకున్నప్పుడు..ఆ రుణాన్ని గడువుకు ముందే మూసివేయాలని నిర్ణయించుకుంటే ముందస్తు చెల్లింపు/ఫోర్‌క్లోజర్ ఛార్జీలుంటాయి.

**చివరిగా:**

స్థిర వడ్డీ రేట్లు.. వాటి లాభాలు, నష్టాలను కలిగి ఉంటాయి. అయితే, ద్రవ్యోల్బణం కారణంగా పెరుగుతున్న వడ్డీ రేట్లకు అనుగుణంగా స్థిర వడ్డీ రేటును సూచించేవారు అధిక సంఖ్యలోనే ఉన్నారు. మీ వ్యక్తిగత స్థితిగతులు, ఆర్థిక పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకోవడం మేలు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.03 | ₹ 5.32 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹65,900 (22 క్యారెట్లు) | ₹71,890 (24 క్యారెట్లు) |
|---|---|

చెన్నై

| ₹66,500 (22 క్యారెట్లు) | ₹72,550 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్
₹ 95,000

## దేశంలోనే రెండో అత్యంత విలువైన ఆటోమొబైల్ కంపెనీగా.. మహీంద్రా



భారత్‌లో రెండో అత్యంత విలువైన ఆటోమొబైల్ సంస్థగా ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ మహీంద్రా అండ్ మహీంద్రా నిలిచింది.మార్కెట్ విలువ పరంగా టాటా మోటార్స్‌ను వెనక్కినెట్టి ఈ ఘనత సొంతం చేసుకుంది. ఈరోజు మార్కెట్ ట్రేడింగ్ సెషన్‌లో కంపెనీ షేర్ల విలువ పెరగడంతో ఈ స్థానం దక్కించుకుంది.మార్కెట్ విలువ పరంగా మారుతీ సుజుకీ ఇండియా రూ.4.04 లక్షల కోట్లతో మొదటిస్థానంలో నిలవగా రూ.3.64 లక్షల కోట్లతో మహీంద్రా అండ్ మహీంద్రా రెండో స్థానంలో నిలిచింది. 2024లో ఇప్పటివరకు నిఫ్టీ 50 ఇండెక్స్‌లో మహీంద్రా షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. స్టాక్ దాదాపు 65శాతం పెరిగింది. దీంతో గత 12 నెలల్లో కంపెనీ మార్కెట్ విలువ దాదాపు రూ.2 లక్షల కోట్లు పెరిగింది.మహీంద్రా తన వ్యాపారాన్ని మరింత విస్తరించాలని చూస్తోంది. అందులోభాగంగా 2025-27 మధ్య రూ.27 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు కంపెనీ ఇన్వెస్టర్ల సమావేశంలో శుక్రవారం తెలిపింది. 2026 మార్చి నాటికి ఈవీ, ఎస్‌యూవీ వాహనాల ఉత్పత్తి సామర్థ్యం నెలకు 72,000 యూనిట్లు పెంచాలని చూస్తోంది. 2030 నాటికి డీజిల్, గ్యాసోలైన్‌తో నడిచే ఎస్‌యూవీలతో పాటు మరో ఆరు కొత్త ఉత్పత్తులను తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. దీంతో మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేర్లు 2.18శాతం పెరిగి రూ.2,924.00 వద్ద స్థిరపడ్డాయి.

## జొమాటో డెలివరీ పార్ట్‌నర్స్‌కు సీపీఆర్‌లో శిక్షణ..



ప్రముఖ ఫుడ్ డెలివరీ కంపెనీ జొమాటో అరుదైన రికార్డ్ సొంతం చేసుకుంది. అత్యవసర సమయాల్లో ఉన్నవారికి వైద్య సాయం అందించేలా తమ డెలివరీ భాగస్వాములను తీర్చిదిద్దింది.ఒకే వేదికపై 4,300 మంది డెలివరీ పార్ట్‌నర్స్‌కు సీపీఆర్ శిక్షణ అందించి గిన్నిస్ రికార్డును కైవసం చేసుకుంది. ఈ విషయాన్ని జొమాటో సీఈఓ దీపిందర్ గోయల్ తెలిపారు.''ముంబయిలో నిర్వహించిన ఓ వేదికలో ఏకంగా 4,300 మంది డెలివరీ పార్ట్‌నర్స్‌కు ప్రథమచికిత్స ఎలా అందించాలో నేర్పించాం. దీంతో గిన్నిస్ రికార్డ్ సొంతం చేసుకున్నాం. ప్రస్తుతం జొమాటోలో 30,000 కంటే ఎక్కువ డెలివరీ భాగస్వాములు వైద్యం అందించడానికి, రోడ్‌సైడ్ ఎమర్జెన్సీ సమయంలో సాయం అందించడానికి వృత్తిపరంగా శిక్షణ పొందారు'' అని గోయల్ ''ఎక్స్'' వేదికగా పేర్కొన్నారు. దేశంలోని ఎమర్జెన్సీ హీరోలకు సెల్యూట్ అంటూ ముంబయి ఈవెంట్‌కు సంబంధించిన ఫొటోలు జత చేశారు.తమ డెలివరీ భాగస్వాములు ప్రథమ చికిత్స, సీపీఆర్ అందించడానికి వృత్తిపరమైన శిక్షణ పొందినట్లు జొమాటో తన అధికారిక ''ఎక్స్'' ఖాతా ద్వారా పంచుకుంది. అంతేకాదు ఈ శిక్షణ తీసుకున్నవారి బ్యాగ్‌పై గ్రీన్ కలర్ ''ం'' చిహ్నం ఉంటుందని పేర్కొంది. జొమాటో చేపట్టిన చర్యపై నెటిజన్లు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. 'చాలా గొప్ప ప్రయత్నం', ' ప్రపంచ రికార్డు సొంతం చేసుకున్నందుకు అభినందనలు', 'డెలివరీ పార్ట్‌నర్స్‌కు మీరు ఇచ్చిన శిక్షణ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది' అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## చైనాలో ఉద్యమ ప్రచారం.. మహిళా జర్నలిస్టుకు ఐదేళ్ల జైలు



బీజింగ్: ప్రభుత్వంపై ధిక్కార స్వరం వినిపించే వ్యక్తులు, సంస్థలపై చైనా ఉక్కుపాదం మోపుతూనే ఉంది. ఈ క్రమంలో మీటూ ఉద్యమంలో భాగంగా మహిళా హక్కులపై విస్తృత ప్రచారం చేసిన ఓ మహిళా జర్నలిస్టుకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది.అంతేకాకుండా లక్ష యువాన్ల (సుమారు రూ.11.5లక్షలు) జరిమానా వేసినట్లు సమాచారం. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడంతోపాటు అధికారాల అణచివేతను ప్రోత్సహిస్తున్నారనే అభియోగాలు మోపింది. ఈ కేసులో మహిళా జర్నలిస్టుతోపాటు మరో సామాజిక కార్యకర్తకు మూడున్నరేళ్లు శిక్ష విధించింది.ప్రపంచవ్యాప్తంగా మీటూ ఉద్యమం కొనసాగిన వేళ.. చైనాలోనూ పలు కేసులు వెలుగుచూశాయి. ఆ దేశంలోనే ప్రముఖ యూనివర్సిటీలో పీహెచ్‌డీ సూపర్‌వైజర్.. లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఓ యువతి చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. వీటిని హువాంగ్ షియేకిన్ అనే ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ స్థానికంగా విస్తృత ప్రచారం చేశారు. ఈ క్రమంలోనే ఆమెతోపాటు మరో సామాజిక వేత్త వాంగ్ జియాన్‌బింగ్‌లు సెప్టెంబర్ 2021 నుంచి కనిపించకుండా పోయారు. అప్పుడే చైనా అధికారులు వారిని అరెస్టు చేసినట్లు సమాచారం. కార్మిక హక్కులపై పోరాటం చేసే వాంగ్.. లైంగిక వేధింపులు ఎదుర్కొన్న ఎంతోమంది మహిళలకు బాసటగా నిలిచారు.ఈ కేసు సెప్టెంబర్ 2023లో విచారణకు రాగా.. తాజాగా వారికి శిక్ష ఖరారైనట్లు హువాంగ్, వాంగ్ మద్దతుదారులు వెల్లడించారు. హువాంగ్‌కు ఐదేళ్ల శిక్ష పడిందని.. సెప్టెంబర్ 18, 2026న విడుదలవుతారని తెలిపారు. కాగా వాంగ్‌కు మాత్రం మూడున్నరేళ్ల శిక్ష ఖరారైనట్లు సమాచారం. ఇదిలాఉంటే, ప్రభుత్వంపై ధిక్కారస్వరం వినిపించే అనేకమందిని చైనా నిర్బంధిస్తోన్న విషయం తెలిసిందే. 2015లో లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా కరపత్రాలు పంచిన అనేకమంది మహిళలను అరెస్టు చేసిన ఘటనలూ ఉన్నాయి.

## తుర్కియేలో నిరుటి భూకంపాలకు ముందు అసాధారణ స్థాయిలో ఉష్ణోగ్రతలు

దిల్లీ: నిరుడు ఫిబ్రవరిలో తుర్కియేను రెండు భారీ భూకంపాలు కుదిపేయడానికి 12-19 రోజుల ముందు ఆ దేశంలో భూతల ఉష్ణోగ్రతలు అసాధారణ స్థాయిలో నమోదైనట్లు పరిశోధకులు గుర్తించారు.ఆ సమయంలో గ్రీన్‌హౌజ్ వాయువుల స్థాయులూ ఎక్కువగా ఉన్నాయని తేల్చారు. రిక్టర్ స్కేలుపై 7.6 తీవ్రతతో.. 9 గంటల వ్యవధిలో వచ్చిన రెండు భూకంపాలు గతేడాది ఫిబ్రవరిలో తుర్కియే, సిరియాల్లో పెను విధ్వంసం సృష్టించాయి. 50 వేలమందికి పైగా ప్రాణాలను బలి తీసుకున్నాయి. ఆ ప్రకృతి విపత్తుల రాకకు ముందు ఎలాంటి పరిస్థితులు నెలకొన్నాయో తేల్చేందుకు ఇరాన్‌లోని టెహ్రాన్ విశ్వవిద్యాలయం పరిశోధకులు ఓ అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా- 2022 నవంబరు 1 నుంచి 2023 ఫిబ్రవరి 10 వరకు తుర్కియేలో వాతావరణ పరిస్థితులను ఉపగ్రహాల డేటా ఆధారంగా విశ్లేషించారు. భూకంపాల రాకకు 5-10 రోజుల ముందు నీటిఆవిరి, మీథేన్, ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్ స్థాయులు ఎక్కువగా కనిపించాయని నిర్ధారించారు.

# నేతలంతా ఒకవైపు.. బైడెన్ మరోవైపు

### వైరల్‌గా అధ్యక్షుడి వ్యవహారశైలి



ఇటలీ లోని అపూలియా ప్రాంతంలో జీ7 సదస్సు జరుగుతోంది. ఈ గ్రూప్ సభ్య దేశాల అధినేతలతో పాటు పలు ఆహ్వానిత దేశాల నాయకులు దీనికి హాజరయ్యారు.
మన ప్రధాని నరేంద్రమోదీ కూడా గురువారం రాత్రే ఇటలీలో అడుగుపెట్టారు. ఈ అంతర్జాతీయ సదస్సులో తన వ్యవహారశైలితో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏం జరిగిందంటే..?
జీ7కి వచ్చిన నేతలంతా గ్రూప్ ఫొటోకు పోజు ఇచ్చారు. ఆ సమయంలో బైడెన్ మాత్రం నేతలు ఉన్నవైపు కాకుండా మరోవైపు తిరిగి, ఎవరికోసమో వెతుకుతున్నట్టుగా ముందుకు వెళ్లారు. అలాగే ఎవరితోనో మాట్లాడుతూ కనిపించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ఆ నిల్చున్న వైపు ఎవరూ లేరు. ఎంతసేపటికీ ఆయన గ్రూప్ ఫొటో దిగేందుకురాకపోవడంతో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ వెళ్లి ఆయన్ను తీసుకువచ్చారు. దీంతో 81 ఏళ్ల బైడెన్ నేతలతో కలిసి ఫొటో దిగారు. ఈ ఘటనను వీక్షించిన నెటిజన్లు ఆశ్చర్యపోయారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అనుమానాలు వ్యక్తం చేశారు.
కొన్నాళ్ల క్రితం వైట్‌హౌస్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో అధ్యక్షుడి ప్రవర్తన ఇలాగే ఉంది. ఆయన చుట్టూ ఉన్నవారంతా అక్కడ వినిపిస్తున్న సంగీతానికి తగ్గట్టుగా కాలుకదుపుతుంటే.. బైడెన్ మాత్రం కొంతసేపు అలాగే నిల్చుండిపోయారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ ఇలాంటి దృశ్యాలు ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీకి అస్త్రాలుగా మారుతున్నాయి. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ (%దీఱఎవఅ%) జ్ఞాపకశక్తిలో లోపాలను గుర్తించినట్లు గతంలో ఒక నివేదిక విడుదలైన సంగతి తెలిసిందే.అధ్యక్షుడి జ్ఞాపకశక్తి చాలా ''మసక''గా, ''మబ్బు''గా ఉందని నివేదిక పేర్కొంది. జీవితంలోని కీలక సంఘటనలను సైతం ఆయన గుర్తుకు తెచ్చుకోలేకపోయారని తెలిపింది. కుమారుడు బ్యూ బైడెన్ ఎప్పుడు చనిపోయారనే విషయమూ జ్ఞప్తికి రాలేదని పేర్కొంది. ఉపాధ్యక్షుడిగా పనిచేసిన కాలం కూడా గుర్తులేదని తెలిపింది. ఈ నివేదికను ఆయన తీవ్రంగా ఖండించారు. అయితే ఇవన్నీ డెమోక్రాటిక్ పార్టీకి ఇబ్బందికరంగా మారాయి.

# పాత పేపర్ల కట్టలో చైనా సైనిక రహస్యాలు



తైపీ: సైనిక చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ఆసక్తితో చదివే ఓ చైనా వ్యక్తికి అనూహ్య పరిణామం ఎదురైంది. తాను ఒక డాలరు కన్నా తక్కువ నగదుతో కొనుగోలు చేసిన పాత పేపర్ల కట్టలో ఆ దేశ సైనిక రహస్యాలు లభ్యమయ్యాయి.వెంటనే అప్రమత్తమైన అతడు.. అందులో ఉన్న సున్నిత అంశాల దృష్ట్యా వాటిని భద్రతా దళాలకు అందించాడు. అయితే, ఆ దస్త్రాల్లో ఎటువంటి విషయాలు ఉన్నాయి? అవి ఎప్పటివనేది మాత్రం వెల్లడించలేదు. దీనిపై దర్యాప్తు మొదలుపెట్టిన అధికారులు.. పాత పుస్తకాలు, మ్యాగజైన్లు విక్రయించే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రభుత్వ రహస్యాలకు సంబంధించిన సమాచారాన్ని బహిరంగ పరచడాన్ని చైనా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుంది.

జనంసాక్షి

# జాతీయం అంతర్జాతీయం

## అమెరికా ఎన్నికల్లో జోక్యానికి ప్రత్యర్థి దేశాల ప్రయత్నాలు

### నిఘా కార్యాలయం అధికారి వెల్లడి



వాషింగ్టన్:
అమెరికా ఎన్నికలను ప్రభావితం చేసేందుకు పెద్దఎత్తున తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసేలా ప్రత్యర్థి దేశాలు ప్రయత్నిస్తున్నాయని అగ్రరాజ్య నిఘా విభాగాధికారులు వెల్లడించారు.
దీనిపై అప్రమత్తంగా ఉండాల్సిందిగా పలువురు అభ్యర్థులకు, రాజకీయ నాయకులకు పలుమార్లు హెచ్చరికలు పంపించినట్లు తెలిపారు. అధ్యక్ష ఎన్నికలపై ప్రత్యర్థి దేశాలు ఎక్కువగా దృష్టి సారించడమే ఈ పరిణామానికి కారణమని జాతీయ నిఘా కార్యాలయానికి చెందిన ఓ అధికారి తెలిపారు. ఎన్నికల్లో జోక్యానికి జరుగుతున్న ప్రయత్నాలను పసిగట్టే సామర్థ్యం ప్రభుత్వానికి పెరగడం కూడా దీనికి కారణమై ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. ఒక అంశంపై ప్రచారాన్ని ప్రారంభించి, దానిపై చర్చ జరిగేలా చేయడం, కొందరు అభ్యర్థుల గురించి అసత్యాలను ప్రచారంలోకి తీసుకురావడం మొదలైనవాటిని ఎన్నికల ప్రక్రియలో జోక్యంగా భావిస్తున్నారు. అమెరికా ఎన్నికల ప్రక్రియలో రష్యా, చైనా, ఇరాన్ వంటి దేశాలు జోక్యం చేసుకుంటున్నాయని రిపబ్లికన్లు, డెమోక్రట్లు ఇప్పటికే ఆందోళన వెలిబుచ్చారు.

## ఇటలీ పార్లమెంట్‌లో ముష్టిఘాతాలు

రోమ్:
ఇటలీ పార్లమెంట్‌లో ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. ప్రాంతీయ స్వయం ప్రతిపత్తిని విస్తరించే ప్రభుత్వ వివాదాస్పద ప్రతిపాదనలు దిగువ సభలో చట్టసభ్యుల మధ్య ముష్టిఘాతాలకు దారితీశాయి. ఈ ఘటనలో గాయపడ్డ ఓ ప్రతిపక్ష సభ్యుడిని ఆసుపత్రికి తరలించినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. వివాదాస్పద ప్రతిపాదనలను వ్యతిరేకించిన ప్రతిపక్ష సభ్యుడు లియోనార్డో డాన్నో ఆ దేశ జెండాను సభలో మంత్రికి ఇవ్వడానికి ప్రయత్నించిన అనంతరం ఆయన్ను ఇతర సభ్యులు చుట్టుముట్టడం బుధవారం విడుదలైన వీడియోలో కనిపించింది. ఈ నేపథ్యంలో గాయపడ్డ డాన్నోని

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 15 జూన్ 2024 తెలంగాణ

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగేలా ఉపాధ్యాయుల కృషి
- పాఠశాలలోని గ్రంథాలయానికి 10 వేల రూపాయల విరాళం ప్రకటన
- మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను పంపిణీ



**పెద్దపల్లి, జూన్ 14 (జనంసాక్షి) :** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని, ప్రజలంతా తమ పిల్లలను నమ్మకంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లిలోని అమర్ నగర్ మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేశారు. పాఠశాలకు విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యేకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. పాఠశాలను ఆసాంతం పరిశీలించిన ఎమ్మెల్యే అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నిర్మించిన రీడింగ్ కార్నర్ రూమ్ ను, తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానెల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, జూన్ 6 నుంచి జూన్ 19 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో విజయవంతం చేసేందుకు ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పిల్లవాడు పాఠశాలల్లో నమోదు అయ్యే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారని, గతంలో నిర్వీర్యమైన ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం 1100 కోట్ల ఖర్చుచేసి పునరుద్ధరించి, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని వసతులు విద్యార్థులకు కల్పించామని అన్నారు. ప్రస్తుతం మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో 150 మంది విద్యార్థులు చదువుతున్నారని, వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య రెట్టింపు కావాలని, అనవసరంగా ప్రజలు తమ పిల్లలను ప్రైవేటు బడులకు పంపి డబ్బు వృధా చేసుకోవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాలలో వచ్చే చిన్న, చిన్న సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని ఆ సమస్యల సత్వర పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. పాఠశాలలో ఉన్న గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గ్రంథాలయంలో మంచి పుస్తకాలు కొనుగోలు చేసి విద్యార్థుల కోసం అందించేందుకు పదివేల రూపాయలను సొంత నిధుల నుంచి విరాళం ప్రకటించారు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాలలోని విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలలో కొత్తగా చేరిన పిల్లలచే అక్షరాభ్యాసం ఎమ్మెల్యే చేయించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రెడ్డి డి.మాధవి, మండల విద్యాశాఖ అధికారి సురేందర్, ప్రధానోపాధ్యాయులు మంజులత, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్, పంచాయతీ సెక్రెటరీ, ఎంపిఓ జడ్పిటిసి బండారు రామ్మూర్తి, ఇతర ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, జూన్ 14 (జనంసాక్షి) :** కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాకు చెందిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా నుంచి కరాటే పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ లతో కలిసి అభినందించారు. గత నెల 19న గోవాలోనీ మనోహర్ పారీకర్ ఇండోర్ స్టేడియంలో యూనివర్సల్ 369 షోటోకాన్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో కాల్వ శ్రీరాంపూర్ మండలం జడ్పిహెచ్ఎస్ వెన్నంపల్లి పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న సిహెచ్. వైష్ణవి, నిహారిక, ఈ. శ్రీనిత, ఈ.శ్రీహర్షిని, 10వ తరగతి చదువుతున్న నిదర్శిని పాల్గొని కాటా విభాగంలో నాలుగు బంగారు పతకాలు, ఆయుధ కాటా విభాగంలో ఒక వెండి, ఒక కాంస్య పతకాలను సాధించగా, వారిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ లు అభినందించారు. అదేవిధంగా రామగుండం లోని సాక్రెడ్ హార్ట్ హై స్కూల్ కు చెందిన అమృత్ సాయి అనే విద్యార్థి మలేషియాలో నిర్వహించిన పదవ అంతర్జాతీయ ఓకినావా గోజు ర్యు ఎపోసిటి కరాటే ఛాంపియన్ షిప్ లో పాల్గొని అండర్ 16 క్యాటగిరిలో బంగారు పతకం, వెటరన్ క్యాటగిరిలో వెండి పతకం సాధించగా సదరు విద్యార్థిని అభినందించారు.



ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస్, కరాటే మాస్టర్ కాల్వ రమేష్, కరాటే డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ మొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వమే యాజమాన్యం ద్వారా రీయంబర్స్‌మెంట్ చెల్లించాలి..

- బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్..

**గోదావరిఖని, జూన్ 14, (జనంసాక్షి) :** సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధి జీడీకే.2వ గనిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ద్వార సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదగిరి సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంస్థ సాధించిన టర్నోవర్ నుండి 51 శాతం వాటా కలిగిన రాష్ట్ర ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నామని సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల నుండి రాష్ట్ర ప్రభుత్వమే సింగరేణి యాజమాన్యం ద్వారా రియంబర్స్‌మెంట్ యాజమాన్యమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో తరచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలు కొనసాగించాలని టెన్త్ అన్యువల్ సేఫ్టీ ట్రైపార్టైడ్ సమావేశ మినట్స్ ప్రకారం సింగరేణిలో సేఫ్టీ కమిటీలలో జాతీయ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని నియమ నిబంధనలు ఉన్నాయని సింగరేణిలో వాటిని అమలు చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థలో మారు పేర్లు మార్పిడి చేయాలని, గతంలో అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని, డిప్యూటీ సెంట్రల్ లేబర్ కమిషనర్ వద్ద జరిగిన 12/3 సెటిల్ మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏరియా ఉపాధ్యక్షులు ఆకుల హరిణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉపాధ్యక్షులు వై.సారంగపాణి, తాట్ల లక్ష్మయ్య, పిట్ కార్యదర్శి సంగాని సాంబయ్య, తడగొండ నరసయ్య, కుమ్మరి నాగేష్, చీకట్ల మల్లేష్, గొడుగు సమ్మయ్య, చిగురు లక్ష్మణ్, టి.అశోక్, ఆర్.శ్రీకాంత్, ఎస్ మల్లేష్, కే.సుమన్, బి.చంద్రయ్య, ప్రవీణ్, ఎస్.మల్లేష్, జి.వినోద్, డి.శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# 15 రోజుల్లో టాస్క్ భవనం ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి భవన ఆధునీకరణ పనులు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,జూన్ 14(జనంసాక్షి) :** టాస్క్ భవనం ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని, 15 రోజుల్లో ప్రతిపాదించిన పనులు పూర్తిచేసి ప్రారంభానికి సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణం లోని టాస్క్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించి టాస్క్ భవనం ఆధునీకరణ పనులను తనిఖీ చేశారు. పెద్దపల్లి టాస్క్ భవన ఆధునీకరణ పనులను ఆసాంతం పరిశీలించిన కలెక్టర్, పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జూలై 15 నుంచి టాస్క్ భవనంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యేలా జూన్ 30 లోగా పనులు పూర్తి చేయాలనీ తెలిపారు. కార్పొరేట్ లుక్ వచ్చే విధంగా టాస్క్ భవనం ఆధునీకరణ ఉండాలని, టాస్క్ భవనంలో వినియోగించే విద్యుత్ లైట్లు మోడ్రన్ లుక్ తో ఉండే విధంగా చూసుకోవాలని, మంచి స్టాండెర్డ్ కంపెనీ లైట్లు వినియోగించాలని కలెక్టర్ సూచించారు. టాస్క్ భవనంలో విద్యార్థుల కోసం మోడర్న్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, పి.ఆర్. - డి.ఈ. శంకరయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రస్థాయి వృత్తి శిక్షణ తరగతులు పోస్టర్ ఆవిష్కరణ..

**గోదావరిఖని, జూన్ 14, (జనంసాక్షి) :** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో న్యాయవాదులకు రెండు రోజుల రాష్ట్రస్థాయి వృత్తి శిక్షణ తరగతులను ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించనున్నారు. బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద వాల్‌పోస్టర్‌ను గోదావరిఖని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కేంద్ర కమిటీ సభ్యురాలు చందాల శైలజ, గోషిక ప్రకాశ్, ఎరుకల ప్రదీప్‌కుమార్, సానం మురళీ, భానుకృష్ణా, దాదాసలాం , రేష్మ, సుజాత, సభా తబస్సుం, షానవాజ్, ప్రవలిక, మార్కాపురం తిలక్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహణ

- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్
- జులై 7 నుంచి జూలై 8 వరకు హకీంపేటలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల నిర్వహణ

**పెద్దపల్లి,జూన్ 14(జనంసాక్షి) :** తెలంగాణలో ఉన్న హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ మూడు క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తరగతి చదివే బాల, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహిస్తామని, పాల్గొనే విద్యార్థులు సెప్టెంబర్ 1- 2015 నుంచి ఆగస్టు 31- 2016 మధ్య జన్మించి ఉండాలని, మండల



స్థాయి క్రీడా పోటీలు జూన్ 21 నుంచి 25 తేదీల మధ్య, జిల్లా స్థాయి క్రీడా పోటీలు జూన్ 30 లోపు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా స్థాయిలో ఎంపిక అయినటువంటి విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు జులై 7 నుంచి జూలై 8 వరకు హకీంపేటలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్, బోనఫైడ్ (4వ తరగతి), మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, పుట్టిన తేదీ, కులం ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఒడిదుడుకులను సమర్థవంతంగా ఎదుర్కోన్నప్పుడే అనుకున్న విజయాలను సాధించగలం

- ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయాన్ని నేర్చుకోవాలన్న తపన ఉండాలి..
- విద్యతో పాటు మనలో దాగున్న ఇతర వ్యాపకాలను మెరుగుపరుచుకోవాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..



**కరీంనగర్ బ్యూరో, జూన్ 14 (జనంసాక్షి) :** నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించే క్రమంలో ఎదురయ్యే ఒడిదుడుకులను సమర్థవతంగా ఎదుర్కొన్నప్పుడే అనుకున్న విజయాలతో పాటు పాఠాలను నేర్చుకోగలుగుతామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దన్గర్వాడి ఉన్నత పాఠశాలలో మ్యూజిక్, డ్రాయింగ్, టైలరింగ్ మొదలగు వాటి శిక్షణను పొందిన విద్యార్థులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... కలలకు ఎటువంటి అడ్డంకులు, ఆంక్షలు ఉండవని వాటిని సాధించుకోవా లనే తపన ప్రతిఒక్కరిలో ఉండాలన్నారు. ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యను అభ్యసించినప్పటికీ విద్యాశాఖ అద్వర్యంలో 42రోజులు దన్గర్వాడి పాఠశాలలో నిర్వహించిన శిక్షణ శిబిరం ద్వారా సంగీతం, చిత్రలేఖనం వంటి అదనపు బోధన తరగతులకు హజరైన వారిని కలెక్టర్ అభినందించారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సంగీతం వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వడాన్ని చూసి చాలా సంతోషంగా అనిపించిందన్నారు. జీవన ప్రయాణం లో ఎప్పుడూ ఏదో ఒక కొత్త విషయాన్ని గ్రహించాలని, మనం కనె కలలను కలలు గానే ఎన్ని అడ్డంకులు, బాధ్యతలు ఉన్న వాటిని అదిగమించి నిజం చేసుకునేలా కృషిచేయాలని అప్పుడే జీవితంలో నిలదొక్కుకో గలమని, లక్ష్యాలను సాధించే క్రమంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని, అప్పుడే సునయాసంగా లక్ష్యాన్ని చేరుకోవడంతో పాటు కొత్త పాఠాలను కూడా నేర్చుకో గలమన్నారు. అనంతరం విద్యార్థులు నేర్చుకున్న సంగీతాన్ని వినిపించడంతో పాటు వారు తయారుచేసిన పేపర్ పూలకుండీలు, డ్రాయింగ్స్ మొదలైనవి కలెక్టర్ కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పవన్ కుమార్, కోర్స్ డైరెక్టర్ గొట్టే ప్రమోద, కోర్స్ ఇంచార్జీ ఏనుగు ప్రబాకర్ రావు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# 800 మెగావాట్ల పవర్‌ప్లాంటు నిర్మాణం చేస్తాం..

- ఎమ్మెల్యే మక్కాన్‌కు జెన్‌కో సీఎండీ హామీ..



**గోదావరిఖని, జూన్ 14, (జనంసాక్షి) :** రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్‌ను బి-పవర్‌హౌస్ స్థానంలో ఏర్పాటు చేయనున్నామని జెన్కో సీఎండి, డైరెక్టర్, హెచ్ఆర్ తెలిపారని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ తెలిపారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ విజ్ఞప్తి మేరకు పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న సిబ్బందిని ట్రాన్స్‌ఫర్ చేయవద్దని తెలిపారు. బుధవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హైదరాబాదులోని ఖైరతాబాద్ జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో సీఎండి రిజ్వి, జెన్కో డైరెక్టర్, హెచ్ఆర్ అజయ్, లక్ష్మయ్యను కలిశారు. ఈ సందర్భంగా రామగుండంలోని బి-పవర్ హౌస్‌ను యథా స్థానంలో నూతనంగా నిర్మించాలని కోరారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారులను, సిబ్బందిని వేరొక చోటికి ట్రాన్స్‌ఫర్ (బదిలీ)చేయకుండా అక్కడే కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని, తద్వారా నూతనంగా ఏర్పాటు చేయబోయే పవర్ ప్లాంట్ నిర్మాణానికి వారి అనుభవం ఉపయోగపడుతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్ పేర్కొన్నారు.

# జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా చర్యలు

**పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శన్**

**పెద్దపల్లి,జూన్ 14 (జనంసాక్షి) :** నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ పెద్దపల్లి సర్కిల్ పరిధిలో జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామని పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం, అవగాహన లోపం వలన, విద్యుత్ వినియోగదారుల గృహాలలో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు /మోటార్ స్టార్టర్ ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించక పోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఉద్యోగులు భద్రత పట్ల అత్యంత జాగ్రత్త గా వ్యవహరించాలని, ఎప్పటికప్పుడు సూచనలు జారీ చేస్తూ వారికి భద్రత పరికరాలు అందజేస్తున్నామని అన్నారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి, క్షేత్ర స్థాయిలో పనిచేసే ఉద్యోగులందరూ తగిన జాగ్రత్తలు పాటించాలని, సెక్షన్ ఇంఛార్జి ప్రతిరోజూ 15 నిమిషాలు పనికి ముందు భద్రతా చర్యల గురించి సిబ్బందితో చర్చించాలని అన్నారు. మెయింటెనెన్స్/అవుట్ వర్క్ జరుగుతున్న చోట సెక్షన్ ఆఫీసర్/ఏడీఈ ఆకస్మిక తనిఖీ చేయాలని, భద్రతా ప్రక్రియలో ఏదైనా ఉల్లంఘన ఉన్నట్లు గుర్తించినట్లయితే చర్యలను తీసుకోవాలని, డివిజనల్ ఇంజనీర్/టెక్నికల్/సర్కిల్ ఆఫీస్ నోడల్ సేఫ్టీ ఆఫీసర్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది భద్రతా నిబంధనలకు లోబడి పనిచేస్తున్నారా లేదా అని ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై భద్రతా జాగ్రత్తలను ప్రజలకు అవగాహన పెంపొందించడానికి మున్సిపాలిటీ/కార్పొరేషన్ కార్యాలయాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు, బహిరంగ ప్రదేశాలు, సినిమా థియేటర్లు, క్రాస్ రోడ్ జంక్షన్లు, పాఠశాలలు, కళాశాలలు, మొదలైన ప్రదేశాల్లో విద్యుత్ భద్రత ఆవగాహన సదస్సులు, నివారణ సూచనలు, జాగ్రత్తలు తెలియజేసే విధంగా ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. టీజీ ఎన్పీడీసీఎల్ లో తాజా ప్రమాణాల భద్రతా విధానాలతో ఉద్యోగులకు తగు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ, సిబ్బందికి అన్ని రకాల భద్రత పరికరాలు అనగా హెల్మెట్, గ్లోవ్స్, పోర్టబుల్ ఎర్తింగ్ షార్ట్ సర్క్యూట్ కిట్లు, సేఫ్టీ షూస్, ఇన్సులేటెడ్ టూల్స్, వోల్టేజ్ డిటెక్టర్ మొదలైనవి అందచేస్తూ, వారికీ నియమిత కాల వ్యవధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ఫీల్డ్ సిబ్బంది నుండి సీనియర్ అధికారుల వరకు ఉద్యోగులందరి నుండి సమిష్టి కృషి అవసరమని, సీ సమర్థవంతంగా ప్రమాదాలు తగ్గించడానికి అన్ని అంశాలలో భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని , నిరంతర శిక్షణ, భద్రతా పద్ధతులను బలోపేతం చేయడం వలన సంస్థలోభద్రతా ప్రమాణాలను పెంచగలిగే స్థాయిని తీసురావాలని ఆకాంక్షించారు. విద్యుత్ ప్రమాదాలు తగ్గించడానికి క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరు విధిగా భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని, జీరో విద్యుత్ ప్రమాదాల లక్ష్యంగా పనిచేయాలని బొంకూరి సుదర్శన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టీఎన్జీవో నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఎం ముజీద్ హుస్సేన్

- శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు,బొంకూరి శంకర్
- ప్రధాన కార్యదర్శి సందీప్




**పెద్దపల్లి,జూన్ 14(జనంసాక్షి) :** టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్ఎం ముజీబ్ హుస్సేన్ ని ఏకగ్రీవంగా టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఎన్నుకోవడం తో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి ముజీబ్ హుసేనికి పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంకూరి శంకర్ సందీప్ రావు శుభాకాంక్షలు తెలియజేశారు టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల నాయకత్వంలో ఉద్యోగుల సమస్యలు త్వరతగతిన పరిష్కారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణరావు సిరిసిల్ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రవీణ్ సుదర్శన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శశిధర్ నాగేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎనిమిదేండ్ల నిరీక్షణకు తెర

## 'హాకీ ఇండియా లీగ్'కు ఆహ్వానం




ప్రతిష్ఠాత్మక హాకీ ఇండియా లీగ్ మళ్లీ వస్తోంది. ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా టోర్నీ షురూ కానుంది. దాంతో, హాకీ ఇండియా రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆరంభించింది. ఈ మెగా లీగ్‌లో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఉన్న జట్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. అంతేకాదు ఆటగాళ్లు, సహాయక సిబ్బంది కోసం ప్రత్యేక అప్లికేషన్ ఫామ్‌ను అందుబాటులో ఉంచింది. దరఖాస్తులు స్వీకరించేందుకు జూన్ 30 ఆఖరి తేదీ అని హాకీ ఇండియా వెల్లడించింది. 'ఇదొక గొప్ప ముందడుగు. హాకీ ఇండియా లీగ్ పునఃప్రారంభానికి మరింత చేరువయ్యాం. ఈ లీగ్‌ను హాకీ ఆటగాళ్లు, అభిమానులు ఎంతగానో ఇష్టపడతారు. భారత ఆటగాళ్లకు ప్రపంచంలోని హాకీ స్టార్లతో పోటీ పడేందుకు ఇదొక చక్కని అవకాశం' అని హాకీ ఇండియా అధ్యక్షుడు దిలిప్ టర్కీ అన్నాడు. భారత గడ్డపై 2017లో చివరిసారిగా హాకీ ఇండియా లీగ్ జరిగింది. ఆ తర్వాత మెగా టోర్నీ నిర్వహణ కుదరలేదు. అయితే.. నిరుడు (2023) హాకీ ఇండియా లీగ్ టోర్నీ ఈ ఏడాది డిసెంబర్ వచ్చే ఏడాది ఫిబ్రవరి మధ్య హాకీ ఇండియా లీగ్ షురూ కానుంది. ఈ మెగా టోర్నీలో ప్రపంచ స్థాయి జట్లు పోటీ పడనున్నాయి. మొత్తంగా పురుషుల విభాగంలో 8 జట్లు, మహిళల విభాగంలో ఆరు జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈసారి టోర్నీకి ఓ ప్రత్యేకత ఉంది. మహిళలకు తొలిసారి అవకాశమిచ్చారు. దాంతో, హాకీ ఇండియా లీగ్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉండనుంది.

# చరిత్ర సృష్టించిన ఇంగ్లాండ్

**హైదరాబాద్ జూన్ 14 (జనం సాక్షి):**



టీ20 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. ఇంగ్లాండ్ సూపర్-8 ఆశలు సజీవంగా ఉండటం కోసం భారీ విజయాన్ని నమోదు చేయాల్సిన తరుణంలో పసికూన ఒమన్‌పై జూలు విధిలించింది. ముందుగా బ్యాటింగ్ దిగిన ఒమన్‌ను 13.2 ఓవర్లలో 47 పరుగులకే ఇంగ్లాండ్ ఆలౌట్ చేసింది. అయితే ఈ దూకుడు బౌలింగ్ వరకే పరిమితం కాకుండా బ్యాటింగ్ లోనూ సత్తా చాటిన ఇంగ్లాండ్ ఒమన్ నిర్దేశించిన లక్ష్యాన్ని కేవలం 3.1 ఓవర్లలోనే ఛేధించి విజయకేతనం ఎగురవేసింది. దీంతో -1.800గా ఉన్న ఇంగ్లాండ్ రన్ రేట్ అమాంతం పెరిగి 3.081కు చేరుకుంది. దీంతో ఇంగ్లాండ్ కు సూపర్-8 ఆశలు సజీవం అయ్యాయని తెసుస్తోంది.

# హెల్మెట్‌లో ఇరుక్కున్న బంతి



### షాక్‌లో బ్యాటర్..

టీ20 వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ క్రికెటర్‌కు విచిత్ర పరిస్థితి ఎదురైంది. అయితే.. ఓపెన్ తంజిమ్ హసన్‌కు అదృష్టం కొద్దీ పెద్ద ప్రమాదం తప్పింది. క్రికెట్ ఆట ఎంత సరదగా అనిపిస్తుందో.. అప్పుడప్పుడు అంతే ప్రమాదకరం కూడా. బంతి తలకు తగిలి డగౌట్‌కు వెళ్లిన క్రికెటర్లు.. మైదానంలోనే కుప్పకూలిన ఫిలిప్ హ్యూస్ లాంటి వాళ్లను చూశాం. తాజాగా టీ20 వరల్డ్ కప్‌లో బంగ్లాదేశ్ క్రికెటర్‌కు అచ్చం అలాంటి పరిస్థితే ఎదురైంది. అయితే.. ఓపెన్ తంజిమ్ హసన్ అదృష్టం కొద్దీ పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డాడు. అసలేం జరిగిందంటే..? గురువారం ఉదయం గ్రూప్ డిలో ఉన్న నెదర్లాండ్స్, బంగ్లాదేశ్ జట్లు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నెదర్లాండ్స్ పేసర్ వివియన్ కింగ్మా బౌలింగ్‌లో బంగ్లా ఓపెన్ తంజిమ్‌కు విచిత్ర పరిస్థితి ఎదురైంది. డచ్ బౌలర్ సంధించిన బౌన్సర్ ఆడే ప్రయత్నంలో బంతి ఏకంగా అతడి హెల్మెట్‌లో ఇరుక్కుపోయింది. దాంతో, అతడు ఒక్క క్షణం షాక్‌కు గురయ్యాడు. కొంచెం సేపటికి తేరుకొని హెల్మెట్ తీసి పట్టీల మధ్య ఇరుక్కున్న బంతిని తొలగించాడు. రీప్లేలో ఇదంతా గమనించిన ఫిజియో పరుగెత్తుకొని మైదానంలోకి వచ్చి కంకషన్ టెస్టు చేశాడు. అయితే.. తంజిమ్ తలకు చిన్నపాటి గాయం కూడా కాకపోవడంతో బంగ్లా శిబిరం 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుంది. అనంతరం తంజిమ్ 35 పరుగుల వద్ద ఔటయ్యాడు.

# న్యూజిలాండ్‌పై గెలుపుతో సూపర్-8కు వెస్టిండీస్

**ట్రినిడాడ్ జూన్ 14 (జనం సాక్షి):**




టి20 ప్రపంచకప్ సూపర్-8కు ఆతిథ్య వెస్టిండీస్ జట్టు దూసుకెళ్లింది. గ్రూప్-సిలో న్యూజిలాండ్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ గెలుపుతో వెస్టిండీస్ సూపర్-8లోకి ప్రవేశించగా.. కివీస్ రెండు మ్యాచుల్లో ఓటమితో సూపర్-8కు చేరడం క్లిష్టం చేసుకుంది. తొలుత విండీస్ బ్యాటర్ రూథర్‌ఫోర్డ్.. అజేయ అర్ధ సెంచరీకి తోడు పూరన్(17), హొసైన్(15) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో విండీస్ జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగి నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. రూథర్‌ఫోర్డ్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 39బంతుల్లో 68 పరుగులు చేసి విండీస్ నుంచి గట్టెక్కించాడు. అతని ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, రెండు ఫోర్లు ఉన్నాయి. ఓ దశలో విండీస్ 12.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 76 పరుగులు మాత్రమే చేసింది. ఆ దశ రూథర్‌ఫోర్డ్ సాహసోపేత ఇన్నింగ్స్ ఆడాడు. విండీస్ జట్టు 112పరుగులకే 9వికెట్ల కష్టాల్లో పడ్డా.. చివరి వికెట్‌కు రూథర్ ఫర్డ్ పేసర్ మోంటీ(0) సహకారంతో జట్టు స్కోర్‌ను 149పరుగులకు చేర్చాడు. చివరి 12బంతుల్లో 37పరుగులు చేసి జట్టు విండీస్ జట్టు భారీస్కోర్‌కు దోహదపడ్డాడు. అనంతరం 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 136 పరుగులే చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో అల్జారీ జోసెఫ్‌కు నాలుగు, మోంటీకి మూడు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రూథర్‌ఫోర్డ్‌కు లభించింది.

# ప్రపంచ జూనియర్ బాలికల చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్ భారత్‌కు కైవసం

**గాంధీనగర్(గుజరాత్) జూన్ 14 (జనం సాక్షి)**

ప్రపంచ జూనియర్ బాలికల చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను భారత్‌కు చెందిన దివ్య దేశ్‌ముఖ్ చేజిక్కించుకుంది. గురువారం జరిగిన చివరి రౌండ్ పోటీలో దివ్య బల్గేరియాకు చెందిన క్రస్టేవాపై సంచలన విజయం సాధించింది. నాగ్‌పూర్‌కు చెందిన 18ఏళ్ల దివ్య..ఈ టోర్నీలో టాప్‌సీడ్‌గా బరిలోకి దిగింది. మొత్తం 11 రౌండ్‌లకు జరిగిన ఈ పోటీలో దివ్య 9విజయాలు 2డ్రాలతో 10పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. మిర్చియన్(9.5), అల్లహ్వర్దియేవా(8.5) ఆ తర్వాత స్థానాల్లో నిలిచారు. ఆర్మేనియాకు చెందిన గరిబ్యాన్(8.5పాయింట్లు), అమెరికాకు చెందిన యెమిన్ ఒహన్యాన్ కూడా 8.5పాయింట్లతో గరిబ్యాన్‌తో సమంగా నిలిచినా.. టై బ్రేక్‌లో విజయం సాధించడంతో గరిబ్యాన్ ఆ తర్వాతి స్థానంతో సరిపుచ్చుకుంది.



# రక్త దాతలకు గౌరవం ప్రదానం





**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి )**

హైదరాబాదులోనీ రాజ్ భవన్‌లో శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా.. మంచిర్యాల జిల్లాలో అధికంగా రక్తదాన శిబిరాలు నిర్వహించి, జిల్లాలో తలసేమియా, సికిల్ సెల్, రక్తహీనతతో బాధపడె అంతేకాకుండా ప్రాణాపాయ స్థితి నుండి ఆదుకున్నందుకు గాను ,తెలంగాణ రాష్ట్ర రాజభవన్ నుండి రసంశ పత్రంతో పాటు మెమొంటో అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ శాఖ అదేవిధంగా.. రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బి.వెంకటేశం, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చోన్ గోతు, హెల్త్ కమిషనర్, డైరెక్టర్ ఆర్.వి కర్ణన్,మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ చైర్మన్ అజయ్ మిశ్రా, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ చేతుల మీరుగా. ఈ అవార్డును అందుకున్నారు. అర్బన్ బ్లడ్ సెంటర్ కేటగిరీలో భాగంగా మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కు బహుమతి ప్రకటించారు. రెవెన్యూ విభాగం నుండి అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అవార్డు ప్రకటించగా.. వారి తరపున ఈ అవార్డును మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి అందుకున్నారు. బ్లడ్ డోనర్ గా 54 సార్లు రక్తదానం చేసినందుకు గాను మంచిర్యాల జిల్లా నుండి దేవతల రాజ్ కుమార్ హెడోర్ మెన్ వృత్తి శిక్షణా కేంద్రం శ్రీరాంపూర్ అందుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ కె.వి.రామారావు, రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై విమర్శిస్తే సహించం..!

**పెబ్బేరు జూన్ 14 (జనం సాక్షి)**




పెబ్బేరు పట్టణ అభివృద్ధి పై విమర్శిస్తే సహించబోమని మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్ర స్వామి ఘాటుగా విమర్శించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో టిఆర్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా విమర్శిస్తున్నారని, ఎమ్మెల్యే మెగా రెడ్డి వారి ప్రోత్సహిస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి పదవులు అనుభవించి ఇప్పుడు పుటకో మాట కండువా మారుస్తూ నీతులు వల్లిస్తున్నారని విమర్శించారు. దళిత ప్రజాప్రతి నిధులపై మాట పెకిలిస్తున్నారని రాజ్యాంగపరంగా నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని డిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రాజశేఖర్ విమర్శించారు. పెబ్బేరు సంత స్థలాన్ని కాపాడుతామని చెప్పి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. రాజకీయాలు పదవులు శాశ్వతం కాదని స్నేహపూరితమైన వాతావరణం ఉండాలని మీరు అభివృద్ధి చేస్తే అందుకు మేము సహకరిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి కౌన్సిలర్లు ఎల్లారెడ్డి సుమతి పార్వతి గోపి రామకృష్ణ, నాయకులు వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# ఉత్తమ రక్తదాత చంద్రశేఖర్ ఆచార్యకు పురస్కారం

**నాగలిగిద్ద జూన్ 14 (జనం సాక్షి)**



తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీసంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జహిరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షేట్కార్ చేతుల మీదుగా చంద్ర శేఖర్ ఆచార్యకి రాష్ట్ర ఉత్తమ రక్తదాత పురస్కారం అందజేశారు. నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన నిరంతర సామాజిక సేవకులు, చంద్ర శేఖర్ ఆచార్య 52 సార్లు రక్తదానంతో పాటు కరోనా వ్యాధితో బాధపడుతున్నవారికి సకాలంలో స్పందించి ప్లాస్మాను అందచేయ్యడం అభినందనీయమని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ సురేష్ శెట్కార్ అన్నారు. శుక్రవారం నాడు రాజ్ భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చంద్ర శేఖర్ ఆచార్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ రక్తదాత పురస్కారంను అందజేసిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వివిధ చికిత్సలు పొందుతున్న రోగులకు రక్తం అవసరం ఏర్పడుతుందని అందుకోసం సమాజం పట్ల బాధ్యత గల సామాజిక సేవా కార్యకర్తలు నిరంతరము రక్తదాన శిబిరాలు పెట్టడం హర్షినియమన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, చంద్రశేఖర్ ఆచార్యను సభకు పరిచయం చేస్తూ గత 25 సంవత్సరాలుగా 52సార్లు రక్తదానం చెయ్యడం వల్ల అనేకమంది రోగులకు ప్రాణదానం కలిగిందన్నారు. పదుల సంఖ్యలో రక్త దాన శిబిరాలు నిర్వహించి వేలాది మందితో రక్తదానం చేయించారని, అదేవిధంగా మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవయవ దానం చేస్తూ అంగీకార పత్రాన్ని అందజేయడంతో పాటు వివిధ పాఠశాలలో అవయవ దానం గురించి అవగాహన సదస్సులు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యులు కే.సత్యనారాయణ వైద్య శాఖ ముఖ్య కార్యదర్శి కర్ణన్, తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా బుర్రా వెంకటేషం,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ మీశ్రా, రెడ్ క్రాస్ సొసైటీ సంగారెడ్డి జిల్లా చైర్మన్ వనజ రెడ్డి, కార్యదర్శి చందర్ పాలుగోన్నారు.చంద్ర శేఖర్ ఆచార్యకు రాష్ట్ర ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందజేయడం పట్ల లయన్స్ క్లబ్ బాద్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, వారి పూర్వ విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# రైతులకు పంట రుణాలు సకాలంలో మంజూరు చేయాలి



### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి

**వీపనగండ్ల, జూన్ 14 (జనం సాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం (ఏఐకెఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులకు కొత్తగా పంట రుణాలు ఇవ్వడానికి రైతులను ఇబ్బందిపెడుతున్నారని మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి మాట్లాడుతూ... వానాకాలం ఖరీఫ్ కాలం ప్రారంభం అవుతుండగా రైతులు పంట పెట్టుబడి కోసం బ్యాంకులో రైతులు రుణాలు తీసుకోవడం జరుగుతుంది కావున బ్యాంక్ అధికారులు రుణాల పరిమితిని పెంచి రైతులు దరఖాస్తు పెట్టుకున్న వెంటనే రుణాలు మంజూరు చేయాలని వారు బ్యాంకు మేనేజర్ ను కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నందున రైతులకు వెంటనే బ్యాంకులో రుణమాఫీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా కొత్త రుణాలు మంజూరు చేయాలని కోరారు. బ్యాంకు సకాలంలో రుణాలు మంజూరు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యక్తుల దగ్గర మరియు ఫైనాన్స్ కంపెనీల దగ్గర రైతులు వ్యవసాయ పెట్టుబడి కోసం అధిక వడ్డీకి అప్పులు చేస్తున్నారని తెలిపారు. అందుకే బ్యాంకు అధికారులు సకాలంలో రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సిహెచ్. వెంకటయ్య, వెంకటేశ్వర్లు గౌడ్, రామన్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకటస్వామి, రాజు, వీరన్న తదితర రైతులు పాల్గొన్నారు.

# ప్రతి ఆటోకు 'మై ఆటో ఈస్ సేఫ్' స్టిక్కర్

- **మై ఆటో ఈస్ సేఫ్ స్టిక్కరింగ్ లేని ఆటోలు తిరగడానికి వీలులేదు**
- **జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్**




**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 14(జనం సాక్షి)**

జిల్లాలోని ఆటోలకు మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కర్ తప్పనిసరి అని స్టిక్కర్లేని ఆటోలను జిల్లాలో తిరగడానికి అనుమతులు ఉండవని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన క్రైమ్ రివ్యు మీటింగ్‌లో భాగంగా అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కరింగ్ లేని ఆటోలు జిల్లాలో తిరగడానికి వీలులేదన్నారు. జిల్లాలో ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో ఉన్న ఆటోకు మై స్టిక్కర్ ఇస్ సేఫ్ స్టిక్కరింగ్ తప్పని సరిగా వేయించాలని యస్,హెచ్.ఒ లకు సూచించారు. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్)లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులు పరిమిత లిమిట్ లో వుండాలని, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అని, ప్రతి కేసులో ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేస్తూ నిందితులను న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి కమ్యూనిటి పోలీసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, జిల్లా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అత్యాశకు పోయి సోషల్ మీడియాలో వచ్చే అనవసర లింక్స్, యాప్ ఫైల్స్, ఓపెన్ చేసి సైబర్ మోసగాళ్ల వలలో చిక్కరాదని హెచ్చరించారు. ఆన్ లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. జిల్లా ప్రజలు ఎవరైనా ఆన్ లైన్ మోసాలకు గురైనట్లైతే వెంటనే 1930 లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ నందు ఫిర్యాదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, రోడ్డు నిర్మాణంలో ఏవైనా సమస్యలుంటే సంభందిత అధికారులు ఆర్‌టిఎ, యన్‌హెచ్‌ఎఐ, జిల్లా రోడ్డు సేఫ్టీ అధికారులతో చర్చించి, ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. జంతువుల అక్రమ రవాణాకు తావులేకుండ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా జంతువుల అక్రమ రవాణ చేసినట్లయితే చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

# ఎల్‌వోసి అందజేత

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**



పట్టణంలోని బహర్ పేటలో నివాసముంటున్నా నఫీసబేగం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ..ఆపరేషన్ కోసం కుటుంబ సభ్యులు ప్రభుత్వ తరపున ఆర్థిక సహాయం అందించాలని కోరడంతో ప్రభుత్వం ద్వారా కిడ్నీ ఆపరేషన్ కోసం అయ్యే డబ్బులను ఎమ్మెల్యే మంజూరు చేయించారు. శుక్రవారం నారాయణపేట లోని సివిఆర్ భవన్‌లో ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డి 2.5 లక్షల ఎల్‌వోసి ఆర్డర్ కాపీని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ ఎండి. సలీం, నాయకులు నవాజ్ ముసా, సతీష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మారుతీ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకోసం లబ్ధిదారుల ఎదురుచూపులు

- ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటాం : మంత్రి
- ఇల్ల నమూనాలను పరిశీలిస్తున్న ప్రభుత్వం



**ఖమ్మం, జూన్ 14 (జనంసాక్షి) :** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రకటించినా, ఎన్నికల కారణంగా ఇంకా పట్టాలకు ఎక్కించలేదు. దీంతో ఇప్పుడు ప్రజలు తమకు ఇల్లు ఎప్ఉడు వస్తాయని ఎదురు చూస్తున్నారు. పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు ప్రభుత్వం కూడా కసరత్తు ప్రారంభించింది. ఇన్నాళ్లూ ఎన్నికల కోడ్ కారణంగా ముందు కదలని పక్రియను ఇప్పుడు వేగవంతం చేసి ప్రజలకు ఇచ్చిన హామీని ఇలబెట్టుకోవాలని చూస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో పేదలకు ఇల్లు ఒకటి. ఇప్పటికే ప్రజాపాలన పేరుతో అర్హుల నుంచి అప్లికేషన్లు తీసుకున్నారు. అయితే ఇచ్చిన హామిని అమలు చేస్తామని గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పదేపదే హామీ ఇస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు కూడా ఇస్తామని అంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు కావాలని అభ్యర్థిస్తూ 83 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. వాటిని ఇప్పటి వరకు స్క్రూట్నీ చేయలేదు. ఇప్పుడు వాటిని వడపోసి అసలైన లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాల్సి ఉంది. ఓవైపు ఈ పక్రియ సాగుతుండగానే మరో వైపు అసలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఎలా ఉండాలనే అంశంపై అధ్యయనం ప్రారంబిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు డబుల్ బెడ్రూమ్ పేరుతో ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇప్పుడు వాటి స్థానంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. తాత్కాలిక బడ్జెట్లో కూడా దీనికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ పథకం కోసం రూ.7740 కోట్లు కేటాయించారు. అంతే కాకుండా ఈ పథకాన్ని కూడా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మంలో ప్రారంభించారు. ఈ పథకానికి హడ్కో వెయ్యికోట్ల రుణాన్ని కూడా మంజూరు చేసింది. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో పనులు ముందుక సాగలేదు. ఇప్పుడు వాటిని త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న ఇళ్ల నమూనాలు పరిశీలించనున్నారు. ఆయా రాష్ట్రాల్లో లబ్దిదారుల ఎంపిక, ఇళ్ల నిర్మాణం, వాటి కోసం చెల్లిస్తున్న నిధులు అన్నింటిపై అధ్యయనం చేసి ఓ సరికొత్త మోడల్ను తయారు చేయనున్నారు. దాని ప్రకారం పథకాన్ని పూర్తి చేయాలని కాంగ్రెస్ సర్కారు భావిస్తోంది. దీని కోసం ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. ఏడాదికి నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన. దానికి తగ్గట్టుగానే నిధులు కేటాయిస్తోంది. ఐదేళ్లలో ఇరవై లక్షలకుపైగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నది ప్లాన్. ఒక్కో నియోజకవర్గానికి ఒక ఏడాదిలో 3500 ఇళ్లు నిర్మించనున్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే లాటరీ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తే వివాదాలు లేకుండా పక్రియ పూర్తి చేయవచ్చనే లోచన ప్రభుత్వం ఉంది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను స్క్రూట్నీ చేసి లబ్దిదారులను ఎంపిక, ఇటు ఇళ్లపై అధ్యయనం అన్నీ మూడు నెలల్లో పూర్తి చేసి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిశ్చయించింది. తాము ఇచ్చిన హామీ మేరకు ఇల్లను నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. జాగా ఉంటే 5 లక్షలు, లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తామని అన్నారు.

# రాష్ట్రంలో ముమ్మరంగా వ్యవసాయ పనులు

- పలుచోట్ల ఇప్పటికే దుక్కులు దున్నిన రైతులు
- మరిన్ని వర్షాలు పడితే జోరుగా నాట్లకు అవకాశం



**నిజామాబాద్, జూన్14 (జనంసాక్షి) :** ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం కొనసాగుతున్నట్లుగా ఉంది. అడపాదడపా వర్షాలు పడుతున్నా పూర్తిస్థాయిలో వర్షాలు ఇంకా ప్రారంభం కాలేదు. తొలకరి సకాలంలో వచ్చినా విస్తృతంగా వర్షాలు పడడంలేదు. దీంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్నా తరుణంలో వర్షాలు మరింతగా పడాలని చూస్తున్నారు. కాల్వలు, ప్రాజెక్టుల్లోకి అప్పుడే నీరు చేరడం లేదు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్కు సిద్ధమయ్యారు. రైతులకు సాగునీరు, పెట్టుబడి పథకం,బీమా పథకం అమలు చేయడం, పండిన ధాన్యం కొనుగోలు చేయడం వంటి పథకాలు పక్కాగా అమలయితే దేశంలో కరువు కాటకాలు ఉండవంటున్నారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడరని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించుకుని, అమలు చేసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. ఎన్నో ఇబ్బందులను అధిగమించి ముందుకు సాగుతుంటే బిఆర్ఎస్ వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో మాదిరిగా రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విత్తనాలు, ఎరువులు ముందుగానే స్టాక్ పెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నమని పేర్కొన్నారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రాన్ని జూన్ మొదటి వారంలోనే తాకాయి. ఈ సారి రుతుపవనాలు త్వరగానే వచ్చాయి. ఈసారి జూన్ నుంచి సెప్టెంబర్ వరకు వర్షపాతం సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే చాన్స్ ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. జూన్లో నెలలో మాత్రం సాధారణ వర్షపాతమే నమోదు కానుందని తెలిపింది. వాతావరణంలో వచ్చిన మార్పుల నేపథ్యంలో రాష్ట్రంలో ఉష్ణోగ్రలకు కాస్త తగ్గాయి. రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాల రాకతో పలు జిల్లాల్లో వానలు పడ్డాయి. ఉరుములు, మెరుపుతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.

# జూలై 7నుంచి ఆషాఢ బోనాలు

- గోల్కొండ ఉత్సవాలతో ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** ఏటా జరిగే ఆషాఢ బోనాలు జూలై7న ప్రారంభం కానున్నాయి. గోల్కొండ బోనాలతో బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ప్రతీ సంవత్సరం ఆషాఢ మాసంలో అమావాస్య తర్వాత వచ్చే గురువారం లేదా ఆదివారం గోల్కొండ కోటపై గల శ్రీ ఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈసారి ఆషాఢంలో అమావాస్య జూలై 5న వస్తుంది. తరువాత వచ్చే ఆదివారంజూలై 7 నుంచి బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇక్కడ మొదటి పూజ జరిగిన తర్వాత తెలంగాణలోని ఇతర ఆలయాల్లో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయి. గోల్కొండ తర్వాతనే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్దర్వాజ మహంకాళి ఆలయంలో పూజలు జరుగుతాయి. ఆషాఢమాసంలో చివరి రోజు గోల్కొండ కోటలోనే చివరి బోనం పూజ జరుగుతుంది. దీంతో బోనాల ఉత్సవాలు సమాప్తం అవుతాయి. గోల్కొండ కోటపై గల శ్రీఎల్లమ్మ(జగదాంబిక) ఆలయంలో జూలై 7నుంచి నెల రోజుల వరకు ప్రతీ గురువారం, ఆదివారం బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరం నలు మూలల నుంచే గాక, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్నగర్, మెదక్, నల్గొండ, వరంగల్, కరీంనగర్ జిల్లాల నుంచి వేలాది మంది భక్తులు వస్తారు. గోల్కొండ బోనాల ట్రస్ట్బోర్డు కమిటీ పదవీకాలం ముగియడంతో దేవాదాయ శాఖ అధికారులు నూతన కమిటీ ఏర్పాటు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. రెండు, మూడు రోజుల్లో నోటిఫికేషన్ విడుదలవుతుందని వారు తెలిపారు. ట్రస్ట్బోర్డు అధ్యక్ష పదవికి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే చాలామంది రాష్ట్ర మంత్రులను కలుస్తూ తనకు అవకాశం కల్పించాలని కోరారు.

# పక్క రాష్ట్రాన్ని చూసి రేవంత్ నేర్చుకోవాలి

- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** సీఎం రేవంత్రెడ్డి పక్క రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలైనా హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రికి మూడు రోజుల క్రితం లేఖ రాశానని తెలిపారు. మహేశ్వర్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏపీలో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన కొన్ని గంటల్లోనే వృద్దాప్య పెన్షన్లను 2 వేల నుంచి 4 వేలు పెంచుతూ సంతకం పెట్టారు. తెలంగాణలో వృద్దాప్య పెన్షన్లు 4 వేలు చేస్తానని రేవంత్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు అయింది. సర్కార్ బడుల్లో ఫస్ట్ క్లాస్ నుంచి టెన్త్ వరకు పంపిణీ చేసే పుస్తకాలు విద్యార్థులకు ఇచ్చి మళ్లీ తీసుకున్నారు. రాష్ట్ర ఖజానాపై మరో భారం పడుతుంది. వ్యక్తిగత కారణాలతో ప్రజా ధనాన్ని వృథా చేస్తే ఊరుకోం. అధికారుల నిర్లక్ష్యం వల్ల కేసీఆర్ బొమ్మ పుస్తకాలపై వచ్చి ఉండొచ్చు, వారి పై చర్యలు తీసుకోవాలి. కానీ ఇచ్చిన పుస్తకాలు తీసుకోవద్దు. పుస్తకాలపై జాతీయ గీతం ఉందని తెలిసింది దాన్ని తీసేయడం మంచి పద్ధతి కాదు. ఏపీలో గత ముఖ్యమంత్రి బొమ్మ ఉన్న పుస్తకాలు పిల్లలకు ఇచ్చారు. అధ్యక్షుడి మార్పుపై బీజేపీ నిర్ణయం తీసుకుంటుంది. ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిని చూశారు. ప్రజలు మా వైపు ఉన్నారు. ఏ స్కాం జరిగిన దానిపైన విచారణ జరుగుతుందని తెలిపారు.

# నకిలీ డాక్యుమెంట్లతో మోసం

- 13వ డివిజన్ కాంగ్రెస్ కార్పోరేటర్ అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** నకిలీ డాక్యుమెంట్ సృష్టించిన కేసులో 13వ డివిజన్ కార్పొరేటర్ నరేందర్ కుమార్(నందు)ను మీర్ పేట్ పోలీసులు అరెస్టు చేశారు. చంపాపేట్ కు చెందిన కృష్ణ అనే వ్యక్తికి కొంగర కలాన్ లో ఉన్నటువంటి భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లు చూపించి రూ. 5 కోట్లకు అగ్రిమెంట్ చేశాడు. అయితే రిజిస్ట్రేషన్ చేయించమని అడుగగా చేయించకపోవడంతో కృష్ణకు అనుమానం కలిగింది. ఆ భూమికి భూ యజమాని వివరాలు తెలుసుకుని సంప్రదించగా తమ భూమి ఎవరికీ అమ్మలేదని, ఎవరి వద్ద డబ్బు తీసుకోలేదని సదరు యజమాని చెప్పడంతో మోసపోయానని భావించిన కృష్ణ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దాంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని గురువారం రాత్రి కార్పొరేటర్ నరేందర్ కుమార్ ను అరెస్టు చేశారు. బిజెపి కార్పొరేటర్ గా గెలిచిన అతడు తర్వాత బిఆర్ఎస్ లో చేరాడు. ఆ తర్వాత గత పార్లమెంటు ఎన్నికలప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

# టూవీలర్ను ఢీకొన్న బస్సు

- ఒకరు మృతి

**రాజన్నసిరిసిల్ల, జూన్ 14 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రుద్రంగి గ్రామ శివారులో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు యువకుల్లో గండి అజయ్(19)అక్కడికక్కడే మృతి చెందాడు. బోయిని సంతోష్ అనే మరో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని హాస్పిటల్కు తరలించారు. మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అజయ్ మృతితో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

# భారీ వర్షంతో వాగులో పడి గల్లంతైన రైతు

**వికారాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా మోమిన్పేట్లో భారీ వర్షం కురిసింది. వర్షాలకు జిల్లాలోని వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల చెట్లు విరిగిపడి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కాగా, మేకవనం పల్లి గ్రామం నుంచి అమ్రదికుర్దు వెళ్లే దారిలో ఉధృతంగా ప్రవహిస్తున్న బండ్ల వాగులో పడి ఓ రైతు గల్లంతయ్యాడు. వాగు దాటే సమయంలో బైక్తో సహా మొహతాజ్ అలీ అనే రైతు కొట్టుకుపోయాడు. స్థానికులు వాగులో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడు అమ్రదికాలన్ గ్రామానికి చెందిన మొహతాజ్ అలీగా గుర్తించారు.

# పోలీసులకు చిక్కిన ఆన్లైన్ వ్యభిచార ముఠా

- పార్క్ మోటల్పై దాడిచేసి పట్టివేత

**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** హైటెక్ వ్యభిచార ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు ఆన్లైన్ ప్లాట్ఫారమ్ల ద్వారా ముందుగా కస్టమర్లను సంప్రదిస్తున్నారు. అనంతరం కస్టమర్ల డేటా బేస్ను తయారుచేసి.. వారు కోరుకున్న ప్రదేశంలో మహిళలు వారిని కలుసు కునేలా ఏర్పాటు చేస్తారు. కస్టమర్కు అనుకూలంగా ఉన్న లాడ్జ్ను బుక్ చేస్తారు. ఓ మహిళ కస్టమర్లతో లావా దేవీలు జరుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. అనేక మారు పేర్లతో సదరు మహిళ కస్టమర్లను ఆకర్షిస్తోందని తెలుసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు పంజాగుట్ట పీఎస్ పరిధిలోని పార్క్ హోటల్లోని ఓ గదిపై దాడి చేసి బాధితురాలితోపాటు నిందితుడు కీర్తితేజను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితులు నివాసముంటున్న వివిధ ప్రదేశాలపై దాడి చేసి, పైన పేర్కొన్న ప్రధాన నిర్వాహకులు.. సబ్-ఆర్గనైజర్లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 89,500 నగదు, రెండు కార్లు, రెండు బైక్స్, 18 సెల్ఫోన్లు, రెండు ల్యాప్టాప్లు, వివిధ బ్యాంకుల డెబిట్/క్రెడిట్ కార్డ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# నటి హేమకు ఊరట.. బెయిల్పై విడుదల



**బెంళూరు, జూన్14 (జనంసాక్షి) :** బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టయిన తెలుగు సినీనటి హేమ (ఊ।పజీ) జైలు నుంచి విడుదలయ్యారు. ఇటీవల ఆమెకు స్థానిక కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఆమె నుంచి డ్రగ్స్ను జప్తు చేసుకోలేదని, ఘటన జరిగిన పది రోజులకు వైద్య పరీక్షలు నిర్వహించారని హేమ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. డ్రగ్స్ తీసుకున్నట్లు పోలీసులు సాక్ష్యాలు అందించలేదని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఆమె పార్టీలో పాల్గొన్నట్లు చూపే ఆధారాలను బెంగళూరు నేర నియంత్రణ దళం (సీసీబీ) న్యాయవాది కోర్టుకు అందజేశారు. వాదనలను విన్న న్యాయమూర్తి షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేశారు. ఈ క్రమంలో శుక్రవారం హేమ జైలు నుంచి బయటకు వచ్చారు. ఈసందర్భంగా సెక్యూరిటీ పోస్ట్ వద్ద ఉన్న సిబ్బంది ఆమెను కన్నడలో ప్రశ్నించగా 'బర్త్డే పార్టీ' అంటూ సమాధానం ఇచ్చారు. మీడియాతో మాట్లాడకుండా వెళ్తే, వేరేరకంగా ఉంటుందంటూ హేమ పక్కన ఉన్న వ్యక్తి ఆమెకు సూచించారు. అయితే, 'వీళ్లకు చెప్పాల్సిన అవసరం ఏముంది' అనుకుంటూ హేమ అక్కడినుంచి వెళ్లిపోవడం గమనార్హం.

# రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు

- రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలి
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి డిమాండ్




**హైదరాబాద్, జూన్ 14 (జనంసాక్షి) :** ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి యోజన ప్రాతిపదికగా ప్రభుత్వం రుణమాఫీ అమలు నిర్ణయంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఫైర్ అయ్యారు. రుణమాఫీ అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వ ఆంక్షలు గర్హనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మూడు విడుతల్లో ఇచ్చేది రూ.6 వేలు మాత్రమేనన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మందికిపైగా రైతులు ఉండగా, కేంద్రం గరిష్టంగా 36.1 లక్షల మంది రైతులకే అమలు చేసిందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా 70 లక్షల మంది రైతులకు రైతుబంధు ఇచ్చామని చెప్పారు. ఇందులో భాగంగా 11 విడుతల్లో రైతుల ఖాతాల్లో రూ.72,910 కోట్లు జమచేశామని తెలిపారు. యాసంగిలో ఎకరాకు రూ.5 వేలు అరకొరగా ఇచ్చి కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకున్నదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని తెలిపారు. సాగునీళ్లు, కరెంటు, పంటల కొనుగోళ్లలో రైతాంగాన్ని ఇబ్బందిపెడుతున్నారని ఆరోపించారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసినందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# గూడూరులో ఘోర రోడ్డు ప్రమాదం

- ఇద్దరు ఉద్యోగులు మృతి







**కొత్తగూడ, జూన్ 14 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై తెల్లవారుజామున బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులపై మహబూబాబాద్ నుండి నర్సంపేటకు వెళ్తున్న జమాయిల్ కర్ర లారీ ఒక్కసారి గా అదుపుతప్పి బీభత్సం సృష్టించి ప్రయాణికుల మీద పడగా అక్కడికక్కడే సీఐ గన్ మెన్ పాపారావు అదేవిదంగా దేవందర్ అనే ఉపాధ్యాయుడు మరణించడం జరిగింది.బోల్తా పడ్డ లారీని లేపడానికి స్థానిక పోలీసులు బాటసారులు నానా అవస్థలు పడ్డారు. వీరు ఇద్దరు కూడా కొద్దిసేపట్లో విధుల్లోకి హాజరయ్యే లోపే ఒక్కసారిగా మృత్యువాత పడడంతో ఒక్కసారిగా గూడూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతదేహా లను వెలికి తీసిన అనంతరం గూడూరు మార్చురి కీ తరలించారు.లారీ డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం తోనే ప్రమాదనికి కారణం అయి ఉండొచ్చు అని స్థానికులు చర్చించు కుంటు న్నారు. మహబూ బాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో లారీ బోల్తా పడిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాద్ కేకన్ మహబూబాబాద్ వైపు నుండి వస్తున్న లారీ నంబర్ టిఎస్ టి 0899 గల లారీ జామాయిల్ కర్ర వేసుకొని అతివేగంతో రావడంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తుంది. మృతి చెందిన వారు గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు చుంచ దేవేందర్ (38) తో పాటు మట్టవాడ గ్రామ శివారు కొంగరగిద్ద గ్రామానికి చెందిన ధనసరి పాపా రావు(34) గూడూరు సిఐ వద్ద గన్మెన్గా పనిచేస్తున్నారు. ఇరువురు తమ విధుల నిర్వర్తించడం కోసం ప్రయాణానికి సిద్ధమయ్యారు. దీంతో లారీ బోల్తా పడటంతో వారి మృత్యువాత చెందారు.మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ నగేష్ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం జరిగింది.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370